LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి

www.localguidenews.com

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,283 | పేజీలు -12 | శనివారం - 07 - నవంబర్ - 2026 | వెల రూ.2/-

పార్లమెంటుకు రండి చర్చిద్దాం.. రాహుల్‌కు అమిత్ షా సవాల్!

- పార్లమెంటులో చర్చకు రావాలని రాహుల్‌కు అమిత్ షా సవాల్
- ఎస్ఐఆర్‌పై ప్రత్యేక సమావేశాలకు సిద్ధమని ప్రకటన
- ఎస్ఐఆర్ జరగక ముందు కూడా ఎన్నికల్లో ఓడిపోయారంటూ విమర్శ
- పార్లమెంటును అడ్డుకుంటున్నారని కాంగ్రెస్‌పై ఆరోపణ



ప్రధాని నరేంద్ర మోదీతో చర్చకు సిద్ధమంటూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సవాల్ విసరడంపై మిగతా 2లో

మోదీ దేశద్రోహి.. ఐదు నిమిషాల్లో నిరూపిస్తా

- కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీకి బహిరంగంగా సవాలు విసిరారు.
- కేవలం ఐదు నిమిషాల్లోనే ప్రధానమంత్రి ఒక దేశద్రోహి అని నిరూపించగలనని తేల్చిచెప్పారు.
- "మోదీజీ.. అదానీకి చెందిన ఎన్డీటీవీ వేదికపైనే మనం చర్చిద్దాం రండి.



న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీకి బహిరంగంగా సవాలు విసిరారు. కేవలం ఐదు నిమిషాల్లోనే ప్రధానమంత్రి ఒక దేశద్రోహి మిగతా 2లో

"సాయన్న పేరులోనే సాయముందిరా!".. పార్టీ సన్నాహక గీతం పంచుకున్న విజయసాయిరెడ్డి



- వైసీపీకి రాజీనామా చేసి, సొంత పార్టీ ఏర్పాటు చేస్తున్న విజయసాయిరెడ్డి
- నవంబరు 11న పార్టీ పేరు ప్రకటించనున్న వైనం
- సన్నాహక గీతంతో పార్టీ ఏర్పాటు ప్రక్రియ ముమ్మరం
- వైసీపీకి రాజీనామా చేసి సొంత రాజకీయ పార్టీ ఏర్పాటుకు సిద్ధమైన రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి, తన పార్టీ విషయంలో కీలక అడుగు ముందుకేశారు.

వైసీపీకి రాజీనామా చేసి సొంత రాజకీయ పార్టీ ఏర్పాటుకు సిద్ధమైన రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి, తన పార్టీ విషయంలో కీలక అడుగు ముందుకేశారు. పార్టీ పేరును అధికారికంగా ప్రకటించక ముందే, మిగతా 2లో

- కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన.. అభివృద్ధి పనులపై ఫోకస్
- ఈ ఏడాది దీపావళి వేడుకలను 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' పేరుతో వినూత్నంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది.
- ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కల నెరవేరిన లబ్ధిదారుల ఇళ్లలో దీపాలు వెలిగించి వారితో కలిసి పండుగ జరుపుకోవాలని సంకల్పించింది.
- ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పాల్గొననున్నట్లు వెల్లడించారు.
- ఈ మేరకు గురువారం సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.
- పేదల సొంతింటి కల సాకారమైన వేళ ఈ దీపావళి సందర్భంగా తాను ఇందిరమ్మ ఇంటికి వెళ్లి లబ్ధిదారులతో కలిసి పండుగ జరుపుకోనున్నట్లు తెలిపారు.
- రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు కూడా ఇందిరమ్మ ఇళ్లకు వెళ్లి లబ్ధిదారులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొనాలని కోరారు.

ఇందిరమ్మ ఇంటిలో రేవంత్ రెడ్డి దీపావళి వేడుక

'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి'



ఈ ఏడాది దీపావళి వేడుకలను 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' పేరుతో వినూత్నంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కల నెరవేరిన లబ్ధిదారుల ఇళ్లలో దీపాలు వెలిగించి వారితో కలిసి పండుగ జరుపుకోవాలని సంకల్పించింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పాల్గొననున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు గురువారం సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. పేదల సొంతింటి కల సాకారమైన వేళ ఈ దీపావళి సందర్భంగా తాను ఇందిరమ్మ ఇంటికి వెళ్లి లబ్ధిదారులతో కలిసి పండుగ జరుపుకోనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు కూడా ఇందిరమ్మ ఇళ్లకు వెళ్లి లబ్ధిదారులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొనాలని కోరారు. మిగతా 2లో

ఓయూ బోధనేతర సిబ్బంది డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి



- తెలంగాణ సమాజానికి గుండెకాయ వంటి చారిత్రక ఉస్మానియా విశ్వవిద్యాలయంలో దశాబ్దాలుగా సేవలందిస్తున్న బోధనేతర సిబ్బంది తమ న్యాయమైన హక్కుల కోసం రోడ్డెక్కాల్సి రావడం అత్యంత బాధాకరమని, వారి న్యాయమైన డిమాండ్లకు భారతీయ జనతా పార్టీ పూర్తి సంఘీభావం ప్రకటిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు.
- ఓయూ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ఎదుట ఓపీఎస్ అమలు, సర్వీసుల క్రమబద్ధీకరణ, హెల్త్ కేర్ బెనిఫిట్స్ తదితర డిమాండ్లతో నిరసన తెలుపుతున్న నాన్ టీచింగ్, టెక్నికల్, టైమ్ స్కేల్, కాంట్రాక్ట్ సిబ్బంది సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు.

తెలంగాణ సమాజానికి గుండెకాయ వంటి చారిత్రక ఉస్మానియా విశ్వవిద్యాలయంలో దశాబ్దాలుగా సేవలందిస్తున్న బోధనేతర సిబ్బంది తమ న్యాయమైన హక్కుల కోసం రోడ్డెక్కాల్సి రావడం అత్యంత బాధాకరమని, వారి న్యాయమైన డిమాండ్లకు భారతీయ జనతా పార్టీ పూర్తి సంఘీభావం ప్రకటిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. ఓయూ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ఎదుట ఓపీఎస్ అమలు, సర్వీసుల క్రమబద్ధీకరణ, మిగతా 2లో

కొరియా గ్రామాల్లో ఒడిశా పోలీసుల వేధింపులు.. మంత్రి సంధ్యారాణి తీవ్ర ఆగ్రహం

ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో మళ్లీ ఉద్రిక్తత

- గిరిజనులపై దాడులు చేస్తే సహించబోమన్న మంత్రి సంధ్యారాణి
- సీఎం చంద్రబాబు కొరియాపై ప్రత్యేక దృష్టి సారించారని వెల్లడి
- కొరియా గ్రూప్ గ్రామాలలో ఒరిస్సా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు.
- కొరియా 29 గ్రామాల్లో ఒడిశా అధికారులు, పోలీసులు ఆగడాలు ఎక్కువైపోయాయన్నారు.



కొరియా గ్రూప్ గ్రామాలలో ఒరిస్సా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఓటేయటానికి వెళుతున్న గిరిజనులకు వేధింపులకు గురిచేస్తున్నారు. ఆంధ్రా - ఒరిస్సా సరిహద్దు సమస్య ఉన్న కొరియా గ్రామాలలో మంత్రి సంధ్యారాణి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మిగతా 2లో

'ఆర్ఆర్ ట్యాక్స్' నిజమే అయితే చర్యలేవి?

మోదీ, షాలకు కేటీఆర్ ప్రశ్న



ఆర్ఆర్ ట్యాక్స్‌పై కేటీఆర్ మరోసారి విమర్శలు

చదరపు అడుగుకు రూ.200 వసూలు చేస్తున్నారని ఆరోపణ

బిల్డర్లు, డెవలపర్లకు విషయం తెలుసన్న కేటీఆర్

విమర్శలు చేస్తున్న కేంద్రం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్న

తెలంగాణ రాజకీయాల్లో 'ఆర్ఆర్ ట్యాక్స్' వ్యవహారాన్ని మరోసారి తెరపైకి తెచ్చారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఈ అంశంపై మిగతా 2లో

"చంద్రబాబు హయాంలో ఆంధ్రప్రదేశ్ ఫర్ సేల్‌గా మారిపోయింది"

ఇవి ఎలక్షన్లా?..సెలెక్షన్లా?

- ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ప్రక్రియపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు.
- ప్రజాస్వామ్యాన్ని శకుని మాయ పాచికల్లా అధికార దుర్వినియోగంతో అపహాస్యం చేస్తున్నారని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు



ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ప్రక్రియపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని శకుని మాయ మిగతా 2లో

'ఇదే రాష్ట్రంలో మళ్లీ ఫ్రీ అండ్ ఫెయిర్ ఎలక్షన్స్ జరుగుతాయి'



- ప్రస్తుతం అప్రజాస్వామికంలో ఉన్న ప్రజలు.. మళ్లీ ప్రజాస్వామ్యం వర్ధిల్లే రోజులు దగ్గర్లోనే చూస్తారని మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ స్పష్టం చేశారు.
- అరచేతిని అడ్డుపెట్టి ఎక్కువ కాలం సూర్యకాంతిని ఆపలేరనేది జగమెరిగిన సత్యమన్నారు వంశీ.

కృష్ణాజిల్లా: ప్రస్తుతం అప్రజాస్వామికంలో ఉన్న ప్రజలు.. మళ్లీ ప్రజాస్వామ్యం వర్ధిల్లే రోజులు దగ్గర్లోనే చూస్తారని మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ స్పష్టం చేశారు. అరచేతిని అడ్డుపెట్టి ఎక్కువ కాలం సూర్యకాంతిని ఆపలేరనేది జగమెరిగిన సత్యమన్నారు వంశీ. 2024 ఎన్నికల్లో ప్రజలను మభ్యెట్టి మిగతా 2లో

- 94 శాతం స్ట్రైక్‌రేట్‌ను దాటాలి.. పరిషత్ ఎన్నికలకు సీఎం చంద్రబాబు కొత్త టార్గెట్
- పోలింగ్ సజావుగా జరిగేలా సహకరించాలి
- పరిషత్ ఎన్నికల్లో కూటమి భారీ విజయానికి కృషి చేయాలన్న సీఎం చంద్రబాబు
- విభేదాలు పక్కనపెట్టి సమన్వయంతో పనిచేయాలని నేతలకు సూచన
- రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ పోలింగ్
- ఈ నెల 7వ తేదీన ఓట్ల లెక్కింపు
- రాష్ట్రంలో జరుగుతున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.
- ఇటీవల ముగిసిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలను మించి, పరిషత్ ఎన్నికల్లో అద్భుత విజయం సాధించాలని ఆయన దిశానిర్దేశం చేశారు
- బుధవారం మూడు పార్టీల ముఖ్య నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు.
- స్థానిక స్థాయిలో ఏవైనా అభిప్రాయ భేదాలు ఉంటే వాటిని పక్కనపెట్టి, కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని చంద్రబాబు సూచించారు.

మున్సిపల్ ఫలితాలను మించిన విజయం సాధించాలి

94 శాతం స్ట్రైక్‌రేట్‌ను దాటాలి..

రాష్ట్రంలో జరుగుతున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఇటీవల ముగిసిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలను మించి, మిగతా 2లో

రాప్తాడు బాధితురాలికి శస్త్రచికిత్స విజయవంతం



- రాప్తాడు ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడి బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలు ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.
- బాధితురాలికి వైద్యులు అందిస్తున్న చికిత్స సత్ఫలితాలను ఇస్తోందని, ఆమె ఆరోగ్య పరిస్థితిలో ఆశాజనకమైన మార్పులు కనిపిస్తున్నాయని తెలిపారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

పార్లమెంటుకు రండి చర్చిద్దాం.. రాహుల్‌కు అమిత్ షా సవాల్!

కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. వీధుల్లో కాకుండా పార్లమెంటులో చర్చకు రావాలని సూచించారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించడానికి కూడా సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.హర్యానాలోని కర్నాల్‌లో గురువారం జరిగిన బహిరంగ సభలో అమిత్ షా మాట్లాడుతూ.. ప్రధాని మోదీతో చర్చ కావాలంటే ఆయనకు లేఖ రాయాలని రాహుల్‌కు సూచించారు. ఎస్ఐఆర్‌పై చర్చించేందుకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తామని, పార్లమెంటుకు వచ్చి తన వాదనలు వినిపించాలని సవాల్ విసిరారు.దేశ వ్యతిరేకులు ఎవరు? విదేశీ శక్తులతో సంబంధాలు ఎవరికి ఉన్నాయి? ఆ సంబంధాల స్వరూపం ఏంటి? అనే అంశాలపై ప్రధాని మోదీతో బహిరంగ చర్చకు సిద్ధమంటూ రాహుల్ గాంధీ నవంబర్ 3న మరోసారి సవాల్ విసిరారు. ఎక్కడైనా, ఏ వేదికపైనైనా చర్చకు సిద్ధమని ఎక్స్‌లో పోస్టు చేశారు. మీడియా, దేశ యువత సమక్షంలో ఈ చర్చ జరగాలని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎస్ఐఆర్‌ను వ్యతిరేకించడాన్ని అమిత్ షా తప్పుబట్టారు. 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో ఎస్ఐఆర్ జరగలేదని, అయినా కాంగ్రెస్ ఓటమి పాలైందని వ్యాఖ్యానించారు. హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లోనూ ఎస్ఐఆర్ లేదని, అయినప్పటికీ కాంగ్రెస్‌కు ఓటమి తప్పలేదని అన్నారు. పార్లమెంటు సమావేశాలను సజావుగా సాగనివ్వకుండా.. బయట సభలు, ఆందోళనలతో గందరగోళం సృష్టిస్తున్నారని విమర్శించారు.వీధుల్లో జనాన్ని సమీకరించి ఆందోళనలు కొనసాగిస్తే బీజేపీ కార్యకర్తలు తగిన సమాధానం చెబుతారని షా హెచ్చరించారు. దేశ ప్రజలు రాహుల్ గాంధీని, కాంగ్రెస్‌ను పదేపదే తిరస్కరిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో నిర్వహించిన సభకు దేశవ్యాప్తంగా 10 లక్షల మందిని పిలిచామని కాంగ్రెస్ చెప్పిందని, అయితే సభా ప్రాంగణం సామర్థ్యం 70 వేల మందేనని, అందులోనూ సగం ఖాళీగా ఉందని ఎద్దేవా చేశారు.ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ విదేశీ పర్యటనల వివరాలను కూడా ప్రజలకు వెల్లడించాలని అమిత్ షా డిమాండ్ చేశారు. ఆ వివరాలు తెలుసుకునే హక్కు దేశ ప్రజలకు ఉందని వ్యాఖ్యానించారు.

మోదీ దేశద్రోహి.. ఐదు నిమిషాల్లో నిరూపిస్తా

అని నిరూపించగలనని తేల్చిచెప్పారు. ఈ మేరకు బుధవారం 'ఎక్స్'లో పోస్టుచేశారు. "మోదీజీ.. అదానీకి చెందిన ఎన్డీటీవీ వేదికపైనే మనం చర్చిద్దాం రండి. వేదిక మీదే, తీర్పు ఇచ్చేవారు కూడా మీవాళ్లే. అదానీ అయినా సరే, మోహన్ భాగవత్ అయినా సరే. నరేంద్ర మోదీ ఒక దేశద్రోహి అని కేవలం 5 నిమిషాల్లోనే నిరూపిస్తా" అని రాహుల్ స్పష్టంచేశారు. మోదీకి రాహుల్ సవాలు విసిరిన నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. ఓట్ల దొంగతనంపై దేశం అడుగుతున్న ప్రశ్నలకు సమాధానమిచ్చేందుకు ప్రధానమంత్రి స్వయంగా ముందుకు రావాలని అన్నారు. మోదీ ఇప్పటిదాకా ఒక్కసారి కూడా బహిరంగంగా విలేకరుల సమావేశం నిర్వహించలేదని తప్పుపట్టారు. మోదీ ఇకనైనా ముందుకు రావాలని, ప్రశ్నలను ఎదుర్కోవాలని ఖర్గే చెప్పారు. ఓట్ల దొంగతనానికి ఎందుకు పాల్పడ్డారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాగా, రాహుల్ గాంధీ చేసిన పోస్టుపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తీవ్రంగా స్పందించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరిస్తున్న రాహుల్ గాంధీ బాధ్యతగా మాట్లాడడం నేర్చుకోవాలని హితవు పలికారు. చర్చ కోసం వేదికను ఎంచుకోవాలని ప్రధానమంత్రిని రాహుల్ కోరుతున్నారని, అయితే అలాంటి చర్చకు పార్లమెంట్ అందుబాటులో ఉందని గుర్తుచేశారు. సోషల్ మీడియాలో సవాళ్లు విసురుతున్నప్పుడు చూపిస్తున్న ఉత్సాహాన్ని పార్లమెంట్‌లో చర్చ విషయంలో ఎందుకు చూపించడం లేదని ప్రశ్నించారు. ప్రతిపక్షాల ఆరోపణలపై ప్రభుత్వం స్పందిస్తున్నప్పుడు రాహుల్ గాంధీ, ఆయన పార్టీ సహచరులు పార్లమెంట్ నుండి వాకౌట్ చేసిన సందర్భాలు చాలా ఉన్నాయని తెలిపారు.

"సాయన్న పేరులోనే సాయముందిరా!".. పార్టీ సన్నాహక గీతం పంచుకున్న విజయసాయిరెడ్డి

తన భావజాలాన్ని, లక్ష్యాలను ప్రతిబింబించేలా రూపొందించిన ఒక సన్నాహక గీతాన్ని గురువారం సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. "సాయన్న పేరులోనే సాయముందిరా.. విజయసాయిరెడ్డి అన్న అడుగులోనే విజయముందిరా!" అంటూ సాగే ఈ గీతం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.విజయసాయిరెడ్డి తన కొత్త రాజకీయ పార్టీ పేరును నవంబర్ 11న ప్రకటించనున్నట్లు ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ ప్రకటనకు కొద్దిరోజుల ముందే ఈ పాటను విడుదల చేయడం ద్వారా, ప్రజల్లోకి వెళ్లేందుకు ఆయన వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. తన అనుచరుల్లో, కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకే ఈ గీతాన్ని విడుదల చేసినట్లు తెలుస్తోంది.ఒకప్పుడు వైసీపీలో నంబర్ 2గా, అత్యంత కీలక నేతగా చక్రం తిప్పిన విజయసాయిరెడ్డి ప్రస్థానం అనూహ్య మలుపులు తిరిగింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ తరపున లోక్‌సభకు పోటీ చేసి ఓటమి పాలైన నాటి నుంచి ఆయన పార్టీ కార్యక్రమాలకు, నాయకత్వానికి క్రమంగా దూరం జరుగుతూ వచ్చారు. ఈ పరిణామాల మధ్య పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన ఆయన, ఆ తర్వాత సజ్జల రామకృష్ణారెడ్డిపై తీవ్రమైన ఆరోపణలు చేసి సంచలనం సృష్టించారు.వైసీపీతో బంధం తెంచుకున్న తర్వాత ఆయన ఏదైనా జాతీయ పార్టీలో చేరతారని లేదా మరో ప్రాంతీయ పార్టీలో కీలక పాత్ర పోషిస్తారని విస్తృతంగా ప్రచారం జరిగింది. అయితే, ఆ ఊహాగానాలన్నింటికీ తెరదించుతూ, ఆయన సొంతంగానే రాజకీయ శక్తిగా ఎదిగేందుకు నిర్ణయించుకున్నారు. అందులో భాగంగానే ఇప్పుడు కొత్త పార్టీ ఏర్పాటు దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారు.

ఓయూ బోధనేతర సిబ్బంది డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

హెల్త్ కేర్ బెనిఫిట్స్ తదితర డిమాండ్లతో నిరసన తెలుపుతున్న నాన్ టీచింగ్, టెక్నికల్, టైమ్ స్కేల్, కాంట్రాక్ట్ సిబ్బంది సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ.. ఉస్మానియా విశ్వవిద్యాలయంతో తనకు, తన కుటుంబానికి ఉన్న విడదీయరాని అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తాను ఇదే వర్సిటీలో ఎంఏ, ఎల్ఎల్‌బీ పూర్తి చేసి ప్రజా జీవితంలోకి వచ్చానని, తండ్రి ఇక్కడే ప్రొఫెసర్‌గా పనిచేసి పదవీ విరమణ పొందారని తెలిపారు. సమాజ నిర్మాణానికి అవసరమైన శాస్త్రవేత్తలు, న్యాయవాదులు, మేధావులు, రాజకీయ నాయకులను తీర్చిదిద్దిన ఒక గొప్ప విద్యా కేంద్రంలో పనిచేస్తున్న ఉద్యోగులకు సరైన వేతనాలు, ఉద్యోగ భద్రత, పెన్షన్ సౌకర్యం లేకపోవడం వర్సిటీ పరిపాలన వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు పదేపదే తీర్పులు ఇస్తున్నా, వర్సిటీ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు.25, 30 ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో కాలం వెళ్లదీస్తున్న టైమ్ స్కేల్, కాంట్రాక్ట్ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయకపోవడం దారుణమన్నారు. ఇతర యూనివర్సిటీల్లో వర్తింపజేస్తున్న ప్రయోజనాలను ఓయూలో ఎందుకు అమలు చేయడం లేదని సూటిగా ప్రశ్నించారు. వర్సిటీ ఖాతాల జప్తు పేరుతో ఏటా ఉద్యోగులకు రావాల్సిన రూ. 1500 ఇంక్రిమెంట్‌ను రద్దు చేసి, పిఎఫ్ పేరుతో వారి ఆర్థిక హక్కులను కాలరాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2001 నుంచి 2004 మధ్య నియమితులైన వారికి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించాలని, 2004 తర్వాతి వారికి సీపీఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎక్కడా లేని విధంగా ప్రవేశపెట్టిన ఎల్ఐసీ లింక్డ్ పెన్షన్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలన్నారు. ఉద్యోగుల మెడికల్ రీయింబర్స్‌మెంట్‌ను రూ. 10 వేల నుంచి రూ. 30 వేలకు పెంచాలని, అన్ని విభాగాల్లో పెండింగ్‌లో ఉన్న అంతర్గత పదోన్నతులు, నోటిఫికేషన్లను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఓయూ పూర్వ విద్యార్థిగా, ఓయూ లా కాలేజీ మాజీ అలూమ్ని ప్రెసిడెంట్‌గా వర్సిటీ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత తనపై ఉందని ఆయన పేర్కొన్నారు.

'ఇదే రాష్ట్రంలో మళ్ళీ ఫ్రీ అండ్ ఫెయిర్ ఎలక్షన్స్ జరుగుతాయి'

కూటమి అధికారంలోకి వచ్చిందని, మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మోసం చేసిన చరిత్ర చంద్రబాబుదన్నారు. గురువారం, నవంబర్ 5వ తేదీ గన్నవరం జడ్పీ హైస్కూల్లో పరిషత్ ఎన్నికల ఓటు హక్కు వినియోగించుకున్న వల్లభనేని వంశీ 'సాక్షి'తో మాట్లాడారు. 'ప్రభుత్వం పై ప్రజలు కోపంగా ఉన్నారు చంద్రబాబుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఫలితాలు తేడాగా వస్తాయనే భయం పట్టుకుంది. అందుకే నామినేషన్లు వేయనివ్వలేదు. నామినేషన్లు వేసినవాటిని రిజెక్ట్ చేశారు. డిస్ క్వాలిఫై చేశారు. బూత్ ఏజెంట్లను బయటికి పంపించి .. రిగ్గింగ్ చేసుకున్నారు. ఈ ఎన్నికలు ఎలా జరిగియో చంద్రబాబుకు తెలియదా? అని ప్రశ్నించారు. సర్వసంఘ పరిత్యాగిని.. నేను పొద్దున్నే రెండు ఇడ్లీలు తింటాను అంటాడు. చేసింది మాత్రం ఏమీ లేదు. ప్రజలెవరూ తమకు ఇవి చేయండని చంద్రబాబు, పవన్ ఇంటి కెళ్లి అడగలేదు .ప్రజల వద్దకు చంద్రబాబే వెళ్లి మరీ హామీలు ఇచ్చారు. సంపద సృష్టిస్తా...మా దగ్గర ఒక విద్య ఉంది.. మనసు ఉంటే మార్గం ఉంటుంది... సంపద సృష్టించి అందరికీ పంచుతాం అన్నారు. ముప్పై నెలల పాలనలో ప్రజల కిచ్చిన వాగ్దావీలేవీ నెరవేర్చ లేదు. చంద్రబాబు రాజకీయ జీవితం చివరి దశలో ఉంది. ఎవరికైనా అధికారం శాశ్వతం కాదు. ఎవరైనా ఐదు సంవత్సరాలు టెంపరరీ కస్టోడియన్ మాత్రమే. రాజులు లేరు ...రాచరికాలు లేవు ..శాశ్వత వ్యవస్థ అనేదే లేదు. ప్రజలు తెలివైన వారు. .ఏ టైమ్ కి ఎలా రియాక్ట్ అవ్వాలో వాళ్లకు తెలుసు. సరైన సమయంలో సరైన నిర్ణయం ప్రజలు కచ్చితంగా తీసుకుంటారు'అని స్పష్టం చేశారు.

రాప్తాడు బాధితురాలికి శస్త్రచికిత్స విజయవంతం

రాప్తాడు ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడి బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలు ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. బాధితురాలికి వైద్యులు అందిస్తున్న చికిత్స సత్ఫలితాలను ఇస్తోందని, ఆమె ఆరోగ్య పరిస్థితిలో ఆశాజనకమైన మార్పులు కనిపిస్తున్నాయని తెలిపారు.ముఖ్యంగా బాలిక కుడి భుజానికి నిర్వహించిన శస్త్రచికిత్స విజయవంతం కావడం ఉపశమనం కలిగించే విషయమని పేర్కొన్నారు. ప్రస్తుతం బాధితురాలు మంచం నుంచి లేచి కుర్చీలో కూర్చునే స్థితికి వచ్చిందని.. నిలబడేందుకు, నడిచేందుకూ ఆసక్తి చూపిస్తున్నారని వెల్లడించారు. తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చేరిన బాధితురాలు క్రమంగా కోలుకుంటుండటంతో కుటుంబ సభ్యుల్లోనూ ఆశలు చిగురిస్తున్నాయి. వైద్యుల పర్యవేక్షణలో ఆమెకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు నిరంతరం అందుతున్నాయి.ప్రస్తుతం బాధితురాలు శ్వాసక్రియ, రక్త ప్రసరణ సాధారణ స్థితిలోనే ఉన్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. మరోవైపు బాధితురాలు నోటి ద్వారా ఆహారం తీసుకోవడం కూడా ప్రారంభించారని తెలిపారు. ఇది ఆమె కోలుకునే ప్రక్రియలో సానుకూల పరిణామంగా భావిస్తున్నారు. ప్రస్తుతం ఐవీ ద్వారా అవసరమైన మందులు అందించడంతోపాటు నొప్పి నివారణ చికిత్సను కూడా వైద్యులు కొనసాగిస్తున్నారు.

ఇందిరమ్మ ఇంటిలో రేవంత్ రెడ్డి దీపావళి వేడుక

ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజాప్రతినిధులు భాగస్వాములు కానున్నారు.కాగా, రాష్ట్రంలో అధికార ప్రతిపక్షాల మధ్య రాజకీయం రంజుగా సాగుతున్న వేళ రేవంత్ సర్కార్ దీపావళి వేడుకలను ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో జరుపుకోవాలని నిర్ణయించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. నిజానికి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకం అమలైన తీరును, తమ ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పోలుస్తూ అధికార పార్టీ నేతలు పలు సందర్భాల్లో వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాల్లో మేము ఓట్లు అడగమని అలాగే బీఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉన్న గ్రామాల్లో బీఆర్ఎస్ ఓట్లు అడగాలని హస్తం పార్టీ ట్రిగ్గర్ చేస్తోంది. ఇటీవల రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదని.. డబుల్ బెడ్‌రూం ఇళ్లు లేని గ్రామాల్లో బీఆర్ఎస్ ఓట్లు అడగకూడదని ఇటీవల కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సవాల్ విసిరారు. సవాళ్లు ప్రతి సవాళ్లు కొనసాగుతున్న ఈ స్కీమ్ విషయంలో ప్రభుత్వం ఏకంగా లబ్ధిదారులతో పండగ జరుపుకోవాలని నిర్ణయించడం వెనుక పేదలకు ఇండ్ల విషయంలో గత బీఆర్ఎస్ వైఫల్యాన్ని ఎత్తిచూపేలా రేవంత్ సర్కార్ మాస్టర్ ప్లాన్ చేస్తోందనే చర్చ జరుగుతోందితెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నవంబరు 7, 8, 9 తేదీల్లో కొడంగల్‌లో పర్యటించనున్నారు. మూడు రోజుల పాటు కొడంగల్ నియోజకవర్గంలో సీఎం వివిధ ద కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. రూ.9,053 కోట్లతో 13 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. రూ.46.08 కోట్లతో నిర్మించిన 10 ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవాలకు హాజరుకానున్నారు. నవంబరు 7వ తేదీన హకీంపేటలో మెగా రైతుమేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ప్రారంభించనున్నారు. రైతుమేళాలో ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో సీఎం ముఖాముఖి నిర్వహించనున్నారు.పారిశ్రామికవేత్తలతో సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. నవంబరు 8వ తేదీన స్వయం సహాయక సంఘాల మహిళలతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. లగచర్ల ఇండస్ట్రియల్ కారిడార్‌లో రూ.81 కోట్లతో ఎకోపామ్ పామాయిల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేయనున్నారు. రూ.5,060 కోట్లతో కొత్వాల్‌గూడ - నాచారం రేడియల్ రోడ్డు -2కు శంకుస్థాపన చేయనున్నారు. రూ.2,100 కోట్లతో ఎంఎన్‌కేఎల్ఐఎస్ రెండో దశ పనులకు శ్రీకారం చుట్టనున్నారు. రూ.1,410 కోట్లతో 223 బీటీ రహదారుల నిర్మాణ పనులను ప్రారంభించనున్నారు. కొడంగల్‌లో రూ.123 కోట్లతో వ్యవసాయ కళాశాల నిర్మాణానికి సంబంధించిన పనులకు శ్రీకారం చుట్టనున్నారు.రూ.118.80 కోట్లతో ఏర్పాటు చేసే 10 తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. కొడంగల్, కోస్గి, మద్దూరులో ఆధునిక బస్టాండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నారు. పోలీస్ స్టేషన్లు, ఆస్పత్రులు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల ప్రారంభోత్సవాలకు హాజరుకానున్నారు. నవంబరు 9వ తేదీన హకీంపేటలో భారీ రైతు బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించనున్నారు. రైతు సభకు 10 జిల్లాల నుంచి సుమారు 50 వేల మంది రైతులు హాజరయ్యేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్‌లో తన మూడు రోజుల పర్యటనలో అభివృద్ధి పనులు, వ్యవసాయం, పరిశ్రమలు, మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు.అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలబెట్టాలనేదే తమ ప్రయత్నమని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. మూసీ అభివృద్ధి, మెట్రో విస్తరణ, భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామని.. ఇందుకు యాదవ సోదరుల సహకారం ఉండాలని కోరారు. హైదరాబాద్ నగరంలో ఇప్పటి గోల్కొండ కోట ఒకనాటి గొల్లకొండ అని ప్రస్తావించారు. యాదవ సోదరుల సహకారంతోనే హైదరాబాద్ నగరం ఇంతగా అభివృద్ధి చెందిందని అన్నారు. దేశంలో వివిధ ప్రాంతాల నుంచి నగరానికి వచ్చిన వారిని యాదవ సోదరులు ఆదరించి అక్కున చేర్చుకున్నారని చెప్పుకొచ్చారు. గతంలో ఏ ముఖ్యమంత్రి సదర్ సమ్మేళనాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించాలనే ఆలోచన చేయలేదని పేర్కొన్నారు.సదర్ సమ్మేళనం నిర్వహణకు తమ ప్రభుత్వంలో రూ.5 కోట్లు మంజూరు చేశామని ముఖ్యమంత్రి వెల్లడించారు. తెలంగాణలో తాము కులగణన చేసి చూపించామని ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వంలో యాదవులకు సముచిత స్థానం కల్పించామని వెల్లడించారు. అనిల్ కుమార్ యాదవ్‌ను రాజ్యసభ సభ్యుడిగా, నవీన్ యాదవ్‌కు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించామని తెలిపారు.

మున్సిపల్ ఫలితాలను మించిన విజయం సాధించాలి

పరిషత్ ఎన్నికల్లో అద్భుత విజయం సాధించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. బుధవారం మూడు పార్టీల ముఖ్య నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. స్థానిక స్థాయిలో ఏవైనా అభిప్రాయ భేదాలు ఉంటే వాటిని పక్కనపెట్టి, కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని చంద్రబాబు సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో కూటమి 94 శాతం స్ట్రైక్ రేట్ సాధించిందని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. గత రెండున్నరేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు, సుపరిపాలనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని అన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, మనం ప్రజలకు అండగా నిలిస్తే వారూ మనకు తోడుంటారని పేర్కొన్నారు.మరోవైపు, రాష్ట్రవ్యాప్తంగా నేడు పరిషత్ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. మొత్తం 7,770 ఎంపీటీసీ, 582 జెడ్పీటీసీ స్థానాలకు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ నెల 7వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ నేత పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పోలింగ్ శాతం ఎంత మాత్రం తగ్గకూడదని కూటమి నేతలు, కేడర్‌కు టీడీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గురువారం ఉదయం ఎన్డీఏ ముఖ్య నేతలు, బూత్ స్థాయి కార్యకర్తలతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. వృద్ధులు, దివ్యాంగులు తదితరులు ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని వారికి దిశానిర్దేశం చేశారు. పరిషత్ ఎన్నికల్లో పోలింగ్ సజావుగా జరిగేలా సహకరించాలని కూటమి కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.పోలింగ్ స్వేచ్ఛాయుత వాతావరణంలో జరగాలని ఆకాంక్షించారు. ఎన్నికల పోలింగ్ ప్రక్రియను అడ్డుకునేలా ఎవరైనా ప్రయత్నిస్తే వెంటే పోలీసుల దృష్టికి తీసుకెళ్లాలని వారికి సూచించారు. గొడ్డలి పార్టీ ఏమైనా అక్రమాలకు పాల్పడితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ఓ వేళ ఘర్షణలు చోటు చేసుకుంటే సంయమనం పాటించాలని కూటమి కార్యకర్తలకు సీఎం చంద్రబాబు హితవు పలికారు.ఆంధ్రప్రదేశ్‌లో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. ఈ రోజు ఉదయం 7.00 గంటలకు ప్రారంభమైన పోలింగ్.. సాయంత్రం 5.00 గంటల వరకు కొనసాగనుంది. మొత్తం 582 జడ్పీటీసీ స్థానాలకు 2,169 మంది, 7,767 ఎంపీటీసీ స్థానాలకు 18,843 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. 31,460 పోలింగ్ కేంద్రాల్లో 2.61 కోట్లమంది ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. మరో వైపు ఇప్పటికే జరిగిన పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సత్తా చాటిన సంగతి తెలిసిందే. 'నాంది' ఫౌండేషన్ 28 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంపై స్పందించిన ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రకు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. 28 ఏళ్ల క్రితం తాము ప్రారంభించిన సేవా ప్రయాణం వెనుక ఉన్న అసలైన ఉద్దేశాన్ని ఈ పోస్టు మరోసారి గుర్తు చేసిందని చంద్రబాబు ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. 'దివంగత డాక్టర్ కె.అంజిరెడ్డితో కలిసి 28 ఏళ్ల క్రితం నాంది ఫౌండేషన్‌ను ప్రారంభించాం. పీ-4 మోడలే సుస్థిరాభివృద్ధికి మూలం' అని చంద్రబాబు వివరించారు. డాక్టర్ అంజిరెడ్డి ఆశయాలను ఆనంద్ మహీంద్ర, మనోజ్‌కుమార్‌తోపాటు ఫౌండేషన్ బృందం సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తుండటం తనకు ఎంతో గర్వ కారణంగా ఉందన్నారు.

లేఖ రాశారు.గతంలో వచ్చిన 'అర్నబ్' తుపాను నష్టం నుంచి రాష్ట్రం పూర్తిగా కోలుకోకముందే తాజాగా 'మురసు' తుపాను మరోసారి తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని లేఖలో వివరించారు.ఏపీని వరుస తుపాన్లు తీవ్రంగా దెబ్బతీశాయని.. ఈ విపత్కర పరిస్థితుల్లో రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం తక్షణ ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు. ఈ మేరకు కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు సీఎం చంద్రబాబు లేఖ రాశారు.గతంలో వచ్చిన 'అర్నబ్' తుపాను నష్టం నుంచి రాష్ట్రం పూర్తిగా కోలుకోకముందే తాజాగా 'మురసు' తుపాను మరోసారి తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని లేఖలో వివరించారు. వరుస ప్రకృతి విపత్తుల కారణంగా రాష్ట్రంలోని రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా వ్యవసాయ రంగంపై తుపాను ప్రభావం అధికంగా ఉందని వెల్లడించారు. ఇప్పటికే ఒక తుపాను కారణంగా నష్టపోయిన రాష్ట్రానికి మరో తుపాను రూపంలో ఎదురైన విపత్తు ఆర్థికంగా మరింత భారంగా మారిందని కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు.మురసు తుపాను కారణంగా రాష్ట్రంలోని ఎనిమిది ప్రభుత్వ శాఖలకు సంబంధించి ప్రాథమికంగా రూ.343.95 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు సీఎం చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు. ఈ మొత్తం నష్టంలో దాదాపు 94 శాతం వ్యవసాయ రంగానిదేనని వెల్లడించారు. తుపాను ప్రభావంతో పంటలు దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, వ్యవసాయ రంగానికి జరిగిన నష్టాన్ని భర్తీ చేయడంతో పాటు బాధిత కుటుంబాలకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని వివరించారు. వరుస తుపాన్లతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా స్పందించాలని, నష్టాన్ని అంచనా వేసి తక్షణమే ఆర్థిక సహాయం విడుదల చేయాలని అమిత్ షాను సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. కేంద్రం నుంచి అందే సహాయం బాధిత రైతులకు, ప్రజలకు ఉపశమనం కలిగించడంతో పాటు రాష్ట్రంలో పునరుద్ధరణ, సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు దోహదపడుతుందని లేఖలో పేర్కొన్నారు.రేపు జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి పూర్తిస్థాయిలో విజయం సాధించాలని, అన్ని స్థానాలనూ కైవసం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో కూటమి సాధించిన ఘన విజయం స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు.

కొరియా గ్రామాల్లో ఒడిశా పోలీసుల వేధింపులు.. మంత్రి సంధ్యారాణి తీవ్ర ఆగ్రహం

కొఠియా 29 గ్రామాల్లో ఒడిశా అధికారులు, పోలీసులు ఆగడాలు ఎక్కువైపోయాయన్నారు. గిరిజనులపై బెదిరింపులు, దాడులు, కిడ్నాప్‌లకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఎన్నికలు వద్దనుకుంటే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయాలని.. గిరిజనులపై దాడులు చేయడం ఏమిటని ప్రశ్నించారు.అమాయక గిరిజనులపై ప్రతాపం చూపిస్తే చూస్తూ ఊరుకోమని మంత్రి హెచ్చరించారు. ఆంధ్రా-ఒడిశా సరిహద్దును భారత్-పాకిస్థాన్ సరిహద్దులా మార్చొద్దన్నారు. గిరిజనుల రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును అడ్డుకునే హక్కు ఎవరికీ లేదని స్పష్టం చేశారు. కొఠియా గ్రామాలపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. మంత్రి నారా లోకేశ్, హోంమంత్రి వంగలపూడి అనిత ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు.పార్వతీపురం మన్యం జిల్లాలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు అలజడి సృష్టించారు. బలిజిపేట మండలం చిలకలపల్లిలో తన అనుచరులతో కలసి ఓటేయానికి వెళుతూ హంగామా చేశారు. పోలింగ్ బూత్ దగ్గరకు గుంపుగా వెళుతున్న జోగారావు, అనుచరులను వీడియో తీస్తున్న వ్యక్తిని మాజీ ఎమ్మెల్యే నెట్టివేశారు. జోగారావు తీరుపట్ల స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఆంధ్ర-ఒడిశా సరిహద్దులోని వివాదాస్పద కొఠియా గ్రామాల్లో మరోసారి ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఎన్నికల వేళ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వెళుతున్న గిరిజనులను ఒడిశా పోలీసులు అడ్డుకుంటూ, వేధింపులకు గురిచేయడం కలకలం రేపింది. ఈ పరిణామాల నేపథ్యంలో రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కొఠియా గ్రామాల్లో పర్యటించి, అక్కడి పరిస్థితిని సమీక్షించారు. ఒడిశా అధికారుల తీరుపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ... కొఠియాలోని 29 గ్రామాల్లో ఒడిశా అధికారులు, పోలీసుల ఆగడాలు మితిమీరిపోయాయని విమర్శించారు. గిరిజనులను బెదిరించడం, దాడులు చేయడం, చివరకు కిడ్నాప్‌లకు పాల్పడటం దారుణమన్నారు. "ఎన్నికలు వద్దనుకుంటే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయాలి కానీ, అమాయక గిరిజనులపై ప్రతాపం చూపడం ఏమిటి?" అని ఆమె ప్రశ్నించారు. ఆంధ్ర-ఒడిశా సరిహద్దును భారత్-పాకిస్థాన్ సరిహద్దులా మార్చవద్దని హెచ్చరించారు. గిరిజనుల రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును అడ్డుకునే అధికారం ఎవరికీ లేదని స్పష్టం చేశారు.కొఠియా గ్రామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారని, మంత్రి నారా లోకేశ్, హోంమంత్రి వంగలపూడి అనిత ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారని మంత్రి తెలిపారు.ఏపీ సచివాలయంలో బుధవారం తుఫాన్ సహాయక చర్యలపై హోంమంత్రి అనిత సమీక్షా సమావేశం నిర్వహించారు. తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్‌లో పలు కీలక అంశాలపై హోం మంత్రి దిశానిర్దేశం చేశారుతుఫాన్‌ల ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు త్వరితగతిన సహాయం అందిస్తున్నామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు చొరవతో వెంటనే కేంద్ర బృందాలను పంపినందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు ధన్యవాదాలు తెలిపారు. మురసు తుఫాన్ ముప్పు ఎదుర్కొన్న 7 జిల్లాల్లోని 465 గ్రామాల్లో సహాయక చర్యలు ముమ్మరం చేశామని వెల్లడించారు. భారీ వర్షాలు, వరదల వేళ ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు.కంట్రోల్ రూమ్‌ల ద్వారా 24 గంటలూ పరిస్థితులను పర్యవేక్షించాలని హోంమంత్రి సూచించారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా తక్షణమే స్పందించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భారీ వర్షాలతో పొంగుతున్న వాగులు, రహదారులు, రోడ్లు దాటే ప్రయత్నం చేయరాదని హోంమంత్రి అనిత మార్గనిర్దేశం చేశారు.

"చంద్రబాబు హయాంలో ఆంధ్రప్రదేశ్ ఫర్ సేల్‌గా మారిపోయింది"

పాచికల్లా అధికార దుర్వినియోగంతో అపహాస్యం చేస్తున్నారని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా ఉన్నాయా? లేక అధికార పార్టీకి అనుకూలంగా నిర్వహిస్తున్న సెలెక్షన్లా? అంటూ ప్రశ్నించారు. ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు.సూపర్ సిక్స్, మేనిఫెస్టో పేరుతో 143 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని జగన్ విమర్శించారు. ఎన్నికల సమయంలో హామీల వర్షం కురిపించి, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. సజావుగా ఎన్నికలు జరిగితే ఓటమి తప్పదనే భయంతోనే దాడులు, రిగ్గింగ్‌కు పాల్పడుతున్నారని మండిపడ్డారు.మున్సిపల్ ఎన్నికల్లో చంద్రబాబు ముఠా అరాచకాలకు పాల్పడుతోందని జగన్ ఆరోపించారు. 17 మున్సిపాలిటీల్లో చైర్‌పర్సన్ అభ్యర్థులను కనీసం నామినేషన్లు వేయనివ్వకుండా అడ్డుకున్నారని విమర్శించారు. నామినేషన్లు దాఖలు చేసినప్పటికీ స్క్రూటినీ పేరుతో తిరస్కరించారని ఆరోపించారు. నామినేషన్ల దశలోనే ఏకంగా 22 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో పోటీ లేకుండా చేశారని పేర్కొన్నారు.కలెక్టర్లు, డీఐజీలు, ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలతో పాటు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు కూడా అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని జగన్ ఆరోపించారు. వీరంతా మాఫియా ముఠాలుగా ఏర్పడి ఎన్నికల వ్యవస్థను తమ గుప్పిట్లోకి తీసుకున్నారని విమర్శించారు.ఎన్నికల్లో అక్రమాలను అడ్డుకోవాల్సిన రిఫరీగా వ్యవహరించాల్సిన రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) సైతం చంద్రబాబుకు పూర్తిగా తొత్తుగా మారిపోయిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే దేశంలో ఎన్నికల సంస్కరణలు ఎంత అవసరమో స్పష్టంగా అర్థమవుతోందని వైఎస్ జగన్ పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ప్రక్రియపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని శకుని మాయ పాచికల్లా అధికార దుర్వినియోగంతో అపహాస్యం చేస్తున్నారని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా ఉన్నాయా? లేక అధికార పార్టీకి అనుకూలంగా నిర్వహిస్తున్న సెలెక్షన్లా? అంటూ ప్రశ్నించారు. ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు.ప్రతి అంశంలోనూ ఆంధ్రప్రదేశ్ ఫర్ సేల్ అన్న పరిస్థితి కనిపిస్తోంది. ఏ వీధి చూసినా, ఏ వార్డు చూసినా, ఏ గ్రామం చూసినా లిక్కర్, గంజాయి విచ్చలవిడిగా దొరుకుతున్నాయి. రాజధాని, మట్టి, ఇసుక, లాటరైట్.. ఏది చూసినా స్కాములే కనిపిస్తున్నాయి."మా హయాంలో సేఫ్ ఆంధ్ర.. ఇప్పుడు సేవ్ ఆంధ్ర"మా పాలనలో సేఫ్ ఆంధ్రప్రదేశ్ అనే పరిస్థితి నుంచి ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌ను కాపాడండి అనే పరిస్థితికి రాష్ట్రాన్ని తీసుకొచ్చారు. లా అండ్ ఆర్డర్ పూర్తిగా దిగజారిపోయింది."ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న గౌరవాన్ని సౌత్ బీహార్‌తో పోల్చుకునే స్థాయికి తీసుకొచ్చారు"ఇంతకుముందు ఆంధ్రప్రదేశ్ అంటే ఒక గౌరవం ఉండేది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌ను సౌత్ బీహార్‌తో పోల్చే పరిస్థితి వచ్చింది. రాష్ట్ర ప్రతిష్ఠను చంద్రబాబు తన స్వార్థం కోసం దిగజార్చారు."జెన్‌జీ ప్రజాస్వామ్య హక్కుల కోసం గొంతెత్తుతున్న కాలంలో రిగ్గింగ్, సైక్లింగ్ ఎలా చేయాలో ట్యూషన్లు పెడుతున్నారు"ప్రపంచవ్యాప్తంగా జెన్‌జీ ప్రజాస్వామ్య హక్కుల కోసం గొంతెత్తుతున్న సమయంలో.. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం రిగ్గింగ్ ఎలా చేయాలి, సైక్లింగ్ ఎలా చేయాలి, ప్రజాస్వామ్యాన్ని ఎలా ఖూనీ చేయాలి అనే ట్యూషన్లు పెట్టి నేర్పిస్తున్న పరిస్థితి వచ్చింది.

'ఆర్ఆర్ ట్యాక్స్' నిజమే అయితే చర్యలేవి? మోదీ, షాలకు కేటీఆర్ ప్రశ్న

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ అగ్రనేతలు ఆరోపణలు చేస్తున్నారే తప్ప చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలను ప్రశ్నించారు. హైదరాబాద్‌కు వచ్చిన ప్రతిసారీ విమర్శలు చేయడం మినహా కేంద్రం చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు.తన ఎక్స్ పోస్టులో కేటీఆర్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో ఏ బిల్డర్‌ను, డెవలపర్‌ను అడిగినా 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూళ్ల గురించి చెబుతారని పేర్కొన్నారు. చదరపు అడుగుకు రూ.200 చొప్పున వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు నిజం కాదా? అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఈ విషయం అందరికీ తెలిసినప్పుడు కేంద్రంలోని బీజేపీ పెద్దలకు తెలియదా అని నిలదీశారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ కలిసి 'ఆర్ఆర్ ట్యాక్స్' పేరుతో కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని ప్రధాని మోదీ, అమిత్ షా ఆరోపిస్తున్నారని కేటీఆర్ అన్నారు. అలాంటప్పుడు ఆ వసూళ్లను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. హైదరాబాద్‌కు తరచూ వస్తున్న మోదీ, అమిత్ షాలు ఈ అంశంపై బహిరంగంగా విమర్శలు చేయడం తప్ప, తదుపరి చర్యలు తీసుకోవడం లేదని వ్యాఖ్యానించారు.ఆర్ఆర్ ట్యాక్స్ వ్యవహారంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య అంతర్గత అవగాహన ఉందని కేటీఆర్ ఆరోపించారు. అందుకే కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై చర్యలకు ముందుకు రావడం లేదని విమర్శించారు. ఆరోపణలు చేయడం, రాజకీయంగా విమర్శలు గుప్పించడం తప్ప ఆ వసూళ్లపై విచారణ జరిపించేందుకు బీజేపీ నేతలు చొరవ చూపడం లేదని అన్నారు.'ఆర్ఆర్ ట్యాక్స్' అంశంపై ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఈ ఆరోపణలను తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం ఖండించింది. దీంతో రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఈ అంశం రాజకీయ విమర్శలకు కేంద్రంగా మారింది. అయితే చదరపు అడుగుకు రూ.200 వసూలు చేస్తున్నారన్న కేటీఆర్ ఆరోపణపై స్వతంత్రంగా నిర్ధారితమైన ఆధారాలు ఈ కథనంలో ప్రస్తావించలేదు. ఢిల్లీ నాయకుల ముందు రాష్ట్ర నేతలు వణికిపోతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ సంచులు మోసే పార్టీ అయితే.. బీజేపీ చెప్పులు మోసే పార్టీ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో బుధవారం పలువురు నేతలు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు.అమిత్ షా హైదరాబాద్‌కు వస్తే బండి సంజయ్ బాడీగార్డ్‌లా వ్యవహరించారని కేటీఆర్ విమర్శించారు. ప్రియాంక గాంధీ భద్రతా సిబ్బంది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని పక్కకు నెట్టేశారని ఆరోపించారు. కేంద్ర మంత్రి హోదాలో ఉన్న బండి సంజయ్ కరీంనగర్ ప్రజల గౌరవాన్ని దిగజార్చవద్దని హితవు పలికారు. తనకంటే చిన్నవాడైన అమిత్ షాకు రాంచందర్‌రావు కాళ్లకు నమస్కరించడమేంటని ప్రశ్నించారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెండెక్కి

"నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో నారాయణ పాఠశాల విద్యార్థుల ప్రతిభ "



ఖమ్మం : లోకల్ గైడ్: నగరంలోని నారాయణ పాఠశాల విద్యార్థులు క్రీడారంగంలో తమ ప్రతిభను చాటుకున్నారు . నవంబర్ 1, 2026న ఖమ్మంలోని వర్తక సంఘ భవనంలో" సుమన్ షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే-డో అకాడమీ ఇండియా "ఆధ్వర్యంలో నిర్వహించిన 32వ జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ -- 2026 పోటీల్లో నారాయణ పాఠశాల విద్యార్థులు పాల్గొని గోల్డ్ మెడల్స్ సాధించినవారు అక్షర గోకుల , జైత్ర యాదవ్ , రుషిత విశాంత్ , దేవాన్ష్ , కార్తీక్ నందన్ సిల్వర్ మెడల్స్ సాధించినవారు కార్తికేయ , భరత్ చంద్ర , సత్య సందేశ్ , కీయాన్స్ , సోనాక్షిక ప్రియ , భవిష్ , సాక్షిత బ్రాంజ్ మెడల్స్ సాధించిన వారు పూజ , దివిజ ఉన్నారు . చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించేలా నారాయణ విద్యాసంస్థలు ప్రోత్సహిస్తున్నాయని పాఠశాల ప్రిన్సిపాల్ జి. నవీన్ కుమార్ తెలిపారు . క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ , ఆత్మవిశ్వాసం , పట్టుదల మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు . ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను మరియు కరాటే కోచ్ ఉపేందర్ ను ప్రిన్సిపాల్ అభినందించి , భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు .

గుంపెల్లగూడెం విద్యార్థులకు ఉపసర్పంచ్ భూక్య శంకర్ నాయక్ చల్లని కానుక!

యూపీఎస్ పాఠశాలకు ఫ్యాన్ అందజేత.. విద్యార్థుల సౌకర్యార్థం వ్రత్యేక చొరవ



కారేపల్లి, నవంబర్ 6 (లోకల్ గైడ్ న్యూస్): విద్యార్థుల సౌకర్యమే లక్ష్యంగా గుంపెల్లగూడెం గ్రామ ఉపసర్పంచ్ భూక్య శంకర్ నాయక్ తన ఉదారతను చాటుకున్నారు. గ్రామంలోని యూపీఎస్ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల సౌకర్యార్థం తన వంతు సహాయంగా ఫ్యాన్‌ను అందజేశారు. పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలనే ఉద్దేశంతో ఉపసర్పంచ్ ముందుకు వచ్చి ఫ్యాన్ అందించడం పట్ల ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకునేందుకు ఇలాంటి సహకారం ఎంతగానో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమంపై ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ చూపడం అభినందనీయమని గ్రామస్తులు కొనియాడారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి స్పందించిన ఉపసర్పంచ్ భూక్య శంకర్ నాయక్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువ నాయకుడు గుగులోత్ వీరబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులను కోల్పోయిన ఇద్దరు బాలికలకు ఆర్థిక సహాయం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్



కరకగూడెం : లోకల్ గైడ్ న్యూస్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం రఘునాథపాలెం గ్రామానికి చెందిన పోలేబోయిన నర్సయ్య, నాగేంద్ర దంపతులు మరణించడంతో తల్లిదండ్రులను కోల్పోయిన ఇద్దరు కుమార్తెలకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు బాధిత కుటుంబం స్వగృహానికి వెళ్లిన ఆయన, నాగేంద్ర చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తన వంతుగా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులను కోల్పోయిన ఇద్దరు బాలికలకు సమాజంలోని ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో తమ వంతు సహాయం అందించాలని కోరారు. సెరిబ్రల్ పాల్సీ (సీపీ) సమస్యతో బాధపడుతున్న పెద్ద కుమార్తె సంజీవరాణి ఆరోగ్య సంరక్షణకు, చిన్న కుమార్తె అశ్విత విద్యాభ్యాసం, భవిష్యత్తుకు అవసరమైన సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ తరఫున అందిస్తామని భరోసా ఇచ్చారు. ఇద్దరు బాలికల పరిస్థితిని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లి, వారి భవిష్యత్తుకు అవసరమైన సహాయం అందేలా కృషి చేస్తానని తెలిపారు. వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు దాతలు, ప్రజలు ముందుకు వచ్చి తమకు తోచినంత ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జాడి శ్రీను, మండల నాయకులు సొలం రామకృష్ణ, పోలేబోయిన కృష్ణమూర్తి, పోలేబోయిన రాంబాబు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రవీంద్రభారతిలో ఘనంగా సంగీత విభావరి..

ప్రేక్షకులను అలరించిన మధుర గీతాలు

హైదరాబాద్ స్టార్స్ ఆధ్వర్యంలో సంగీత కార్యక్రమం

ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్రాంత సహాయ కమిషనర్ డా. కస్తూరి

ఉచిత ప్రవేశంతో సంగీత ప్రియులకు కనువిందు చేసిన కార్యక్రమం



కుత్బుల్లాపూర్ నవంబర్ 6 (లోకల్ గైడ్ ప్రతినిధి) : నగరంలోని రవీంద్రభారతిలో హైదరాబాద్ స్టార్స్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన ప్రత్యేక సంగీత కార్యక్రమం ఘనంగా జరిగింది. సంగీత ప్రియులకు ఆహ్లాదాన్ని పంచుతూ, మధురమైన పాటలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.లక్డీకాపూల్‌లోని రవీంద్రభారతిలో సాయంత్రం 5:30 పీఎం ప్రారంభమైన ఈ సంగీత విభావరికి విశ్రాంత సహాయ కమిషనర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ శిక్షణ సమన్వయకర్త డా. కస్తూరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయకులు ఎం.డి. జహీర్, మహబూబ్ ఖాన్, మెలోడీ క్వీన్ కల్పనా అంగర్వాల్, హెచ్.కె. ఉమేష్ (విశ్రాంత సీఐ) తదితరులు తమ సంగీత ప్రతిభతో ప్రేక్షకులను అలరించారు. మధురమైన గీతాలు, మనసుకు హత్తుకునే సంగీతంతో సభా ప్రాంగణం సందడిగా మారింది.సంగీతం మనసుకు ప్రశాంతతను అందించడంతో పాటు వివిధ వయసుల వారిని ఒకే వేదికపైకి తీసుకువస్తుందని ఈ కార్యక్రమం మరోసారి చాటిచెప్పింది. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి సంగీతాన్ని ఆస్వాదించేలా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ప్రజలకు సంగీతానుభూతిని అందించాలనే ఉద్దేశంతో కార్యక్రమానికి ఉచిత ప్రవేశం కల్పించడం విశేషం. సంగీత ప్రియులు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఆస్వాదించారు.హైదరాబాద్ స్టార్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సంగీత వేడుక రవీంద్రభారతి వేదికగా కళాభిమానులకు మధురమైన అనుభూతులను అందించింది.

సింగరేణి రిటైర్డ్ కార్మికులకు పెన్షన్ కష్టాలు...!

పట్టించుకోని సంబంధిత అధికారులు



కరీంనగర్ నవంబర్ య6 లోకో గైడ్ ప్రతినిధి : పొద్దంతా బొగ్గు గనుల్లో కష్టపడి.. చెమటోడ్చి.. సింగరేణి సంస్థ అభివృద్ధికి తమ జీవితాలను అంకితం చేసిన కార్మికులు.. ఇప్పుడు రిటైర్మెంట్ తర్వాత తమ కనీస అవసరాల కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొంది. వృద్ధాప్యంలో కుటుంబానికి ఆసరాగా నిలవాల్సిన నెలవారీ పెన్షన్.. వారి పాలిట పెను సమస్యగా మారుతోంది. ప్రతి నెల ఒకటో తేదీన ఖాతాల్లో జమ కావాల్సిన పెన్షన్.. గురువారం వరకు కూడా పలువురు రిటైర్డ్ కార్మికులకు అందకపోవడంతో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.ముఖ్యంగా దీపావళి పండుగ వేళ.. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాల్సిన సమయంలో పెన్షన్ అందకపోవడం వారి బాధను మరింత పెంచుతోంది. ఇంటి ఖర్చులు.. మందులు.. నిత్యావసరాలు.. ఇలా ప్రతి అవసరానికి పెన్షన్‌పైనే ఆధారపడే వృద్ధ కార్మికులు ఇప్పుడు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు.సీఎంపీఎఫ్ కార్యాలయాల్లో వేల కోట్ల రూపాయల నిధులు ఉన్నాయని చెబుతున్నప్పటికీ.. పెన్షన్ చెల్లింపుల్లో తరచూ జాప్యం ఎందుకు జరుగుతోందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆలస్యానికి కారణాలు వెల్లడించకపోవడం.. అధికారుల నుంచి స్పష్టమైన సమాధానం లేకపోవడం రిటైర్డ్ కార్మికుల్లో మరింత అసంతృప్తిని పెంచుతోంది.కార్మికుల సంక్షేమమే లక్ష్యమని చెబుతున్న ప్రభుత్వాలు.. పెన్షన్ సమస్యపై ఎందుకు స్పందించడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు తమ సమస్యలను పరిష్కరించడంలో కార్మిక సంఘాలు కూడా తగిన చొరవ చూపడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పెన్షన్ కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతూ.. అధికారుల కార్యాలయాల వద్ద ఎదురుచూస్తూ.. తమ కష్టాలను ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితిలో ఉన్న రిటైర్డ్ సింగరేణి ఉద్యోగులు తమ ఆవేదనను లోకల్ గైడ్ దృష్టికి తీసుకొచ్చారు. ఇన్నాళ్లు సంస్థ కోసం శ్రమించిన తమకు ఇప్పుడు కనీస పెన్షన్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఎదురవడం బాధాకరంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

సమస్యల పరిష్కారానికి యోగా సాధన ఎంతో మేలు

మానసిక ప్రశాంతతకు నిత్య యోగాభ్యాసం అవసరం: డా. రాపెల్లి సత్యం




కుత్బుల్లాపూర్ నవంబర్ 6 (లోకల్ గైడ్ ప్రతినిధి) : మానవ జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవడానికి, మానసిక ప్రశాంతతను పొందడానికి యోగా సాధన ఎంతో దోహదపడుతుందని సత్యం యోగాశ్రమం నిర్వాహకులు, క్రియ యోగా గురువు డాక్టర్ రాపెల్లి సత్యం అన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో యోగాభ్యాసాన్ని భాగంగా చేసుకోవాలని ఆయన సూచించారు.గురువారం కడెం మండలంలోని సారంగాపూర్ గ్రామంలో ఆత్మహత్యల నిర్మూలన లక్ష్యంగా గ్రామస్థులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా డా. రాపెల్లి సత్యం మాట్లాడుతూ.. ప్రతి మనిషి జీవితంలో సమస్యలు, ఒడిదుడుకులు సహజమని, వాటిని చూసి కుంగిపోకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. సమస్యలు ఎదురైనప్పుడు ప్రతికూల ఆలోచనలకు లోనుకాకుండా మనసును ప్రశాంతంగా ఉంచుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు.యోగ సాధన ద్వారా మానసిక స్థైర్యం, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవచ్చని, ఒత్తిడి, ఆందోళనలను తగ్గించుకోవడంలోయోగాఎంతగానోఉపయోగపడుతుందని వివరించారు. జీవితంపై సానుకూల దృక్పథాన్ని అలవర్చుకోవడం ద్వారా ఎన్నో సమస్యలను అధిగమించవచ్చని పేర్కొన్నారు. ఆత్మహత్యలు ఏ సమస్యకూ పరిష్కారం కాదని, కష్టకాలంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, నిపుణుల సహాయం తీసుకుంటూ ధైర్యంగా జీవితం కొనసాగించాలని పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ కొంత సమయాన్ని యోగాభ్యాసానికి కేటాయించి ఆరోగ్యకరమైన, ప్రశాంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఆయన సూచించారు.అనంతరం సదస్సు నిర్వాహకులు డాక్టర్ రాపెల్లి సత్యంను ఘనంగా సన్మానించి, కార్యక్రమానికి హాజరై విలువైన సందేశాన్ని అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ధుప్ సింగ్‌కు మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ ఘన నివాళి

మాదారం స్టీల్ ప్లాంట్ సీనియర్ మేనేజర్ వాగ్య తండ్రి మృతి..

కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్పు



కారేపల్లి, నవంబర్ 6 (లోకల్ గైడ్ న్యూస్): కారేపల్లి మండలం భాగ్యనగర్ తండాకు చెందిన లావుడియా ధుప్ సింగ్ మృతి చెందడంతో వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ సంతాపం వ్యక్తం చేశారు. మాదారం స్టీల్ ప్లాంట్‌లో సీనియర్ మేనేజర్‌గా పనిచేస్తున్న వాగ్య తండ్రి అయిన ధుప్ సింగ్ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ధుప్ సింగ్ కుమారుడు వాగ్యతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ పెద్దను కోల్పోవడం తీరని లోటని పేర్కొంటూ, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని ఓదార్చారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజ్మీర వీరన్న, సింగరేణి యూనియన్ నాయకులు గుగులోత్ శంకర్, దారావత్ రాంజీ, భూక్య రాంకిషోర్ నాయక్, గుగులోత్ హారు, జర్పుల చందర్, బానోత్ వెంకటయ్య, గ్రామ పెద్దలు గుగులోత్ నారాయణ, గుగులోత్ కుమార్, గుగులోత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవ మహిళలపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి.

యు డి సి ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు వంగూరి జయమ్మ..



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : ఇద్దరు క్రైస్తవ మహిళలను అతి దారుణం కొట్టి హింసించడం దుర్మార్గమైన చర్య అని వారిని కఠినంగా శిక్షించాలని యూడి సి ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు పాస్టరమ్మ వంగూరి జయమ్మ(దేబోరా) అన్నారు. పట్టణంలోని గడియారం సెంటర్లో గల బాప్టిస్ట్ చర్చిలో యూడీసీఫ్ జిల్లా అధ్యక్షుడు డి. ఐ శాంసన్ , ప్రధాన కార్యదర్శి పెదమాము దేవిడ్ రాజు ఆధ్వర్యంలో యూడీసీఫ్ జిల్లా మహిళ నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలుగా పాస్టరమ్మ వంగూరి జయమ్మ(దేబోరా) కమిటీ సభ్యులుగా శృతి , శైలజ , రుతమ్మ , వెంకటమ్మ , రాజకుమారి , వరలక్ష్మి , నాగేంద్ర , నాగమణి , విజయరాణి, నాగమణి , లిడియా ను ప్రకటించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నూతన మహిళా అధ్యక్షురాలు పాస్టరమ్మ వంగూరి జయమ్మ(దేబోరా) మాట్లాడుతూ తమపై నమ్మకంతో తనను అధ్యక్షురాలుగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ సంఘ బలోపేతానికి కృషి చేస్తూ క్రైస్తవ సమాజ అభివృద్ధి కై నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.హైదరాబాదులోని అల్మస్ గూడ లో ఇద్దరు మహిళలపై మత ప్రచారం చేస్తున్నారన్నా నెపంతో అతి దారుణం కొట్టి హింసించడం దుర్మార్గమైన చర్య అన్నారు. మహిళల ని చూడకుండా దుర్భాషలాడుతూ దాడి చేయడం హేయమైన చర్య అని ఇలాంటి దాడులకు పాల్పడిన వారిపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా క్రైస్తవులకు చట్టపరమైన రక్షణ కల్పించి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్రైస్తవ నాయకులు అజార్య నాయక్, ఏపీ.ప్రభాకర్, చంద్ర పాల్, లింగ రెడ్డి, లాజర్, యోహాను, లూకాస్, యాకీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం వెంటనే యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని తరలించాలి.

పాలకూరి రవి గౌడ్.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వం ఏమాత్రం నిర్లక్ష్యం, ఆలస్యం చేయకుండా వెంటనే యుద్ధ ప్రాతిపదికన తరలించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు పాలకూరి రవి గౌడ్ డిమాండ్ చేశారు.నిన్న మొన్నటి దాకా మురాసు తుఫాను వలన అన్నదాతలు అల్లకల్లోలం అయ్యారని, తీవ్ర ఇబ్బందులు పడ్డారని రవి గౌడ్ గుర్తు చేశారు. పండించిన ధాన్యాన్ని కంటికి రెప్పలా కాపాడుకున్నారని, ఎంతో భద్రంగా భద్రపరుచుకున్నారని అన్నారు. ఇప్పుడు వాతావరణం సహకరిస్తుంది. ఎండ వస్తుంది. ఈ అవకాశాన్ని ప్రభుత్వం వినియోగించుకోవాలని సూచించారు. అధికారులు మొత్తం కొనుగోలు కేంద్రాల మీద దృష్టి పెట్టాలని కోరారు.నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని అక్కడి నుంచి తరలించి, గోదాముల్లో భద్రపరిచే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ గానీ, అధికారులు గానీ, క్షేత్రస్థాయిలో ఉన్న వారు గానీ అందరూ రంగంలోకి దిగి ధాన్యాన్ని తరలించాలని స్పష్టం చేశారు. 14, 15 తేదీల నుంచి మళ్ళీ మరో తుఫాను రాబోతుందని వార్తలు వస్తున్నాయని, అందుకే ఆలస్యం చేయకుండా వెంటనే ధాన్యాన్ని తరలించాలని రవి గౌడ్ పేర్కొన్నారు. ఎక్కువ మంది సిబ్బందిని పెట్టి అయినా, ఎక్కువ లారీలు పెట్టి అయినా, కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని తరలించి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైనే ఉందని అన్నారు. బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకుడిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నానని, ఈ సూచనను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొని వెంటనే క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని రవి గౌడ్ కోరారు.రైతు నష్టపోతే రాష్ట్రం నష్టపోయినట్టేనని, రైతును కాపాడుకోవడం అంటే రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవడమేనని అన్నారు.

డా. బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ జన్మదినోత్సవం సందర్భంగా రోగులకు అల్పాహార వితరణ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ : మాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డా. బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్‌జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, వారి సహాయకులకు అల్పాహారం పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ వీల్స్ అండ్ మీల్స్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డా. కేశవులు ముదిరాజ్ మాట్లాడుతూ మెరుగైన సమాజ నిర్మాణం కోసం సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ నిరంతరం కృషి చేస్తున్నాయని తెలిపారు. సమాచార హక్కు, ఓటరు చైతన్యంపై వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతున్నందున అర్హులైన పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం ఆసుపత్రిలో రోగులు, వారి సహాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి, అల్పాహారం పంపిణీ చేశారు.అంతకుముందు పానగల్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ మదన్మోహన్ రేపల, వైస్ గవర్నర్ సతీష్ కోడె, లయన్స్ క్లబ్ ఆఫ్ శక్తి న్యూ వాయిస్ మాజీ అధ్యక్షురాలు సరిత కోట, మాజీ జోనల్ చైర్మన్ ఝాన్సీ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ శ్రీకాంత్, జ్యోతి రెడ్డి, న్యాయవాదులు అక్కెనపల్లి మురళీధర్ రావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, లయన్స్ సభ్యులు మారం వెంకటరమణ రెడ్డి, మాధవి, నిర్మల, సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ సభ్యులు వాడపల్లి సాయి బాబా, మాదగోని బిక్షపతి గౌడ్, తాళ్ల నిరంజన్, కర్నాటి యాదగిరి, బోనగిరి సందీప్, సంతోష్, మేడి యాదయ్య, శ్రీ వాస్తవ్, స్నిగ్ధ, రాములు, ఆసుపత్రి సిబ్బంది, రోగుల సహాయకులు, సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

128 వరోజు కు చేరిన లయన్స్ క్లబ్ నిత్య 'అన్న దానం'



నారాయణపేట నవంబర్ 5: మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణ పేట ఆధ్వ ర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అన్నదానము కార్యక్రమ ములో భాగంగా శుక్రవారం నాటికి 128 వరోజు లకు చేరింది. అన్నదాన కార్యక్రమాన్ని లైన్స్ క్లబ్ రవికుమార్ గౌడ్ తన కూతురు ఉద్విత జన్మదినం సందర్భంగా స్పాన్సర్ చేశారు.అన్నదాన కార్యక్రమంసత్యనారాయణస్వామి చౌరస్తాలో నిర్వ హించారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లాడు తూ సమా జంలో అవసర మైన వారికి అండగా నిల వడం, సామా జిక బాధ్యత గా భావి స్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొన సాగిస్తున్నామని తెలి పారు.ఈ కార్యక్ మంలో యులయన్స్ సరిత బట్టాడ్ , శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, పుత్వాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మహిళలను ఎంతమందిని కోటీశ్వరులను చేశారో సిఎం సమాధానం చెప్పాలి లి గవినోళ్ల శ్రీనివాస్



నారాయణపేట నవంబర్ 6: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ పర్య టనలో భాగంగా రైతులు, మహిళలతో నిర్వహించ నున్న సమావేశంలో ప్రజ లకు ఇచ్చిన హామీల అమ లుపై స్పష్టమైన సమాధా నం చెప్పాలని తెలంగాణ రక్షణ సేన నారాయణపేట జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ముఖ్యం గా మహిళలను కోటీశ్వరు లుగా చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటివరకు ఎంతమంది మహిళలను కోటీశ్వరులుగా మార్చిందో ముఖ్యమంత్రి స్వయంగా వెల్లడించాలన్నారు.మహిళలకు ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలయ్యా యి? రైతులకు ప్రకటించిన పథకాలు ఎంతమందికి అందాయి? రైతుల ఆదా యం పెంచేందుకు ప్రభు త్వం తీసుకున్న చర్యలు ఏమిటి? మహిళా సంఘాల కు అందించిన ఆర్థిక సహా యం ఎంత? వంటి అంశా లపై ముఖ్యమంత్రి స్పష్ట మైన లెక్కలు ప్రజల ముం దు ఉంచాలని కోరారు. కేవలం సమావేశాలు నిర్వ హించి ప్రసంగాలు చేయడం కాకుండా, రైతులు, మహిళ ల సమస్యలను నేరుగా తెలుసుకొని, ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రజలకు సమాధానం చెప్పాలని గవినోళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: అంకమ్మల రాంరెడ్డి

హామీలు మరిచిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి

కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు



నారాయణపేట నవంబర్ 6: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ మరిచి పోయింది ఆపార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలని కేంద్ర ప్రభు త్వ అదనపు న్యాయవాది నందు నామాజీ ఒక ప్రకటనలో కోరారు.హామీల అమలు లో కాంగ్రెస్ ప్రభు త్వం విఫలం అయిందనీ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడిచిన ఎన్నికల సమయంలో ప్రజ లకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తి గా విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించి న ఆరు గ్యారంటీలను నేటి కీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు.కళ్యాణలక్ష్మి పథ కం ద్వారా తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి అమ లు చేయడం లేదని, అత్తా కోడళ్లకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, సామాజిక భద్రత పెన్షన్ల పెంపు, 24 గంటల నాణ్యమైన విద్యు త్ సరఫరా, నిరుద్యోగ భృతి,విద్యార్థినులకు స్కూటీలు, అంబేద్కర్ దళిత బంధు వంటి హామీ లను ఇప్పటికీ నెరవేర్చలే దని విమర్శించారు. జిల్లా కేంద్రంలో పూర్తిస్థాయి ప్రభు త్వ ఆసుపత్రి లేదని, ప్రజల కు అవసరమైన వైద్య సదుపాయాలు అందుబాటులో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయం సహా అనేక ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాలు లేకపోవ డం దురదృష్టకరమని, పేరు కే జిల్లా కేంద్రంగా ఉందని, కానీ అందుకు తగిన మౌలి క సదుపాయాలు కల్పించ డంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను తక్షణమే అమ లు చేయాలని, నారాయణ పేట జిల్లా అభివృద్ధికి అవ సరమైన నిధులు కేటాయిం చి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలనిడిమాండ్ చేశారు.కాగా రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెప్పాలని కోరారు.

కొలను హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గ్యార శ్రీనివాస్

టీపీసీసీ లేబర్ సెల్ వైస్ ప్రెసిడెంట్‌గా నియామకం.. గ్యార శ్రీనివాస్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన కొలన హనుమంత రెడ్డి



కుత్బుల్లాపూర్ నవంబర్ 6 (లోకల్ గైడ్ ప్రతినిధి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలను హన్మంత్ రెడ్డిని టీపీసీసీ లేబర్ సెల్ వైస్ ప్రెసిడెంట్ గ్యార శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. టీపీసీసీ లేబర్ సెల్ వైస్ ప్రెసిడెంట్‌గా నియమితులైన సందర్భంగా కొలను హన్మంత్ రెడ్డిని కలిసి తన నియామక విషయాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా కొలను హన్మంత్ రెడ్డి గ్యార శ్రీనివాస్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, నూతన బాధ్యతలు చేపట్టినందుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇరువురు నాయకులు పార్టీ కార్యక్రమాలు, కార్మికుల సమస్యలు, లేబర్ సెల్‌ను మరింత బలోపేతం చేయడం తదితర అంశాలపై చర్చించారు.కార్మికుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.గ్యార శ్రీనివాస్
టీపీసీసీ లేబర్ సెల్ వైస్ ప్రెసిడెంట్

ఓటు ప్రజా స్వామ్యానికి ప్రాణం వంటిది ,విధిగా ఓటు హక్కును నమోదు చేద్దాం.

అర్హత కలిగిన పట్టభద్రులు నేడే ఓటరుగా. నమోదు కాండీ..

గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుల శ్రీధర్ రెడ్డి..





లోకల్ గైడ్ న్యూస్ 06 కొందుర్గ్ : అర్హత కలిగిన పట్టభద్రులు ప్రతిఒక్కరు నేడే ఓటరుగా నమోదు చేసుకోవఅలాని కొందుర్గ్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహిస్తునారు కొందుర్గు మండల కేంద్రంలోనీ,,విశ్వ నాథ్ పూర్ గ్రామంలో ఎమ్మెల్సీ పట్ట బద్రుల ఎన్నికల కోసం అర్హత కలిగిన వారు నూతన ఓటర్ గా ప్రతి ఒక్కరూ విధిగా నమోదు చేసు కోవాలన్నారు ఈ సందర్భంగా కొందుర్గు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎలుగంటి శ్రీధర్ రెడ్డి అవగాహన ప్రచార కార్యక్రమంలో పాల్గొంటూ 2023 అక్టోబర్ 31 లోపల పట్ట బద్రులైన ప్రతి ఒక్కరు విధిగా ఓటరు నమోదు చేసుకోవాలి అని, పట్ట బద్రులైన అందరు తగిన పత్రాలు చదువు కున్న డిగ్రీ పట్టా జిరాక్స్, ఆధార్ జిరాక్స్, పాస్పోర్ట్ ఫోటో, ను మా పార్టీ పట్ట బద్రుల నమోదు ఇన్చార్జిలకు ఇచ్చినా కూడా మేమంతా దగ్గర ఉండి ఆన్లైన్లో నమోదు చేస్తామని, రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ప్రతిపక్ష బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటేనే శాసనమండలిలో ప్రశ్నించే గొంతుకగా అవుతారని, మార్పు కోసం అందరూ సహకరించి ఉత్సాహంగా నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలి అని ప్రచారం చేయడం చేస్తున్నారు..ఈ కార్యక్రమంలోపాల్గొన్న మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఎలుగంటి శ్రీధర్ రెడ్డి,కొందుర్గు గ్రామ కమిటి అధ్యక్షులు కోరుకొండ యాదగిరి, వార్డు సభ్యులు నవీన్,లింగం, గంట్ల రాజు,చెన్నయ్య,కృష్ణ,రాజు,గోపాల్, కృష్ణ, పుట్ట పాటి శ్రీనివాస్,స్ర. మురలీధర్ రెడ్డి రాజేందర్ రెడ్డి, సుందు నర్సింలు, వేముల హరీశ్వర్ రెడ్డి, నాయని రాఘవేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, కుమ్మరి వెంకటయ్య, ఎద్దు శేఖర్, సుందు రవి,రాజు,పి.సంతోష, ఈడిగిరాజు, భూపాల్ గౌడ్, పాల్గొన్నారు.....

డిజిటల్ గవర్నెన్స్‌పై జిల్లా స్థాయిలో సమగ్ర శిక్షణ.

జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి

మాడ్యూల్స్‌పై డీడీఓ లకు అవగాహన.. హాజరైన సుమారు 650 మంది అధికారులు, ఖజానా సిబ్బంది





ఖమ్మం, నవంబర్ -06: లోకల్ గైడ్: తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ గవర్నెన్స్ కార్యక్రమంలో భాగంగా, జిల్లా స్థాయిలో అధికారుల పాలనా సామర్థ్యాన్ని పెంచేందుకు జు-న=మీా, జు-ఘుఅన్ఱశీఅం, ఔాఖీఃూ మాడ్యూల్స్‌పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి హాజరై ప్రారంభించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు, ఆర్థిక శాఖ ద్వారా రాష్ట్ర స్థాయిలో సెక్రటరీలు, శాఖాధిపతులకు పూర్తయిన శిక్షణకు కొనసాగింపుగా ఈ క్యాస్కేడింగ్ శిక్షణను జిల్లాలోని డిడిఓలు, అధికారులకు అందించారు. జిల్లా ఖజానా కార్యాలయ డిప్యూటీ డైరెక్టర్ వై. శ్రీనివాస్ రెడ్డి, డిస్ట్రిక్ట్ పీఏఓ కె. రామ్ లు డీడీఓ లకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణకు దాదాపు 650 మంది అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి మాట్లాడుతూ, ఉద్యోగి నియామకం మొదలుకొని పదవీ విరమణ వరకు అపాయింట్మెంట్, ప్రమోషన్, లీవ్స్, బదిలీలు వంటి అన్ని రకాల సర్వీస్ వివరాలు ఇకపై పూర్తి స్థాయిలో ఆన్‌లైన్‌లోనే జరుగుతాయన్నారు. ప్రభుత్వ వ్యయాలకు సంబంధించిన అనుమతులు, బిల్లుల మంజూరు అంతా డిజిటల్ విధానంలో పారదర్శకంగా సాగుతుందని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి పనుల అంచనాలు, సాంకేతిక మంజూరు, కాంట్రాక్ట్ ఒప్పందాలు, పని పూర్తయ్యే ప్రక్రియ వరకు అంతా ఆన్‌లైన్‌లో పర్యవేక్షించబడుతుందని తెలిపారు. శిక్షణలో ఇచ్చిన మూడు డిజిటల్ మాడ్యూల్స్ అమలుతో ప్రభుత్వ పాలనలో పారదర్శకత పెరుగుతుందని, ఫైళ్ల జాప్యం తగ్గి ఉద్యోగులకు, ప్రజలకు వేగవంతమైన సేవలు అందుతాయని జిల్లా రెవెన్యూ అధికారి తెలిపారు. జిల్లాలోని అన్ని కార్యాలయాల అధికారులు ఈ డిజిటల్ విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైరా ఏటీఓ ప్రసన్నకుమార్, ఎస్టివోలు మోదుగు వేలాద్రి, నాగేంద్ర కుమారి, మధిర వెంకటేశ్వర్లు, సునీల్, విజయ సారధి, పీఏఓ సూపరింటెండెంట్ రాధికా రెడ్డిలతో పాటు జిల్లా ఖజానా కార్యాలయ సిబ్బంది, వివిధ సబ్ ట్రెజరీల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోసం హైదరాబాద్ ఎదురుచూపులు!

ప్రత్యేకాధికారుల పాలన ఎన్నాళ్లు? ప్రజల ఓటు హక్కుకు ఇకనైనా స్పష్టమైన కాలపట్టిక ఇవ్వాలి

సంపాదకీయం । వనం రామకృష్ణ



హైదరాబాద్ నగరం మారుతోంది. నగర రూపురేఖలు మారుతున్నాయి. శివారు ప్రాంతాలు మహానగరంలో కలుస్తున్నాయి. రహదారులు పెరుగుతున్నాయి.. ట్రాఫిక్ పెరుగుతోంది.. జనాభా విస్తరిస్తోంది.. నీటి అవసరాలు, పారిశుద్ధ్య సమస్యలు, చెత్త నిర్వహణ, డ్రైనేజీ, చెరువుల పరిరక్షణ, ఆక్రమణలు, వరద ముప్పు.. ఇలా నగర సమస్యలు రోజురోజుకూ కొత్త సవాళ్లను విసురుతున్నాయి. కానీ ఈ విస్తారమైన నగరానికి ప్రజలు ఎన్నుకున్న స్థానిక పాలకవర్గం మాత్రం లేదు. ఇదే ఇప్పుడు హైదరాబాద్ ప్రజల ముందున్న అసలు ప్రశ్న-- - ఎన్నికలు ఎప్పుడు?జీహెచ్ఎంసీ పాత పాలకమండలి పదవీకాలం 2026 ఫిబ్రవరి 10తో ముగిసింది. ఆ తర్వాత ప్రత్యేకాధికారుల పాలన అమల్లోకి వచ్చింది. అదే సమయంలో పాత జీహెచ్ఎంసీని పునర్వ్యవస్థీకరించి గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరిగా మూడు పురపాలక సంస్థలను ఏర్పాటు చేశారు. కొత్త నిర్మాణంలో వరుసగా 150, 76, 74 వార్డులు ఉండేలా వ్యవస్థను రూపొందించారు.వికేంద్రీకరణ పేరుతో ఈ మార్పు తీసుకొచ్చారు. పరిపాలన ప్రజలకు మరింత చేరువ కావాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. అది ఆచరణలో ఎంతవరకు ఫలిస్తుందో కాలమే చెబుతుంది. కానీ ఒక విషయం మాత్రం స్పష్టం--- కొత్త వ్యవస్థ ఏర్పడిన తర్వాత ప్రజల చేత ఎన్నుకోబడే కొత్త పాలకవర్గం ఎప్పుడు వస్తుందన్నది ఇక దాచిపెట్టే విషయం కాదు.

మార్పులు జరిగాయి.. మరి ఎన్నికలు ఎందుకు ఆలస్యం?

నగర పాలనా పునర్వ్యవస్థీకరణ పెద్ద ప్రక్రియ. వార్డుల సరిహద్దులు, రిజర్వేషన్లు, పరిపాలనా విభజన, ఆస్తులు-అప్పుల పంపిణీ, ఎన్నికల ప్రక్రియ.. ఎన్నో అంశాలు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇవన్నీ సక్రమంగా జరగాల్సిందే.అయితే ప్రక్రియకు సమయం పట్టడం ఒక కారణం కావచ్చు.. అంతులేని అనిశ్చితి మాత్రం సమాధానం కాదు.ప్రభుత్వం ఏ దశలో ఉందో ప్రజలకు చెప్పాలి. ఏ ప్రక్రియ పూర్తయిందో, ఇంకా ఏది మిగిలిందో వెల్లడించాలి. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించాలన్నదానిపై స్పష్టమైన కాలపట్టిక ఇవ్వాలి.

ఎన్నికల తేదీ ప్రకటించకపోయినా.. ఎన్నికల ప్రక్రియకు గడువు ప్రకటించవచ్చు కదా?

అదే ప్రజలు అడుగుతున్న ప్రశ్న. స్థానిక ప్రజాస్వామ్యం ఎందుకు ముఖ్యం? రోడ్డు గుంత పడితే ఎమ్మెల్యేను ప్రజలు వెతకరు. చెత్త పేరుకుపోతే ఎంపీని ఆశ్రయించరు. డ్రైనేజీ పొంగితే అసెంబ్లీకి వెళ్లరు. వీధిలైట్ వెలగకపోతే పార్లమెంట్ తలుపు తట్టరు.ప్రజల రోజువారీ సమస్యలకు తొలి బాధ్యత స్థానిక సంస్థలదే. ఒక కాలనీలో రహదారి సమస్య ఉన్నా.. ఒక బస్తీలో మంచినీటి సమస్య ఉన్నా.. చెత్త సక్రమంగా తొలగించకపోయినా.. నాలా మూసుకుపోయినా.. ప్రజలకు తమ సమస్యను నేరుగా చెప్పుకునే, నిలదీయగలిగే ఎన్నికైన ప్రతినిధి ఉండటం స్థానిక ప్రజాస్వామ్యానికి ప్రాణం. అధికారులు పాలన నిర్వహించగలరు. కానీ ప్రజల తరఫున ప్రశ్నించగలిగేది ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధే. ఇదే ప్రత్యేకాధికారుల పాలనకూ, ఎన్నికైన స్థానిక పాలనకూ ఉన్న ప్రధాన తేడా. రాజ్యాంగం చెప్పిన గడువు సంగతేంటి? పురపాలక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడం ప్రభుత్వాల రాజకీయ సౌలభ్యానికి సంబంధించిన అంశం కాదు. భారత రాజ్యాంగంలోని 74వ సవరణ ద్వారా స్థానిక సంస్థలకు రాజ్యాంగబద్ధమైన స్థానం కల్పించారు. పురపాలక సంస్థల పదవీకాలం ఐదేళ్లు. ఒక సంస్థ ముందుగానే రద్దయితే, సాధారణంగా ఆరు నెలల్లోగా ఎన్నికలు నిర్వహించాల్సిన రాజ్యాంగ వ్యవస్థ ఉంది. అందువల్ల ఎన్నికలు నిర్వహించడం ఒక రాజకీయ వాగ్దానం కాదు. అది రాజ్యాంగబద్ధమైన బాధ్యత. ప్రక్రియలో న్యాయపరమైన లేదా పరిపాలనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత. ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవడం రాష్ట్ర ఎన్నికల సంఘం బాధ్యత.ఈ రెండు వ్యవస్థలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు స్పష్టమైన సమాచారం ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైంది.రిజర్వేషన్లూ ఖరారయ్యాయి.. మరి తదుపరి అడుగు?2026 జనవరిలో 300 డివిజన్లకు రిజర్వేషన్లు ఖరారయ్యాయని నివేదికలు వెలువడ్డాయి. అప్పటి పాత విస్తృత +నవీజ నిర్మాణంలో 300 డివిజన్లకు ఎస్సీలకు 23, ఎస్టీలకు 5, బీసీలకు 122, సాధారణ మహిళలకు 76 స్థానాలు, 74 సాధారణ స్థానాలుగా రిజర్వేషన్లు ప్రకటించినట్లు వార్తలు వచ్చాయి.అయితే ఫిబ్రవరిలోనే నగర పాలనా నిర్మాణం మళ్లీ మూడు కార్పొరేషన్లుగా పునర్వ్యవస్థీకరించబడింది. అందువల్ల ఎన్నికల ప్రక్రియ కూడా కొత్త పరిపాలనా నిర్మాణానికి అనుగుణంగా ముందుకు సాగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక్కడే ప్రభుత్వం ప్రజలకు పూర్తి వివరాలు చెప్పాలి. ఏ రిజర్వేషన్లు ప్రస్తుతం అమల్లో ఉన్నాయి? ఏ డివిజన్ల సరిహద్దులు ఖరారయ్యాయి? ఎన్నికల నోటిఫికేషన్‌కు ఇంకా ఏ చర్యలు మిగిలాయి? ఎన్నికల షెడ్యూల్ ఎప్పటికి? ప్రజలకు ఈ నాలుగు ప్రశ్నలకు సమాధాం కావాలి. ప్రత్యేకాధికారి పాలన శాశ్వత పరిష్కారం కాదు ప్రత్యేకాధికారిని నియమించడం పరిపాలనా అవసరంగా ఉండొచ్చు. పునర్వ్యవస్థీకరణ సమయంలో అధికారుల ఆధ్వర్యంలో వ్యవస్థను నడపాల్సి రావచ్చు. కానీ అది తాత్కాలిక వ్యవస్థగానే ఉండాలి. ప్రజలు ఎన్నుకునే వ్యవస్థకు ప్రత్యామ్నాయం కాదు. హైదరాబాద్ వంటి 1.3 కోట్లకు పైగా జనాభా ఉన్న మహానగర ప్రాంతంలో పాలనను కేవలం అధికార యంత్రాంగం ద్వారా నడపడం కంటే ప్రజల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం చెప్పిన వికేంద్రీకరణ లక్ష్యం నిజంగా నెరవేరాలంటే వాటికి ప్రజల నుంచి ఎన్నికైన పాలక మండళ్లు కూడా రావాలి. వికేంద్రీకరణ అంటే కార్యాలయాలు మూడు చేయడం మాత్రమే కాదు.. ప్రజల ప్రతినిధిత్వాన్ని మూడు రెట్లు బలోపేతం చేయడం కూడా. గ్లోబల్ సిటీకి ప్రజాస్వామ్య పునాది కావాలి హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాలు పెద్దవి. ఫ్యూచర్ సిటీ, మెట్రో విస్తరణ, రహదారులు, ఫ్లైఓవర్లు, పెట్టుబడులు, మౌలిక వసతులు.. ఇవన్నీ అవసరమే. కానీ నగర అభివృద్ధి అంటే కేవలం కాంక్రీట్ నిర్మాణాలు కాదు. బలమైన స్థానిక ప్రజాస్వామ్యం కూ డా మౌలిక వసతులలో భాగమే. ఆకాశహర్మ్యాలు పెరిగినా ప్రజల సమస్యలు పరిష్కరించకపోతే నగరం ప్రపంచ స్థాయి నగరంగా మారదు. అంతర్జాతీయ ప్రమాణాల రహదారులతో పాటు స్థానిక స్థాయిలో జవాబుదారీతనం ఉండాలి. భారీ పెట్టుబడులతో పాటు ప్రజల ఓటుకు విలువ ఉండాలి.ప్రజలు అడిగేది అధికారం కాదు.. తమ హక్కు ఎన్నికలు ఎవరు గెలుస్తారు? ఏ పార్టీ అధికారంలోకి వస్తుంది? ఎవరు మేయర్ అవుతారు? ఇవి రాజకీయ పార్టీల ప్రశ్నలు. కానీ సామాన్య హైదరాబాద్ వాసి ప్రశ్న వేరుగా ఉంది. నా ప్రాంతానికి నా ప్రతినిధి ఎప్పుడు వస్తాడు? నా సమస్యను ఎవరిని అడగాలి? నా ఓటుతో నా నగర పాలనను ఎప్పుడు నిర్ణయించగలను? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సింది ప్రభుత్వమే.ఎన్నికలను నిర్వహించడం వల్ల ఎవరికైనా రాజకీయ లాభం ఉండొచ్చు. నష్టం ఉండొచ్చు. కానీ ప్రజాస్వామ్యానికి మాత్రం లాభమే. ఇక 'త్వరలో' అనే మాట వద్దు ఎన్నికలు ఎప్పుడు అని అడిగితే "త్వరలో నిర్వహిస్తాం" అనే సమాధానం సరిపోదు. ప్రజాస్వామ్యంలో తేదీకి విలువ ఉంది. ఎన్నికల ప్రక్రియకు కాలపట్టికకు విలువ ఉంది. ప్రజలకు సమాచార హక్కుకు విలువ ఉంది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పష్టమైన రోడ్‌మ్యాప్ ఇవ్వాలి. పునర్వ్యవస్థీకరణ పూర్తయిందా? డివిజన్ల సరిహద్దులు ఖరారయ్యాయా? రిజర్వేషన్ల ప్రక్రియ ఏ దశలో ఉంది? రాష్ట్ర ఎన్నికల సంఘానికి అవసరమైన సమాచారం అందిందా? ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పటికి వస్తుంది? ఇవన్నీ ప్రజల కు తెలియాలి. ఆలస్యం ఎక్కువైతే అనుమానాలే ఎక్కువ ఎన్నికలు ఆలస్యమవుతున్న కొద్దీ రాజకీయ పార్టీల అనుమానాలు పెరుగుతాయి. ప్రజల్లో అసంతృప్తి పెరుగుతుంది. పరిపాలనా వ్యవస్థపై ప్రశ్నలు వస్తాయి. అందుకే ఎన్నికల తేదీని ప్రకటించడమే కాకుండా ఎందుకు ఆలస్యమైందో కూడా ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలి. న్యాయపరమైన అడ్డంకులు ఉంటే వాటి వివరాలు వెల్లడించాలి. పరిపాలనా పునర్వ్యవస్థీకరణ కారణమైతే దానికి గడువు పెట్టాలి. ఎన్నికల సంఘం సిద్ధంగా లేకపోతే అవసరమైన సహకారం అందించాలి. ప్రజలకు తెలియకుండా ప్రక్రియ సాగడం కంటే.. ప్రజల ముందే ప్రక్రియను వివరించడం ప్రజాస్వామ్యానికి మంచిది. ఇప్పుడు కావాల్సింది ఒక స్పష్టమైన నిర్ణయం హైదరాబాద్ సమస్యలు ఎన్నికల కోసం ఆగలేదు. ట్రాఫిక్ ఆగలేదు. చెత్త ఆగలేదు. డ్రైనేజీ సమస్యలు ఆగలేదు. నీటి అవసరం ఆగలేదు. నాలాల సమస్య ఆగలేదు. నగర విస్తరణ ఆగలేదు. అయితే ప్రజాస్వామ్య ప్రక్రియ ఎందుకు ఆగాలి? పరిపాలన కొనసాగాలి. అభివృద్ధి కొ నసాగాలి. అదే సమయంలో ప్రజల ప్రతినిధిత్వం కూడా కొనసాగాలి. ప్రత్యేకాధికారుల పాలన అవసరమైన తాత్కాలిక దశ అయితే.. దానికి ముగింపు తేదీ కూడా ఉండాలి. హైదరాబాద్ ప్రజలు ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఇక ప్రభుత్వం కూడా సిద్ధమా? జీహెచ్ఎంసీ పునర్వ్యవస్థీకరణ పూర్తయింది.కొత్త కార్పొరేషన్ల రూపురేఖలు వచ్చాయి. ప్రజల సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఇప్పుడు మిగిలింది ఒక్కటే--- ఎన్నికల ప్రక్రియకు స్పష్టమైన కాలపట్టిక. ప్రజాస్వామ్యానికి గడువు పెట్టలేం. ప్రత్యేకాధికారుల పాలన శాశ్వతం కాదు. ప్రజల ఓటు హక్కు వాయిదా పడకూడదు. హైదరాబాద్ ప్రజలకు వారి ప్రతినిధులను ఎన్నుకునే హక్కును ఇకనైనా తిరిగి ఇవ్వాలి. ఎన్నికలు ఎప్పుడు?హైదరాబాద్ ప్రజలకు ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలి. వనం రామకృష్ణ,
9440724576
మేడ్చల్ జిల్లా లోకల్ గైడ్ ప్రతినిధి.


కొమురవెల్లి మల్లన్న స్వామికి కుమార్తె వివాహ ఆహ్వాన పత్రిక సమర్పించిన రామకృష్ణ దంపతులు



కుత్బుల్లాపూర్ నవంబర్ 6 (లోకల్ గైడ్ (ప్రతినిధి) : తమ కుమార్తె వివాహ మహోత్సవానికి సంబంధించిన తొలి ఆహ్వాన పత్రికను రామకృష్ణ దంపతులు కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి (మల్లన్న స్వామి) వారికి సమర్పించారు. ఈ సందర్భంగా స్వామివారి సన్నిధిలో ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించి, వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు.అనంతరం రామకృష్ణ దంపతులు మాట్లాడుతూ.. తమ కుటుంబంపై కొమురవెల్లి మల్లన్న స్వామివారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని, తమ కుమార్తె వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. తమ బిడ్డలపై స్వామివారి ఆశీస్సులు, దీవెనలు ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.మల్లన్న స్వామివారి ఆశీస్సులతో వివాహ వేడుక ఎలాంటి ఆటంకాలు లేకుండా ఆనందోత్సాహాల మధ్య జరగాలని కోరుకున్నారు.

ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కుమార్తె నిశ్చితార్థానికి కారేపల్లి నేతల శుభాకాంక్షలు

నిశ్చితార్థ వేడుకకు హాజరైన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు, సర్పంచ్ టోనీతో పాటు నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు



కారేపల్లి, నవంబర్ 6 (లోకల్ గైడ్ న్యూస్): వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కుమార్తె డాక్టర్ గాయత్రి, రామ్ నాయక్‌ల నిశ్చితార్థ వేడుక హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ జూబ్లీ కన్వెన్షన్ హాల్‌లో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆత్మీయుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు కారేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు, కారేపల్లి గ్రామ సర్పంచ్ మేదరి వీరప్రతాప్ (టోనీ), షఫీ, తజుద్దీన్‌తో పాటు పలువురు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరై ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాబోయే వధూవరులు డాక్టర్ గాయత్రి, రామ్ నాయక్‌లను అభినందించి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన జీవిత ప్రయాణం సుఖసంతోషాలతో సాగాలని మనస్ఫూర్తిగా ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కారేపల్లి మండల నాయకులు, కార్యకర్తలు తమ కుటుంబ శుభకార్యానికి విచ్చేసి కాబోయే వధూవరులను ఆశీర్వదించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తన కుటుంబ వేడుకకు సమయం కేటాయించి హాజరై శుభాకాంక్షలు తెలిపిన కారేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు, సర్పంచ్ మేదరి వీరప్రతాప్ (టోనీ)తో పాటు మండల నాయకులు, కార్యకర్తలందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ వేడుక ఆత్మీయులు, నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది.

అక్రమ కో-లివింగ్, పీజీ హాస్టళ్లపై పోలీసుల నిఘా పెంచాలి


అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారుతున్న హాస్టళ్లు

సైబరాబాద్ సీపీకి మదర్ సేవా సమితి చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి ఫిర్యాదు



సైబరాబాద్, నవంబర్ 06 (లోకల్ గైడ్ (ప్రతినిధి బి ఎన్ చంద్ర): శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో అక్రమంగా నిర్వహిస్తున్న కో-లివింగ్, పీజీ హాస్టళ్లపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని మదర్ సేవా సమితి సోషల్ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్ కు వినతిపత్రం సమర్పించారు. మాదాపూర్, కొండాపూర్, శ్రీరామ్ నగర్, రాజరాజేశ్వరి నగర్, రాఘవేంద్ర కాలనీ, గచ్చిబౌలి, అంజయ్యనగర్, సిద్దిక్ నగర్, నానక్‌రామ్‌గూడ, ఖాజాగూడ, గౌలిదొడ్డి, గోపన్‌పల్లి, మియాపూర్, హాఫీజ్‌పేట్, మార్తాండ్ నగర్, సుభాష్ చంద్రబోస్ నగర్ తదితర ప్రాంతాల్లో కొన్ని కో-లివింగ్, పీజీ హాస్టళ్లలో నిబంధనలకు విరుద్ధంగా గదులు కేటాయిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఒకే గదిలో యువతీ యువకులకు వసతి కల్పిస్తూ కొన్ని హాస్టళ్లు అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రాలుగా మారుతున్నాయని ఆరోపించారు. సెలవులు, పార్టీల పేరుతో రాత్రి వేళల్లో మద్యం, గంజాయి, డ్రగ్స్ వినియోగం, పెద్ద శబ్దాలతో డీజే కార్యక్రమాలు నిర్వహించడం వల్ల చుట్టుపక్కల నివసించే కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. అలాగే 100 నుంచి 300 గజాల స్థలాల్లో అనుమతులకు విరుద్ధంగా ఐదు, ఆరు అంతస్తుల భవనాలు నిర్మించి హాస్టళ్లుగా వినియోగిస్తున్నారని, పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో వాహనదారులకు ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. రోడ్లపై ట్రాన్స్‌ఫార్మర్లు, జనరేటర్లు ఏర్పాటు చేయడం, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాలు వెళ్లేందుకు తగిన రహదారి సౌకర్యం లేకపోవడం ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ కొందరు సిబ్బంది హాస్టల్ నిర్వాహకుల నుంచి నెలవారీ మామూళ్లు తీసుకుంటూ చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఈ ఆరోపణలపై కూడా విచారణ జరిపించాలని కోరారు. కాలనీల్లో పోలీసులు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న హాస్టళ్లపై తనిఖీలు చేపట్టి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలని బద్దం కొండల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

నరకాసుర వధ ఏర్పాట్లను పర్యవేక్షించిన డిసిపి



వరంగల్ జిల్లా ప్రతినిధి, నవంబర్06(లోకల్ గైడ్ న్యూస్) : వరంగల్ కరీమాబాదు ఉర్సు గుట్టలో ఏర్పాటు చేసే నరకాసుర వధ కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించిన వరంగల్ డిసిపి ధార కవిత. నరకాసుర వధ ఏర్పాట్లపై స్థానిక పోలీసు అధికారులకు డిసిపి ధార కవిత పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పాల్గొనేవారికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని డిసిపి ధార కవిత తెలిపారు.నరకాసుర వధ కార్యక్రమానికి వస్తున్న ప్రజలు సమయపాలన పాటించాలని ప్రజలను కోరిన డిసిపి ధార కవిత.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపుర్తి రెండెళ్లి

బండి... కరీంనగర్ మహా పాదయాత్ర కు నేనే వస్తా

చట్ పూజ తరువాత కరీంనగర్ వస్తా

కరీంనగర్ శ్రేణుల జోష్ చూడాలని ఉంది

కేంద్ర మంత్రి బండి సంజయ్ తో నితిన్ నబీ

రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై చర్చ



కరీంనగర్ నవంబర్ 6 లోకల్ గైడ్ ప్రతినిధి,: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం న్యూఢిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాజ్యాంగబద్ద సంస్థలపై కాంగ్రెస్, ఇండీ కూటమి చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొడుతూ సర్ విషయంలో వాస్తవాలను ప్రజల ముందుంచేందుకు కరీంనగర్ లో చేపడుతున్న 'మహా పాదయాత్ర'కు తానే స్వయంగా వస్తానని ఈ సందర్భంగా బండి సంజయ్ కు నితిన్ నబీ చెప్పారు. వాస్తవానికి ఈనెల 5న కరీంనగర్ రావాల్సి ఉన్నప్పటికీ, ఇతర కార్యక్రమాల్లో బిజీగా ఉన్నందున రాలేకపోయానన్నారు. ఈసారి 'చట్ పూజ' అనంతరం తప్పకుండా కరీంనగర్ వచ్చి మహా పాదయాత్రలో పాల్గొంటానని చెప్పారు. కరీంనగర్ లో కాషాయ శ్రేణుల జోష్ ను చూస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణలో పార్టీ బలోపేతం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపైనా నితిన్ నబిన్ బండి సంజయ్ తో చర్చించారు.

ప్రతి ఇంటికి తాగునీరు ప్రతి వార్డుకు అభివృద్ధి.

చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్





లోకల్ గైడ్ నవంబర్ 06 : మహబూబాబాద్ జిల్లా 31వ వార్డులో నూతన మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ మహబూబాబాద్ పట్టణంలోని ప్రతి వార్డులో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా 31వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మి షన్ భగీరథ పైప్‌లైన్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మహబూబాబాద్ పట్టణ ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యం కల్పించేందుకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ గారు ప్రత్యేక చొరవ తీసుకుంటూ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే గారి ప్రత్యేక చొరవతో పట్టణంలోని అన్ని వార్డుల్లో మిషన్ భగీరథ పనులను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించే దిశగా ముందుకు సాగుతోందని అన్నారు. పట్టణంలోని ఏ ఒక్క వార్డు కూడా అభివృద్ధికి దూరం కాకుండా అన్ని ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పైప్‌లైన్ పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ప్రతి ఇంటికి తాగునీరు ప్రతి వార్డుకు అభివృద్ధి.ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ పుచ్చకాయల సరిత కృష్ణ, డిఇ ఉపేందర్ ఏఇ కుమార్ మున్సిపల్ సిబ్బంది మిషన్ భగీరథ సిబ్బంది, వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు నీటి సంరక్షణకు ప్రాధాన్యత

-భూగర్భ జలాల పరిరక్షణ, ఎస్టీపీ శుద్ధి చేసిన నీటి పునర్వినియోగంపై

-సదస్సులో చర్చించిన సీఎంసీ ప్రతినిధులు





సైబరాబాద్, నవంబర్ 06 (లోకల్ గైడ్ ప్రతినిధి బి ఎన్ చంద్ర): ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో తలెత్తే నీటి కొరతను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని, భూగర్భ జలాలను పరిరక్షించాలని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) ప్రతినిధులు పేర్కొన్నారు. క్రీడల్ హైదరాబాద్, నరేడ్కో తెలంగాణ సంస్థలు హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ ఎండబ్ల్యుఎస్ ఎస్ బి) సహకారంతో నిర్వహించిన ఎల్‌నినో కాంటింజెన్సీ అండ్ వాటర్ కన్జర్వేషన్ వర్క్‌షాప్‌లో సీఎంసీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సదస్సులో ఎల్‌నినో వాతావరణ పరిస్థితుల వల్ల నీటి వనరులపై పడే ప్రభావం, భవిష్యత్తులో ఎదురయ్యే నీటి కొరతను నివారించేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై చర్చించారు. ముఖ్యంగా భూగర్భ జలాల పరిరక్షణతో పాటు మురుగునీటి శుద్ధి కేంద్రాల (ఎస్టీపీ) ద్వారా శుద్ధి చేసిన నీటిని తిరిగి వినియోగించుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఎత్తైన నివాస, వాణిజ్య భవనాలు, నిర్మాణ ప్రాజెక్టులలో తాగునీరు అవసరం లేని పనులకు ఎస్టీపీలలో శుద్ధి చేసిన నీటిని వినియోగించాలని సూచించారు. దీనివల్ల మంచి నీరు, భూగర్భ జలాలపై ఆధారపడటం తగ్గడంతో పాటు విలువైన నీటి వనరులను భవిష్యత్తు అవసరాల కోసం కాపాడుకోవచ్చని అభిప్రాయపడ్డారు. నీటి వనరుల సమర్థ నిర్వహణ, నీటి పొదుపు చర్యల అమలుకు మున్సిపల్ అధికారులు, నీటి సరఫరా సంస్థలు, రియల్ ఎస్టేట్ డెవలపర్లు, ఇతర భాగస్వామ్య సంస్థలు సమన్వయంతో పనిచేయాలని సదస్సులో పాల్గొన్నవారు సూచించారు. స్థిరమైన పట్టణ అభివృద్ధి, దీర్ఘకాలిక నీటి భద్రత కోసం బాధ్యతా యుతమైన నీటి వినియోగం, భూగర్భ జలాల సంరక్షణ, శుద్ధి చేసిన మురుగునీటి గరిష్ఠ పునర్వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని సీఎంసీ పునరుద్ఘాటించింది.

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడువు లోగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

బేతుపల్లి చెరువులో చిక్కుకున్నవారిని రాత్రింబవళ్లు శ్రమించి రక్షించిన ఖమ్మం జిల్లా కలెక్టర్‌ను అభినందించిన సీఎస్ సంజయ్ జాజు

వేసవి కాలం ముగిసే వరకు త్రాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత

విద్యా శాఖ పని తీరు, ఇందిరమ్మ ఇండ్లు , త్రాగు నీటి సరఫరా తదితర అంశాలపై సీఎస్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం, నవంబర్- 06: లోకల్ గైడ్: ప్రభుత్వం నిర్దేశించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి శ్రీజ తో కలిసి ఐడీఓసీ నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. త్రాగునీటి సరఫరా, పీఎంశ్రీ పాఠశాలలు, సమగ్ర శిక్షా అభియాన్ నిధుల వినియోగం, ఇందిరమ్మ ఇళ్లు, వీబీ గ్రామీణ ఉపాధి హామీ పథకం, తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో ప్రైవేట్ బోర్‌వెల్స్ ను వినియోగించుకోవడం, ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడం, కొత్త బోర్లను ఏర్పాటు చేయడం వంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ పనులను నవంబర్ 15వ తేదీలోగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లా స్థాయిలో డీపీఓ, మిషన్ భగీరథ ఈఈ, పబ్లిక్ హెల్త్ అధికారులు తదితరులతో వారం వారీగా సమీక్ష కమిటీని ఏర్పాటు చేయాలని, మండల స్థాయి కమిటీలను నవంబర్ నెలాఖరులోగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చేతి పంపులు, బోరు పంపులు, బావుల మరమ్మతులను నవంబర్ 15వ తేదీలోగా పూర్తి చేయాలని, నవంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి త్రాగునీటికి సంబంధించిన సమస్యలన్నింటిని పరిష్కరించాలన్నారు. మిషన్ భగీరథ వాల్వుల ద్వారా నీటి వృథాను అరికట్టడంతో పాటు అక్రమ నీటి కనెక్షన్లను నివారించాలని సూచించారు. పీఎం శ్రీ, సమగ్ర శిక్షా అభియాన్ నిధుల వినియోగం: పీఎం శ్రీ పాఠశాలలకు కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించు కోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో తరగతి గదులు, మరుగుదొడ్లు, మరమ్మతులు తదితర మౌళిక వసతుల పనులను ప్రాధాన్యతతో చేపట్టాలన్నారు. సమగ్ర శిక్షా అభియాన్ 2026--27 సంవత్సరానికి సంబంధించిన నిధులను కూడా పూర్తిగా వినియోగించుకునేలా కార్యాచరణ రూపొందించాలని, ఈ నిధుల వినియోగంపై ముఖ్యమంత్రి ప్రతి వది రోజులకు ఒకసారి సమీక్షిస్తున్నందున, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలన్నింటి పురోగతిని సీఎం డ్యాష్‌బోర్డులో నమోదు చేయాలని, నిధుల వినియోగంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదన్నారు. పాఠశాలలను అధికారులు తరచూ సందర్శించి విద్యార్థుల హాజరు, అభ్యసన సామర్థ్యాలు, మధ్యాహ్న భోజనం, అల్పాహారం నాణ్యతను పరిశీలించాలన్నారు.

వీబీజీ రామ్ జీ గ్రామీణ ఉపాధి హామీ పథకం:

వీబీజీ రామ్ జీ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మార్చి నెలాఖరు నాటికి నిర్దేశించిన పనిదినాల లక్ష్యాన్ని సాధించేలా చర్యలు చేపట్టాలనీ, గ్రామాల్లో అవసరమైన పనులను గుర్తించి నాణ్యతతో చేపట్టడంతో పాటు కూలీలకు నిరంతరం ఉపాధి కల్పించాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. బేతుపల్లి చెరువులో చిక్కుకున్నవారిని కాపాడిన జిల్లా యంత్రాంగం పనితీరును అభినందించిన సీఎస్: బేతుపల్లి చెరువులో చిక్కుకున్నవారిని రాత్రింబవళ్లు శ్రమించి, అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేస్తూ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సురక్షితంగా రక్షించడంపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ప్రత్యేకంగా అభినందించారు. అత్యవసర, ఆందోళనకర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఖమ్మం జిల్లా కలెక్టర్ చూపిన చొరవ, నాయకత్వం అందరికీ ఆదర్శమని సీఎస్ ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర సిఎస్ కు వివరిస్తూ ఖమ్మం--దేవరపల్లి జాతీయ రహదారి భూసేకరణకు సంబంధించి 98 శాతం అవార్డులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ తెలిపారు. మిగిలిన రూ.3 కోట్ల విలువైన అవార్డులకు సంబంధించి టోకెన్లు జనరేట్ అయ్యాయని, చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేసి నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎస్ సూచనల మేరకు ప్రతి అంశంపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారుజిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో వేగం, పారదర్శకత, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ప్రతి శాఖకు నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, పెండింగ్ పనులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించాలని, ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పూర్తి స్థాయిలో అందేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్డీవో కె. శ్రీరామ్, డిపిఓ వినోద్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, జిల్లాలోని మునిసిపాలిటీ ల కమిషనర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప సొసైటీ భూ దందాలపై కవిత తీవ్ర హెచ్చరిక

నెల రోజుల్లో అక్రమ నిర్మాణాలు, భూకబ్జాలపై చర్యలు తీసుకోవాలి..కవిత అల్టిమేటం


సీఎం నివాసానికి సమీపంలోనే ఇంతటి అక్రమాలా?



హైదరాబాద్, నవంబర్ 06 (లోకల్ గైడ్ ప్రతినిధి బి ఎన్ చంద్ర): హైదరాబాద్ ఐటీ హబ్ నడిబొడ్డున ఉన్న ఖానామేట్ అయ్యప్ప సొసైటీలో గురుకుల ట్రస్టుకు చెందిన భూముల ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై కవిత తీవ్రస్థాయిలో స్పందించారు. ప్రభుత్వానికి నెల రోజుల గడువు విధిస్తూ, ఈ ప్రాంతంలో జరుగుతున్న భూ దందాలు, అక్రమ నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ముఖ్యమంత్రి నివాసానికి సమీపంలోనే ఇంత పెద్దఎత్తున అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా ప్రభుత్వం, సంబంధిత మున్సిపల్ అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. వినోబా భావే ఆధ్వర్యంలో సాగిన భూదాన్ ఉద్యమం ద్వారా తెలంగాణ ప్రజలకు విద్యను అందించాలనే ఉద్దేశంతో గురుకుల ట్రస్టుకు సుమారు 140 నుంచి 150 ఎకరాల భూములు కేటాయించినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఈ భూముల అన్యాక్రాంతంపై పెద్దఎత్తున ఆందోళనలు జరిగిన విషయాన్ని గుర్తుచేశారు. అయినప్పటికీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాంతంలో సుమారు 500 నుంచి 700 వరకు అక్రమ భవనాలు నిర్మించినట్లు ఆరోపించారు. ప్రస్తుతం కూడా దాదాపు 80 బంగళాలు, భవనాల నిర్మాణాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. "నిబంధనలు బేఖాతరు.. ప్రజల ప్రాణాలతో చెలగాటం!" అయ్యప్ప సొసైటీలో భూముల క్రయవిక్రయాలు చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్లకు బదులుగా నోటరీ పత్రాల ఆధారంగా జరుగుతున్నాయని ఆరోపించారు. 50, 100, 200 గజాల చిన్నచిన్న స్థలాల్లోనే తొమ్మిది నుంచి పది అంతస్తుల వరకు భవనాలు నిర్మిస్తున్నారని విమర్శించారు. ఏ ఒక్క భవనంలోనూ సరైన అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లు కనిపించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో చైతన్య విద్యాసంస్థలతో పాటు అనేక పీజీ హాస్టళ్లు ఉన్నాయని, రెండు భవనాల మధ్య అగరబత్తి పట్టేంత స్థలం కూడా లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. అంతేకాకుండా సెల్లార్లలో వంటగదులు ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో చిన్నపాటి అగ్నిప్రమాదం జరిగినా భారీ ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సర్వే నంబర్లు 11 నుంచి 11/44 వరకు, అలాగే సర్వే నంబర్ 12 పరిధిలో సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు ఏడు అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. "సీఎంసీ కమిషనర్ వెంటనే స్పందించాలి" సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్, సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ అక్రమ నిర్మాణాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కవిత ప్రశ్నించారు. ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గి అధికారులు మౌనం వహిస్తున్నారని నిలదీశారు. నెల రోజుల్లోగా అయ్యప్ప సొసైటీలోని భూములపై సమగ్ర సర్వే నిర్వహించి, అక్రమ నిర్మాణాలను గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఎంసీ కమిషనర్ స్వయంగా అయ్యప్ప సొసైటీ ప్రాంతాన్ని సందర్శించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి గురుకుల ట్రస్ట్ భూములను పరిరక్షించాలని, అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని స్పష్టం చేశారు. నెల రోజుల గడువులోగా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ఈ వ్యవహారంపై తదుపరి కార్యాచరణ చేపడతామని తెరాస రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు.

15 న జరుగు బహిరంగ సభను జయప్రదం చేయండి.


ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. : అఖిలభారత రైతు సంఘం 36వ జాతీయ మహాసభల సందర్భంగా ఈనెల 15న ఎన్జీ కాలేజీలో జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు .శుక్రవారం సిపిఎం నల్గొండ నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం దొడ్డి కొమరయ్య భవన్లో జరిగింది ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించకుండా విదేశా స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం పేరుతో ఇతర దేశాల్లో పండిస్తున్న వ్యవసాయ ఉత్పత్తులను ఎలాంటి సుంఖాలు లేకుండా స్వేచ్ఛగా దిగుమతి చేసుకోవడం ద్వారా భారతదేశంలో పండించిన రైతులు దివాలా తీసే పరిస్థితి ఏర్పడిందని అన్నారు కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చిందని ఆరోపించారు ఉపాధి హామీ విధానాల్ని మార్చి పరోక్షంగా పూర్తిగా రద్దు చేయడానికి కుట్ర చేస్తుందని ఆరోపించారు ఈ నేపథ్యంలో నవంబర్ 15 నుండి 18 వరకు తెలంగాణ అఖిలభారత రైతు సంఘం 36వ జాతీయ మహాసభలు నల్గొండలో నిర్వహించడం జరుగుతుందని ఆ సందర్భంగా 15వ తేదీ ఎన్జీ కాలేజీ మైదానంలో భారీ బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు ఈ బహిరంగ సభకు ముందు రెడ్ షర్ట్ రెడ్ శారీ కవాతు నిర్వహించడం జరుగుతుందని కోలాట బృందాలు డప్పుల దళాలు విచిత్ర వేషాదారులతో మర్రిగూడ బైపాస్ నుండి ఎన్జీ కాలేజీ వరకు భారీ ప్రదర్శన జరుగుతుందని నల్గొండ నియోజకవర్గంలో నుంచి వేలాదిమందిని సమీకరించాలని పిలుపునిచ్చారు మహాసభల సందర్భంగా ఆధునిక వ్యవసాయ ఉత్పత్తులు వంగడాలు వ్యవసాయ పరికరాల ప్రదర్శన అగ్రిషో 14 నుండి 16 వరకు పెద్ద గడియారం సెంటర్లోని పాత ఆర్ అండ్ బి ఐ వి స్థలాల్లో నిర్వహించడం జరుగుతుందని వేలాదిమంది ఉత్పత్తులను పరిశీలించి తిలకించాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద హశం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున ప్రభావతి జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, దండంపల్లి సత్తయ్య, కొండా అనురాధ, నల్గొండ, తిప్పర్తి మాడుగుల పల్లి మండల కార్యదర్శులు నలపరాజు సైదులు, మన్నెం బిక్షం ,పుల్లెంల శ్రీకర్, అవుట రవీందర్ దండెంపల్లి సరోజ పోలే సత్యనారాయణ భీమగాని గణేష్ బ్రహ్మానందరెడ్డి, దేవిరెడ్డి అశోక్ రెడ్డి సుల్తానా తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కుమార్తె నిశ్చితార్థానికి కారేపల్లి నేతల హాజరు

హైదరాబాద్‌లో ఘనంగా గాయత్రి నిశ్చితార్థ వేడుక.. కాబోయే వధూవరులను ఆశీర్వదించిన కారేపల్లి, పేరుపల్లి కాంగ్రెస్ నాయకులు





కారేపల్లి, నవంబర్ 6 (లోకల్ గైడ్ న్యూస్): వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, శ్రీమతి లలిత దంపతుల కుమార్తె చిరంజీవి డాక్టర్ గాయత్రి నిశ్చితార్థ వేడుక శుక్రవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ జూబ్లీ కన్వెన్షన్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ శుభకార్యానికి కారేపల్లి, పేరుపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు ప్రత్యేకంగా హాజరై వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, కాబోయే నూతన వధూవరులను ఆత్మీయంగా ఆశీర్వదించారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఆనందాలతో నిండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, బెల్ కంపెనీ డీజీఎం గూగులోత్ రవి నాయక్, తోగర శ్రీను, ఆదేర్ల రామారావుతో పాటు పేరుపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు యడవల్లి నవీన్ రెడ్డి, నల్లమోతు కోటేశ్వరరావు, ఎం.డి. మౌలాలి, పప్పుల బాలస్వామి, అంచ శ్రీను, బండారి నాగేశ్వరరావు, మధ్యానపు సుధాకర్, బొల్ల మధు, అంగిరేకుల సతీష్, పెద్ది రాజు ఫణి తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెడ్డి

ఉద్యోగుల వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడిగా వి. నారాయణచారి

పంచాయతీ ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తా..వి నారాయణచారి



మహబూబ్ నగర్, నవంబర్ 06 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఉమ్మడి జిల్లా పంచాయతీ ఉద్యోగుల వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడిగా వి. నారాయణచారిని కొనసాగిస్తూ కార్యవర్గం నిర్ణయం తీసుకుంది. గురువారం జడ్చర్లలోని సొసైటీ కార్యాలయంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అలాగే సొసైటీ ప్రధాన కార్యదర్శిగా జి. సుదర్శన్, కోశాధికారిగా నారాయణరెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు ఉద్యోగుల సంక్షేమం, సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణకు సమష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు. సొసైటీ ద్వారా ఉద్యోగులకు మరింత మెరుగైన సేవలు అందించడంతో పాటు వారి అవసరాలకు అనుగుణంగా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేయాలని సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వి.నారాయణచారి మాట్లాడుతూ..తనపై నమ్మకంతో మరోసారి అధ్యక్ష బాధ్యతలు కొనసాగించే అవకాశం కల్పించిన కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ ఉద్యోగుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపుతానని తెలిపారు. ఉద్యోగుల ఐక్యతను కాపాడుతూ సొసైటీ అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని నారాయణచారి స్పష్టం చేశారు.

జోనల్ క్రికెట్ పోటీలకు ఎంఎంసిసి అకాడమీ క్రీడాకారులు









మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : మంచిర్యాల జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్14క్రికెట్ పోటీలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన బెల్లంపల్లి ఎంఎంసీసీ క్రికెట్ అకాడమీ క్రీడాకారులు ఎంపికైనట్లు అకాడమీ నిర్వాహకులు అల్లం వెంకటేశ్వర్లు,కోచ్ గౌతం లు శుక్రవారం తెలిపారు.మంచిర్యాల జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్ గ్రౌండ్స్ లో జరిగిన జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో తమ విద్యార్థులు రెడ్డి రిత్విక్,సానా మోక్షిజ్ఞి,జిల్లపల్లి విజయ్,ఎండి మెహరాన్ ఆదిలాబాద్ లో జరిగే జోనల్ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు వారు తెలిపారు.జోనల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను పలువురు ప్రముఖులు క్రీడాభిమానులు ప్రత్యేకంగా అభినందించారు.జోనల్ స్థాయి పోటీల్లో రాణించాలని,అదేవిధంగా రాష్ట్ర స్థాయిలోను ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా మున్సిపల్ అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలి

నీటి వాడకంపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి


సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు



కరీంనగర్ నవంబర్ 6 లోకల్ గైడ్ ప్రతినిధి : నగరంలో ఆందోళనకర పరిస్థితులు రాకముందే మున్సిపల్ అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజుకోరారు. కరీంనగర్ నగరం గణనీయంగా విస్తరించి అనూహ్య మార్పులు చోటు చేసుకున్న నేపథ్యంలో ఎల్ఈఓ ప్రభావం అధికమవుతున్న తరుణంలో మంచినీటి కష్టాలు రాకముందే ప్రజలను మంచినీటి వాడకంపై అవగాహన కార్యక్రమాలు మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసి ప్రజల్ని చైతన్య పరచాలని పైడిపల్లి రాజు విజ్ఞప్తి చేశారు నగర విస్తీర్ణం గతంలో కంటే రెట్టింపు అయిందని నగరానికి నీటి వినియోగం కూడా అదే స్థాయిలో పెరిగిందని నీటి అవసరాలు రోజురోజుకు పెరుగుపోతున్నాయని నగరానికి సరఫరా అవుతున్న నీటితో పాటు వ్యక్తిగత బోర్లు,అపార్ట్మెంటు బోర్లపై అనేక కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు భూగర్భ జలాలు ఇదే విధంగా తగ్గుతూ పోతే మొదట బోర్లలో నీటి ప్రవాహం తగ్గడం వల్ల మోటార్ల ద్వారా నీటిని తోడుకోవాల్సిన వస్తుందని అన్నారు ఇప్పుడే ఇలాగా ఉంటే వేసవికాలం ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చన్నారు. నగరంలో ఖాళీ స్థలాలు తగ్గడం వల్ల వర్షపు నీరు భూమిలోకి ఇంకే అవకాశాలు తగ్గిపోయాయని చెరువులు, కుంటలు నాళాలు నీటి సంరక్షణకు ఉపయోగపడేలా పునరుద్ధరించకపోతే భూగర్భ జలాలు మరింత అడుగంటే అవకాశాలు ఉన్నాయని ఇంకుడు గుంతల నిర్మాణం వర్షం నీరు నీటి సంరక్షణ చెరువుల పూడికతీత సహజ నీటి మార్గాల పరిరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు ప్రస్తుత ఎల్ఈఓ పరిస్థితులపై పూర్తి అవగాహన పెంచుకొని భవిష్యత్ కార్యాచరణకు శ్రీకారం చుట్టాలని వేసవి దృష్టిలో పెట్టుకొని ప్రత్యక్ష కార్యక్రమలు రూపొందించుకోవాల్సిన అవసరం ఉందని నగరంలోని ప్రతి డివిజన్లో అధికారులు పర్యటించి నీటి అవసరం ఎక్కడ ఉందో గుర్తించి నీటి శుద్ధి కేంద్రాలు పంపిణీ వ్యవస్థ మెరుగుపరచాలని ప్రజలు నీటి కష్టాలు ఎదుర్కోకుండా చర్యలు మున్సిపల్ అధికారులు తీసుకోవాలని పైడిపల్లి రాజు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

పుల్ల అశోక్ గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న రవి యాదవ్

-నూతన గృహంలో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్ష





సైబరాబాద్, నవంబర్ 06 (లోకల్ గైడ్ ప్రతినిధి బిఎన్ చంద్ర): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పాపిరెడ్డికాలనీలో పుల్ల అశోక్ నూతనంగా నిర్మించుకున్న ఇంటి గృహప్రవేశ వేడుక శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు బీఆర్ఎస్ నాయకులు మరబోయిన రవి యాదవ్ హాజరై సందడి చేశారు. ఈ సందర్భంగా పుల్ల అశోక్‌ను, ఆయన కుటుంబ సభ్యులను రవి యాదవ్ ఆత్మీయంగా పలకరించి గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన గృహంలోకి అడుగుపెట్టిన అశోక్ కుటుంబానికి సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులందరూ కలకాలం ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని, నూతన గృహం సంతోషాలకు, శుభాలకు నిలయంగా మారాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అశోక్ కుటుంబ సభ్యులతో కొద్దిసేపు ఆత్మీయంగా ముచ్చటించారు. అనంతరం పుల్ల అశోక్ కుటుంబానికి రవి యాదవ్ హృదయపూర్వక గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాంత్ యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

అన్నాసాగర్ గ్రామంలో పేకాట ఆడుతున్న స్థావరం పై ఎల్లారెడ్డి పోలీసులతో దాడి . రు 24.600 నగదు ఆరు మొబైల్ ఫోన్లు నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం




లోకల్ గైడ్ (6నవంబర్ కామారెడ్డి టౌన్) : ఎల్లారెడ్డి మండల పరిధిలోని అన్నాసాగర్ గ్రామంలో పేకాట ఆడుతున్న స్థావరంపై ఎల్లారెడ్డి పోలీసు సిబ్బందితో కలిసి దాడి నిర్వహించడం జరిగింది. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 8 మంది వ్యక్తులను పట్టుకొని, వారి వద్ద నుండి ?24,600 నగదు, 6 మొబైల్ ఫోన్లు మరియు 4 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజు తెలిపారు ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ పేకాట జూదం వంటి చట్టవిరుద్ధ కార్యాలపాలకు పాలు పడితే కట్టిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదానికి బానిసై కుటుంబాలను రోడ్డున పడనీయద్దని యూత్ తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు పరిసర ప్రాంతాల్లో ఇలాంటి కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎల్లారెడ్డి ఎస్సై రాజు తెలిపారు

వరంగల్- ఖమ్మం -నల్గొండ పట్టబద్రుల నియోజకవర్గానికి ఫారమ్ -18 సమర్పించడానికి నవంబర్ 6 చివరి తేదీ కాదు.

పట్ట బద్రుల నియోజకవర్గ ఎన్నికల నామినేషన్ల చివరి తేదీ వరకు ఫారం-18 సమర్పించవచ్చు.

నల్గొండ జిల్లా కలెక్టర్, మరియు వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి బి. చంద్రశేఖర్ వెల్లడి .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ : వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టబద్దరుల నియోజకవర్గానికి కొత్త ఓటరు జాబితా తయారీలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం గతంలో జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం నవంబర్ 6, 2026 వరకు ఫారం-18 సమర్పించేందుకు చివరి తేదీగా నిర్ణయించడం జరిగిందని, ఈనెల 25న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ , ఈనెల 25 నుండి డిసెంబర్ 10 వరకు ముసాయిదా ఓటరు జాబితా పై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ ఉంటుందని, తుది ఓటరు జాబితాను డిసెంబర్ 30న ప్రచురించడం జరుగుతుందని ఎన్నికల సంఘం పేర్కొందని, అయితే ఫారం - 18 ల పై గందరగోళం తలెత్తకుండా ఎన్నికల సంఘం స్పష్టతనిచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గానికి కొత్త ఓటరు జాబితా తయారీలో భాగంగా ఓటరు నమోదు కు నవంబర్ 6 వరకు ఫారం-18 లు సమర్పించవచ్చని, అయితే ముసాయిదా ఓటరు జాబితా పై అభ్యంతరాల స్వీకరణకు నిర్దేశించిన నవంబర్ 25 నుండి డిసెంబర్ 10 వరకు, అలాగే తుది ఓటరు జాబితా ప్రచురించిన డిసెంబర్ 30 తర్వాత పట్టబద్రుల నియోజకవర్గ నామినేషన్ల చివరి తేదీ వరకు ఫారం- 18 సమర్పించవచ్చని ఎన్నికల సంఘం స్పష్టం చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.అందువల్ల వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టబద్రుల నియోజకవర్గ పరిధిలో ఓటరుగా నమోదు చేసుకునేవారు అభ్యంతరాలు పరిష్కారం సమయంలో, అలాగే తుది ఓటరు జాబితా సమర్పించిన అనంతరం నామినేషన్ల చివరి తేదీ వరకు కూడా ఫారం -18 ని సమర్పించవచ్చని తెలిపారు.

పర్యావరణహితంగా, సురక్షితంగా ప్రశాంత వాతావరణంలో దీపావళి జరుపుకోవాలి..... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

గ్రీన్ క్రాకర్స్ వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలి


బాణాసంచా కాల్చే సమయంలో ప్రతి ఒక్కరూ భద్రతా జాగ్రత్తలు పాటించాలి

పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి



ఖమ్మం, నవంబర్-06: లోకల్ గైడ్ : దీపావళి పండుగను పర్యావరణహితంగా, సురక్షితంగా, సంతోషంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పండుగ సందర్భంగా గ్రీన్ క్రాకర్స్ వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలని, శబ్ద, వాయు కాలుష్యాన్ని తగ్గించే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. బాణాసంచా కాల్చే సమయంలో ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. టపాసులు కాల్చేటప్పుడు కాటన్ దుస్తులు ధరించాలని, నైలాన్, పాలిస్టర్ వంటి సింథటిక్ దుస్తులు ధరించకూడదని సూచించారు. భవనాలు, విద్యుత్ తీగలకు దూరంగా ఉన్న ఖాళీ ప్రదేశాల్లో మాత్రమే బాణాసంచా కాల్చాలని, టపాసులు కాల్చే ప్ర దేశంలో ముందస్తుగా ఒక బకెట్ నీరు, ఇసుక, ప్రథమ చికిత్స సామగ్రిని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. పిల్లలు బాణాసంచా కాల్చేటప్పుడు పెద్దలు తప్పనిసరిగా వారి పక్కనే ఉండి పర్యవేక్షించాలని, బాణాసంచాను జేబుల్లో పెట్టుకోవడం, చేతుల్లో పట్టుకుని తిరగడం చేయకూడదని కలెక్టర్ సూచించారు. వెలగని టపాసులను తిరిగి వెలిగించే ప్రయత్నం చేయకూడదని, వాటిని నీటితో తడిపి సురక్షితంగా తొలగించాలని పేర్కొన్నారు. ఇళ్లలో, గ్యారేజీల్లో, బాల్కనీల్లో బాణాసంచా కాల్చకూడదని తెలిపారు. ప్రమిదలు, దీపాలను స్థిరమైన ప్రదేశాల్లో, కర్టెన్లు, ప్లాస్టిక్ వస్తువులు, ఇతర మండే వస్తువులకు దూరంగా ఉంచాలని, నిద్రించే ముందు లేదా బయటకు వెళ్లే ముందు వెలుగుతున్న దీపాలను ఆర్పివేయాలని సూచించారు. పెంపుడు జంతువులు, వీధి జంతువుల సమీపంలో పెద్ద శబ్దాలు వచ్చే బాణాసంచా కాల్చకూడదని తెలిపారు.ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని, ప్రమాదాలకు తావులేకుండా కుటుంబ సభ్యులతో కలిసి సురక్షితమైన, ఆనందకరమైన దీపావళి పండుగను జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

సి ఎం పర్యటన భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట నవంబర్ 6: తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లా కోస్గి పర్యటన నేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల కు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కోస్గి పట్టణం లో సర్ సి.వి. రామన్ సైన్స్ మ్యూజియం(ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొ నేందుకు ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించిన రూట్ మ్యాప్, రాకపోకల మార్గాలు, పార్కింగ్ స్థలా లు తదితర ప్రాంతాలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించా రు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలె త్తకుండా ట్రాఫిక్ నియం త్రణ చర్యలు చేపట్టాలని, వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలను కేటాయిం చాలని అధికారులకు సూచించారు.ముఖ్యమంత్రి కాన్వాయ్ రాకపోకలు సాగించే మార్గాల్లో రోడ్డు ఓపెనింగ్ పార్టీలను ఏర్పా టు చేసి, రహదారులపై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం నిఘా ఉంచాల ని ఆదేశించారు. అదేవిధంగా రూఫ్‌టాప్ సెంట్రీలు, రోప్ పార్టీలు, కీలక కూడళ్లు ముఖ్యమైన ప్రదేశాల్లో ప్రత్యేక భద్రతా బలగాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన ముగించుకుని తిరిగి వెళ్లే మార్గాన్ని ముష్రిఫా బోర్డర్ వరకు స్వయంగా పరిశీలించి,మార్గమధ్యంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. బందోబస్తు ముందస్తు ప్రణాళికతో సంబంధిత అధికారుల సమన్వ యంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు. ఎలాం టి భద్రతా లోపాలకు తావులేకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీ లిస్తూ, ముఖ్యమంత్రి పర్య టనను ప్రశాంతంగా, విజ యవంతంగా నిర్వహించేం దుకు అన్ని శాఖల అధికా రులు సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ ఆదేశించారు.ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో ఎస్పీతో పాటు డీఎస్పీలు నల్లపు లింగ య్య, ఏ. మహేష్, కోస్గి సీఐ సైదులు, ఆర్ఐ విజయ్ భాస్కర్, ఎస్సైలు చంద్ర శేఖర్, భాగ్యలక్ష్మి రెడ్డి, విజయ్ కుమార్ తదితరు లు పాల్గొన్నారు.

పేటలో సబ్ జూనియర్ బాలుర కబడ్డీ ఎంపికలు



నారాయణపేట నవంబర్ 6: నారాయణపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నారాయణపే టలో సబ్ జూనియర్ బాలుర ఎంపికలు ఘనంగా నిర్వహించినట్లు కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నారం వెంకట పు తెలిపారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథు లుగా లైన్ హరి నారాయణ బట్టడ్ కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జి ఆర్ రెడ్డి, బి నర్సిములు, ట్రెజరర్ కార్తీక్ హాజరై హరి నారాయణ మాట్లాడుతు క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలవాలన్నారు జి ఆర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు నారాయణ పేట జిల్లాకు ఎంపికై రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధిస్తే ప్రోత్సాహక బహుమతి అందిస్తామ న్నారు ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడ అధికారి శెట్టి వెంకటేష్, జిల్లా బాధ్యులు సాయినా థ్ పేట టి ఎస్ ప్రధాన కార్యదర్శి బాలరాజ్, మౌలానా, రాజశేఖర్, బసంత్ రెడ్డి ఫర్వీన్ బేగం, ఆర్గనైజ్ సెక్రెటరీ అంజిలన్న, నరసింహ,క్రీడాకారులు పాల్గొన్నారు.

ఎల్ నినోను ఎదుర్కొనే శక్తిని ప్రభుత్వానికి అమ్మవారు ఇవ్వాలి:

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





లోకల్ గైడ్,వికారాబాద్ జిల్లా బ్యూరో (ప్రతినిధి) : నియోజకవర్గంలోని వికారాబాద్ మండల పరిధిలో సిద్ధులూరు గ్రామంలో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీ పోచమ్మ తల్లి 3వ వార్షిక జాతర మహోత్సవాల్లో తెలంగాణ శాసనసభ స్పీకర్, స్థానిక శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన స్పీకర్ గారికి గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామస్తులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు స్పీకర్ గారికి తీర్థ ప్రసాదాలు అందజేసి వేదాశీర్వచనం చేశారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ... సిద్ధులూరు పోచమ్మ తల్లి జాతరలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. వేడుకలను ఇంత వైభవంగా నిర్వహిస్తున్న సర్పంచ్ శ్రీనివాస్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు గ్రామస్తులందరికీ ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. "పోచమ్మ తల్లి దివ్య ఆశీస్సులు రాష్ట్ర ప్రజలతో పాటు వికారాబాద్ నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నాను. ఎల్ నినో వంటి ప్రతికూల వాతావరణ విపత్తులను ఎదుర్కొనే శక్తిని, ధైర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి అమ్మవారు ప్రసాదించాలని ప్రార్థించాను. కరువు పరిస్థితుల నుంచి మనల్ని గట్టెక్కించి, రైతాంగం సంతోషంగా ఉండేలా చూడాలని అమ్మవారిని మొక్కుకున్నాను" అని తెలిపారు. గ్రామంలో ఐక్యత, సంతోషం, శాంతి సౌభాగ్యాలు ఎల్లవేళలా కొనసాగాలని ఆకాంక్షిస్తూ గ్రామస్తులందరికీ జాతర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కాపుల నాగరాజు

నాగరాజు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి శాలువాతో ఘన సత్కరం



చర్ల : లోకల్ గైడ్ న్యూస్ : చర్ల మండలం కేశవపురం గ్రామ పంచాయతీలో తుడుందెబ్బ మండల ఉపాధ్యక్షులు తుర్రం ఆదినారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం మండల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత కేశవపురంలోని స్వర్గీయ కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కాపుల నాగరాజుకు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ మాట్లాడుతూ డిసెంబర్ 9న హైదరాబాద్‌లో తుడుందెబ్బ ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు చర్ల మండలంలోని ప్రతి గూడెం నుంచి ఆదివాసీ ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి బలంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసీల జీవనాధారమైన భూములు, అటవీ సంపద, సహజ వనరులు అన్యాక్రాంతం అవుతున్నా ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఆదివాసీల జీవితాల్లో ఆశించిన మార్పు రాలేదని, హక్కులు, రిజర్వేషన్లు, చట్టాల పరిరక్షణ విషయంలో ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం సమాజమంతా ఐక్యంగా నిలబడి, హక్కులను హరిస్తున్న విధానాలను ప్రశ్నించాలని కోరారు. డిసెంబర్ 9న నిర్వహించే చలో హైదరాబాద్ భారీ బహిరంగ సభ ఆదివాసీల ఐక్యతకు, పోరాట పటిమకు ప్రతీకగా నిలవాలని, ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల అధ్యక్షులు పూనెం రవికిరణ్, ప్రధాన కార్యదర్శి కోరం భిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ కలం శ్రీనివాస్, ఆర్గనైజేషన్ సెక్రటరీ మోడెం సాగర్, కార్యదర్శి పూనెం రాంబాబు, కోశాధికారి సోడి రవీంద్ర, సోషల్ మీడియా ఇన్‌చార్జి కోరం వేణు, కార్యదర్శి అలెం కిషోర్, చర్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం, కేశవపురం సర్పంచ్ కాపుల శారద, కుదునూరు సర్పంచ్ కుంజా కమల, దేవరపల్లి సర్పంచ్ తెల్లం సుజాత, తేగడ సర్పంచ్ మురళీకృష్ణ, కొత్తపల్లి సర్పంచ్ ఉప్పట్ల నాగలక్ష్మి, గొమ్ముగూడెం సర్పంచ్ పోడెం రమాదేవి, గొంపల్లి అశోక్, నాయకపోడు సంఘం మండల అధ్యక్షులు వంటకాల మహేష్, నాయకపోడు సీనియర్ నాయకులు నీలం వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ పోస్టర్ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నవంబర్ - 06: లోకల్ గైడ్ : భారత ప్రభుత్వ యువజన సర్వీసులు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ, మై భారత్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లాస్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ దివాకర్ టి.యస్ . దేశ యువతను మాదకద్రవ్యాల (డ్రగ్స్) బారిన పడకుండా కాపాడుతూ, వ్యసన రహిత భారతదేశాన్ని (ణతీబవ్ర-టతీవవ ×అఒఖు ఏ 2047) నిర్మించడం. యువత తమ ఆలోచనలు, అభిప్రాయాలను ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యక్తపరిచేందుకు ఈ కార్యక్రమం ఒక మంచి వేదికగా నిలుస్తుంది. యువతలో పార్లమెంటరీ వ్యవస్థ, రాజ్యాంగ విలువలు, పౌర బాధ్యతలు, దేశ నిర్మాణంలో యువత పాత్రపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో యువత ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం నవంబర్ 10 2026న కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల నందు ఉదయం 09:00 గంటలకు మొదలవుతుంది. "నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్" అనే అంశంపై తెలుగు/హిందీ/ఇంగ్లీష్ భాషలలో ఉపన్యాస పోటీలు నిర్వహించబడతాయి. 18 నుండి 25 సంవత్సరాల యువతీ యువకులకు పాల్గొనే అవకాశం కలదు. ప్రతి అభ్యర్థికి మూడు నిమిషాల సమయం ఇవ్వబడుతుంది. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ రామ్మూర్తి గారు మరియు మై భారత్ జిల్లా యువ అధికారి మద్దుల వెంకట రాంబాబు గారు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెడ్డి

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏఈఈ సివిల్ ,ట్రాన్స్పోర్ట్, ఆర్ అండ్ బి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏ ఈ ఈ సివిల్, ట్రాన్స్పోర్ట్, ఆర్ అండ్ బి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం అయన ఈ పరీక్షలు నిర్వహిస్తున్న నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎస్బిఆర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రానికి వెళ్లి తనిఖీ చేశారు.రెండు రోజులపాటు నిర్వహించే ఏఈఈ సివిల్, ట్రాన్స్ పోర్ట్, ఆర్ అండ్ బి పరీక్షలకు 179 మంది అభ్యర్థులను కేటాయించగా, ఉదయం 10 నుండి 12:30 వరకు, అలాగే మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు నిర్వహించిన మొదటిరోజు పరీక్షకు 104 మంది అభ్యర్థులు హాజరుకాగా, 75 మంది గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు.పరీక్ష కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, తాగునీరు, టాయిలెట్లు, ఇతర సౌకర్యాలు ప్రతిరోజు పరిశీలించాలని కలెక్టర్ చెప్పారు. భద్రత కట్టుదిట్టంగా ఉండాలని అన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ మరియు సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శశికళ, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ నీలం రెడ్డి, డిపార్టుమెంటల్ అధికారి, పరిశీలకులు, నల్గొండ ఆర్డీవో వై .అశోక్ రెడ్డి, టీజీపీఎస్సీ స్పెషలాఫీసర్ సతీష్ కుమార్, తదితరులు ఉన్నారు .

సదాశివనగర్ పోలీస్ స్టేషన్ లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న పెరమ్ స్వామి చిన్న కూతురు షూటింగ్ పోటీల్లో కాంస్య పతకం సాధించి జాతీయ స్థాయికి అర్హత సాధించిన . పెరమ్ అక్షిత





లోకల్ గైడ్ (6కామారెడ్డి టౌన్) : కామారెడ్డి జిల్లా సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న పెరమ్ స్వామి (హెచ్.జి 530) చిన్న కుమార్తె పెరమ్ అక్షిత 70వ రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ఐ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచి కాంస్య పతకం బ్రోనజ్ మెడల్ సాధించింది. ఈ విజయంతో జాతీయ స్థాయి షూటింగ్ ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించింది. ప్రస్తుతం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న అక్షిత సాధించిన ఈ విజయం పట్ల కామారెడ్డి జిల్లా పోలీస్ అధికారులు, సదాశివనగర్ పోలీస్ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ కనబరిచి మరిన్ని పతకాలు సాధించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్. సదాశివ నగర్ పోలీస్ సిబ్బంది ఆకాంక్షించారు

అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ

వెంటనే విధుల నుంచి తప్పించాలని బీఆర్ఎస్ నేత మిద్దెల మల్లారెడ్డి డిమాండ్



సైబరాబాద్, నవంబర్ 06 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని, వాటిని అడ్డుకోవాల్సిన అధికారులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మిద్దెల మల్లారెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అయ్యప్ప సొసైటీలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన బాధ్యత కలిగిన అధికారులు వాటిని ప్రోత్సహించేలా వ్యవహరించడం ప్రజలకు అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. ముఖ్యంగా డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ దగ్గరుండి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని మిద్దెల మల్లారెడ్డి ఆరోపించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్నప్పటికీ వాటిని పట్టించుకోకుండా నిర్మాణదారులకు సహకరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ నిర్మాణాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. అక్రమ నిర్మాణాల వెనుక ఉన్న అధికారుల పాత్రపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రయోజనాలను కాపాడాల్సిన అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని, అయ్యప్ప సొసైటీలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఆరోపణలపై విచారణ జరిపి బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నట్లు తేలితే డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణను వెంటనే విధుల నుంచి తప్పించాలని మిద్దెల మల్లారెడ్డి డిమాండ్ చేశారు.

మియాపూర్ పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలి


ప్రభుత్వ భూములను ప్రజా అవసరాలకే వినియోగించాలి.. యంసిపిఐ(యు) డిమాండ్

సైబరాబాద్, నవంబర్ 06 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 100 పరిధిలో ఉన్న ముజఫర్ అహ్మద్ నగర్, స్టాలిన్ నగర్ బస్తీల్లో 30 ఏళ్లకు పైగా నివాసం ఉంటున్న పేద ప్రజలకు ఇంటి పట్టాలు జారీ చేయాలని, సర్వే నంబర్లు 100, 101లోని మిగులు ప్రభుత్వ భూమిని ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలని డిమాండ్ చేస్తూ యంసిపిఐ(యు) ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వనం సుధాకర్ మాట్లాడుతూ.. మియాపూర్‌లోని 550 ఎకరాల ప్రభుత్వ భూమిని విక్రయించాలనే ప్రభుత్వ నిర్ణయం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని విమర్శించారు. 68 గజాల స్థలాల్లో ఇళ్లు నిర్మించుకొని జీవిస్తున్న పేదలకు జీవో నంబర్లు 505, 166, 58 కింద దరఖాస్తుల ఆధారంగా వెంటనే ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను విక్రయించకుండా పేదలకు ఇళ్ల స్థలాలు, రెండు పడక గదుల ఇళ్లు, ఇందిరమ్మ ఇళ్లు, డిగ్రీ, జూనియర్ కళాశాలలు, 200 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, మినీ స్టేడియం, మార్కెట్ యార్డు, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి వినియోగించాలని గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్ కోరారు. భూముల విక్రయానికి ప్రభుత్వం ప్రయత్నిస్తే ప్రజా ఉద్యమాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుంభం సుకన్య, తాండ్ర కళావతి, వి.తుకారాం నాయక్, పి.భాగ్యమ్మ, కర్ర దానయ్య, ఇస్లావత్ దశరత్ నాయక్, జి. శివాని, లలిత, నాగభూషణం, సుల్తానా బేగం, అరుణ, దప్పు రాజు, రాములు, మాధవ, అమీనా బేగం, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ సీఎంఆర్ బియ్యం డెలివరీని గడువులోగా పూర్తి చేయాలి...

ఖమ్మం జిల్లాలో సివిల్ సప్లైస్‌కు పెండింగ్‌లో ఉన్న 1.06 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని జనవరి 31, 2027లోగా అందించాలి

ప్రతి నెల కనీసం 35 వేల మెట్రిక్ టన్నుల బియ్యం డెలివరీ చేయాలి గడువులోగా బియ్యం అందించని మిల్లర్లను డిఫాల్ట్ మిల్లర్లుగా పరిగణిస్తాం మిల్లింగ్, రవాణా ఛార్జీల బిల్లులను యుద్ధప్రాతిపదికన సిద్ధం చేసి సమర్పించాలి పెండింగ్ సీఎంఆర్ బియ్యం డెలివరీపై రైస్ మిల్లర్లు, అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్, జిఎం సివిల్ సప్లయ్



ఖమ్మం, నవంబర్- 06: లోకల్ గైడ్ : జిల్లాలో రబీ 2024-25, ఖరీఫ్ 2025-26 సీజన్లకు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) బియ్యం డెలివరీని వేగవంతం చేసి, నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికారులను, రైస్ మిల్లర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సివిల్ సప్లైస్ కమీషనర్ కార్యాలయ జీఎం రాజేందర్, డీజీఎం ఇర్ఫాన్ లతో కలిసి సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ పాల్గొని పెండింగ్ సీఎంఆర్ బియ్యం డెలివరీ, మిల్లర్ల వారీగా బియ్యం సరఫరా పురోగతి, బకాయి బిల్లుల చెల్లింపులపై సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రబీ 2024-25, ఖరీఫ్ 2025-26 సీజన్లకు సంబంధించిన పెండింగ్ సీఎంఆర్ బియ్యాన్ని మిల్లర్లు వెంటనే సరఫరా చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు బియ్యం డెలివరీ పూర్తి చేసేందుకు ప్రతి మిల్లర్ ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. నిర్ణీత గడువులోగా సీఎంఆర్ బియ్యం సరఫరా చేయడంలో నిర్లక్ష్యం వహించ వద్దని, గడువులోగా బియ్యం అందించని మిల్లర్లను నిబంధనల ప్రకారం డిఫాల్ట్ మిల్లర్లుగా పరిగణించడం జరుగుతుందని స్పష్టం చేశారు. పెండింగ్ నిల్వలను ఎప్పటి కప్పుడు తగ్గించుకుంటూ, సివిల్ సప్లైస్‌కు బియ్యం సరఫరా ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. మిల్లర్ల బకాయి బిల్లులను త్వరితగతిన చెల్లించాలి: మిల్లర్లకు చెల్లించాల్సిన మిల్లింగ్ ఛార్జీలు, రవాణా ఛార్జీలకు సంబంధించిన బిల్లులను యుద్ధప్రాతిపదికన సిద్ధం చేసి సంబంధిత అధికారులకు సమర్పించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయిలో ఏ ఒక్క బిల్లు కూడా పెండింగ్‌లో ఉంచకుండా, బిల్లుల పరిశీలన, ఆమోదం, తదుపరి చెల్లింపుల ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మిల్లర్లకు రావాల్సిన అన్ని రకాల పెండింగ్ చెల్లింపులను త్వరితగతిన క్లియర్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని జీఎం రాజేందర్ కు తెలిపారు. బియ్యం డెలివరీ లక్ష్యాలను సాధించడంతో పాటు మిల్లర్లకు రావాల్సిన బకాయిల చెల్లింపుల్లో కూడా జాప్యం జరగకుండా చర్యలు తీసుకుంటా మని పేర్కొన్నారు. అధికారులు, మిల్లర్లు సమన్వయంతో పనిచేస్తూ సీఎంఆర్ బియ్యం డెలివరీని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, వారానికి నిర్దేశించిన పురోగతిని సాధిం చేలా నిరంతరం పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ సూచించారు. సివిల్ సప్లైస్ కమీషనర్ కార్యాలయ జీఎం రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సీఎంఆర్ బియ్యం డెలివరీ పెండింగ్ లో 18 లక్షల మెట్రిక్ టన్నులు సివిల్ సప్లైస్‌కు చేరాల్సి ఉందని తెలిపారు. పెండింగ్ సీఎంఆర్ బియ్యం డెలివరీని వేగవంతం చేసేందుకు ప్రతి జిల్లాలో సమావేశాలు నిర్వహిస్తూ సమీక్షిస్తున్నామని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 1.25 లక్షల మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం డెలివరీ పెండింగ్‌లో ఉండగా, అందులో 1.06 లక్షల మెట్రిక్ టన్నులు సివిల్ సప్లైస్‌కు అందించాల్సి ఉందని తెలిపారు. సివిల్ సప్లైస్‌కు పెండింగ్‌లో ఉన్న 1.06 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని జనవరి 31, 2027లోగా తప్పనిసరిగా అందించాలని మిల్లర్లకు సూచించారు. ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రతి నెల కనీసం 35 వేల మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా చేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. ప్రతి వారం సీఎంఆర్ డెలివరీ పురోగతిపై సమీక్ష నిర్వహించి, మిల్లర్ల వారీగా సరఫరా వివరాలను పరిశీలిస్తామని, నిరంతరం ఫాలోఅప్ చేస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, డిఎం సివిల్ సప్లయ్ మల్లికార్జున బాబు, రైస్ మిల్లర్లు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వి బిజీ రాంజీ పథకం విబిజి రాంజీ పథకం కింద జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలో పనులు ప్రారంభించాం

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ : వి బి జి రాంజీ పథకం కింద జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో పనులు ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి వివరించారు.శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నల్గొండ జిల్లాలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి లో భాగంగా వివిజి రాంజీ కింద చేపట్టిన పనులపై జిల్లా కలెక్టర్ వివరాలను సి ఎస్ కు తెలియజేశారు. ఈ నెలలో వివిజి రాంజీ కింద ప్రతిరోజు 62,637 మంది కూలీలు పనిచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పథకం కింద గుర్తించిన పనులన్నింటిని చేపట్టడం జరిగిందని , ఈ సంవత్సరం 7200 కొత్త జాబ్ కార్డులు ఇచ్చామని, గతంలో తొలగించిన 4300 జాబ్ కార్డులను కూడా తిరిగి ఆక్టివేట్ చేయడం జరిగిందని ,ప్రతి 40 మంది కూలీలకు ఒక మేట్ ను, అలాగే ఫీల్డ్ అసిస్టెంట్లను కూడా



నియమించామని చెప్పారు. వి బి జి రామ్ జి పై అందరు సర్పంచులు, క్షేత్ర సహాయకులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, గతంలో గ్రామానికి 17 గా ఉన్న కూలీల సంఖ్య ప్రస్తుతం 64 కు పెరిగిందని, ఇక పై ప్రతివారం 10 మందిని పెంచేలా చర్యలు తీసుకుంటున్నామని, ఎల్ నినో ను దృష్టిలో ఉంచుకుని గ్రామాలలో నీటి నిలువ కట్టడాలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. వివిజీ రాంజీ కింద మంజూరైన పనులన్నిటిని



గ్రౌండ్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా చీఫ్ సెక్రటరీ సంజయ్ జాజు పాఠశాలల్లో పనులు, తాగునీరు, ఇందిరమ్మ గృహ నిర్మాణం, భూసేకరణ తదిత అంశాలపై సమీక్ష నిర్వహించారు.రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిఇఓ సుసింధర్ రావు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

మహిళపై లైంగిక దాడికి యత్నించి, ఆత్మహత్యకు ప్రేరేపించిన కేసులో నిందితుడికి 31 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.20 వేల జరిమానా.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్: నల్లగొండ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మహిళపై లైంగిక దాడికి యత్నించడం, అక్రమ నిర్బంధం, ఆత్మహత్యకు ప్రేరేపించడం తదితర నేరాలకు సంబంధించిన కేసులో నిందితుడికి గౌరవ న్యాయస్థానం 31 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. నల్లగొండ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్.270/2021, సెక్షన్ నెంబర్141/2021గా నమోదైన కేసులో నిందితుడు వజ్జ శ్రీను అలియాస్ కార్తీక్ (31), అనంతారం గ్రామం, నల్లగొండ మండలం, ప్రస్తుతం అబ్బాసియా కాలనీ, నల్లగొండ పట్టణంలో నివాసం ఉంటున్నాడు. ఈ కేసుపై నల్లగొండలోని ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం కమ్ ×× అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి శుక్రవారం తీర్పు వెలువరించారు. ఐపీసీ సెక్షన్ 306 కింద 10 సంవత్సరాలు, సెక్షన్ 376 రెడ్‌విత్ 511 కింద 10 సంవత్సరాలు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టంలోని సెక్షన్ 3(2) కింద 10 సంవత్సరాలు, ఐపీసీ సెక్షన్ 342 కింద ఒక సంవత్సరం చొప్పున కఠిన కారాగార శిక్ష విధించారు. ప్రతి సెక్షన్ కింద



రూ.5,000 చొప్పున మొత్తం రూ.20,000 జరిమానా విధించారు. అన్ని శిక్షలు ఏకకాలంలో అమలు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళలపై, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు, పకడ్బందీ సాక్ష్యాధారాల సేకరణ, కోర్టు విచారణలో సమన్వయం ద్వారా నేరస్తులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కేసులో సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించిన అధికారులైన గుత్తా వెంకట్ రెడ్డి, జి. వెంకటేశ్వర్ రెడ్డితో పాటు ప్రస్తుత ఎస్‌డీపీఓ కె. శివరాం రెడ్డి, సీఐ కె. ఆదిరెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఎస్. శోభారాణి, ఆర్. అఖిల,డి.సి.ఆర్.బి సీఐ శ్రీను నాయక్,కోర్టు డ్యూటీ ఆఫీసర్ బి. వెంకటేశ్వర్లు, లైజన్ అధికారులు పి. నరేందర్, ఎన్. మల్లికార్జున్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. కేసు నమోదు నుంచి తుది తీర్పు వచ్చే వరకు సమన్వయంతో కృషి చేసిన ప్రతి ఒక్కరి సేవలను ప్రశంసించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ విధులు నిర్వహిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని సూచించారు.

వృద్ధురాలి హత్య కేసులో నిందితురాలికి డబుల్ జీవిత ఖైదు జరిమానా.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : నల్లగొండ జిల్లా కేతేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కోర్లపహాడ్ గ్రామం రెగులగడ్డలో 2019 జూలై 1వ తేదీన తెల్లవారుజామున జరిగిన వృద్ధురాలి హత్య కేసులో ప్రధాన నిందితురాలికి నల్లగొండ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక సెషన్స్ కోర్టు రెండు జీవిత ఖైదుతో పాటు వివిధ సెక్షన్ల కింద శిక్షలు విధిస్తూ తీర్పు వెలువరించిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. 2019 జూలై 1వ తేదీన తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో కేతేపల్లి మండలం కోర్లపహాడ్ గ్రామంలోని రెగులగడ్డలో ఈ హత్య జరిగింది. బెల్ట్ షాప్ నిర్వహణకు సంబంధించిన పాత కక్షలు, మనస్పర్థల నేపథ్యంలో నిందితులు పథకం ప్రకారం ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి, ఇంట్లో ఉన్న సయ్యద్ ఆశాబీ (74), పై గొడ్డలితో దాడి చేసి, కత్తితో గొంతు కోసి దారుణంగా హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. మృతురాలు ఆశాబీ కోర్లపహాడ్ గ్రామంలో కిరాణా దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగించేవారు.ఈ ఘటనపై అదే రోజు ఉదయం సుమారు 8 గంటలకు కోర్లపహాడ్ గ్రామానికి చెందిన సయ్యద్ జాకీర్, (35), కేతేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేతేపల్లి పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నంబర్ 79/2019గా భారతీయ శిక్షాస్మృతిలోని 120(దీ), 452, 302, 201 రెడ్‌విత్ 34 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో ముషం అంతమ్మ (54), భర్త సత్తయ్య, కోర్లపహాడ్ గ్రామం రెగులగడ్డ నివాసి, చింతల శ్రీను (34), బండపాలెం గ్రామం, కేతేపల్లి మండలం నివాసి, వివ్వు ధనలక్ష్మి అలియాస్ ధనమ్మ (34), నేరేడుచెర్లకు చెందిన వ్యక్తులుగా గుర్తించి నిందితులుగా చేర్చారు. వీరిని అరెస్టు చేసి అనంతరం దర్యాప్తు పూర్తి చేసి న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేయడం జరిగింది. ఈ కేసులో ఏ-1 ముషం అంతమ్మకు హత్య నేరం కింద ఐపీసీ సెక్షన్ 302 ప్రకారం జీవిత ఖైదుతో పాటు రూ.5,000 జరిమానా, నేరపూరిత కుట్రకు సంబంధించి సెక్షన్ 120(దీ) కింద మరో జీవిత



ఖైదుతో పాటు రూ.5,000 జరిమానా విధించింది. అదేవిధంగా సెక్షన్ 452 కింద ఏడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,000 జరిమానా, సెక్షన్ 201 కింద ఏడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు మరో రూ.5,000 జరిమానా విధించింది. మొత్తం రూ.20,000 జరిమానా విధించగా,జరిమానా చెల్లించని పక్షంలో ప్రతి సెక్షన్‌కు సంబంధించి నాలుగు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొంది.ఈ కేసులో ఏ-2 చింతల శ్రీను మరణించగా, ఏ-3 విప్పు ధనలక్ష్మి అలియాస్ ధనమ్మపై నమోదైన అన్ని అభియోగాల నుంచి న్యాయస్థానం నిర్దోషిగా విడుదల చేసింది.కేసు దర్యాప్తు, కోర్టు సమన్వయంలో కీలకంగా పనిచేసిన అధికారులు అప్పటి కేతేపల్లి ఎస్ఐ బి. రామకృష్ణ మొదటి దర్యాప్తు అధికారిగా, అనంతరం షాలిగౌరారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు కె. కాస్ట్రో, పి.ఎన్.డి. ప్రసాద్ దర్యాప్తు అధికారులుగా వ్యవహరించి కేసుకు సంబంధించిన ఆధారాలను సేకరించి న్యాయస్థానంలో సమర్పించారు.ప్రభుత్వం తరపున ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గ్రేడ్-1 శ్రీమతి ఎస్. శోభారాణి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ గ్రేడ్-1 శ్రీమతి ఆర్. అఖిల సమర్థవంతంగా వాదనలు వినిపించారు.ప్రస్తుతం కేతేపల్లి పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓగా విధులు నిర్వహిస్తున్న ఎస్. సతీష్, శాలిగౌరారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి. రాజశేఖర్, నల్లగొండ ఎస్‌డీపీఓ కె. శివరాం రెడ్డి డి.సి.ఆర్.బి సీఐ శ్రీను నాయక్ పర్యవేక్షణలో కేసుకు సంబంధించిన కోర్టు ప్రక్రియలు కొనసాగాయి. కేతేపల్లి పోలీస్ స్టేషన్ కోర్టు డ్యూటీ అధికారులు ఎం.డి. వసీం, జి. సురేష్, లైజన్ అధికారులు పి. నరేందర్, ఎన్. మల్లికార్జున్ కోర్టు సమన్వయం, సాక్షుల హాజరు తదితర అంశాల్లో కీలకంగా పనిచేశారు.ఈ కేసులో నిందితురాలికి జీవిత ఖైదు పడేలా సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించిన అప్పటి దర్యాప్తు అధికారులు, ప్రస్తుత పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, కోర్టు డ్యూటీ అధికారులు, లైజన్ అధికారులను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రత్యేకంగా అభినందించారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపల్లి రెండెడ్డి

సింగరేణి మండల పట్టభద్రుల ఓటర్లకు గుడిపూడి తిరుమల రావు శుభవార్త

ఫారం-18 సమర్పణకు మరిన్ని అవకాశాలు.. పట్టభద్రులు గందరగోళానికి గురికావద్దు.. ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోవాలని పిలుపు



కారేపల్లి, నవంబర్ 6 (లోకల్ గైడ్ న్యూస్): వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు నమోదు ప్రక్రియపై కాంగ్రెస్ నాయకుడు గుడిపూడి తిరుమల రావు కీలక స్పష్టతనిచ్చారు. సింగరేణి మండలంలోని పట్టభద్రులు ఓటరు నమోదు విషయంలో ఎలాంటి గందరగోళానికి గురికావాల్సిన అవసరం లేదని, ఫారం-18 సమర్పించేందుకు మరిన్ని అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఎన్నికల సంఘం గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం పట్టభద్రుల ఓటరు నమోదుకు ఫారం-18 సమర్పించేందుకు నవంబర్ 6 చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. నవంబర్ 25న ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు, అదే రోజు నుంచి డిసెంబర్ 10 వరకు ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. డిసెంబర్ 30న తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు వివరించారు. అయితే ఫారం-18 సమర్పణ విషయంలో పట్టభద్రుల్లో నెలకొన్న గందరగోళానికి ఎన్నికల సంఘం స్పష్టతనిచ్చిందని తిరుమల రావు తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాల స్వీకరణ సమయంలో, అలాగే తుది ఓటరు జాబితా ప్రచురించిన డిసెంబర్ 30 తర్వాత కూడా ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల చివరి తేదీ వరకు ఫారం-18 సమర్పించవచ్చని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందన్నారు. కావున సింగరేణి మండలంలోని అర్హులైన పట్టభద్రులు ఈ విషయాన్ని గమనించి ఎలాంటి అపోహలకు, గందరగోళానికి గురికాకుండా ఓటరు నమోదుకు లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ నాయకుడు గుడిపూడి తిరుమల రావు కోరారు.

రంగారెడ్డి జిల్లా బీజేపీ వికలాంగుల కన్వీనర్‌గా పరనంది నాగులు నియామకం

పరనంది నాగులును ఘనంగా సన్మానించిన.. రవికుమార్ యాదవ్



సైబరాబాద్, నవంబర్ 06 (లోకల్ గైడ్ ప్రతినిధి బి ఎన్ చంద్ర): రంగారెడ్డి జిల్లా బీజేపీ వికలాంగుల కన్వీనర్‌గా నియమితులైన పరనంది నాగులును శుక్రవారం ఘనంగా సన్మానించారు. మనీ ద్‌బండలోని శేరిలింగంపల్లి బీజేపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి బీజేపీ నాయకులు రవికుమార్ యాదవ్ తన చేతుల మీదుగా పరనంది నాగులుకు శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుడు జాజిరావు శ్రీధర్ జన్మదిన వేడుకలను కూడా ఘనంగా నిర్వహించారు. ఆయనకు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ.. బీజేపీ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా వికలాంగుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, వారి సంక్షేమం కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు గుండె గణేష్ ముదిరాజ్, ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, సారా రాము, పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ డెత్ సర్టిఫికెట్లతో కారుణ్య నియామకాల దందాలు నిర్వహిస్తున్న వైద్యాధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : కారుణ్య నియామక పోస్టుల కోసం నకిలీ డెత్ సర్టిఫికెట్లు జారీ చేసి లక్షల రూపాయలతో కారుణ్య నియామక దందా నిర్వహిస్తున్న వైద్యాధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం డివైఎఫ్ఐ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఒకవైపు నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఏండ్లకు ఏండ్లు కష్టపడి చదివి ఉద్యోగాలు రాక ఆత్మహత్యలు చేసుకుంటుంటే వైద్యశాఖ అధికారులు నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి లక్షల రూపాయలు చేతులు మార్చుతూ కారుణ్య నియామకాల దందాని చేస్తుంటే ప్రభుత్వం వెంటనే స్పందించి విచారణ జరపాలి.దీంట్లో భాగస్వామ్యం ఉన్న అధికారులని సస్పెండ్ చేసి చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలన్నారు.ప్రభుత్వం ప్రత్యేక కమిటీ వేసి జిల్లాలో ఇంకా ఎన్ని ఇట్లాంటి దందాలు జరిగాయో సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా ఆఫీస్ బేరర్స్ పతాని శ్రీను పుల్లెంల శ్రీకర్ గుండాల నరేష్ కట్టా లింగస్వామి యాదగిరి, పి.కార్తీక్ , తరి రామకృష్ణ రమేష్,కునూరు గణేష్ తదితరులు పాల్గొన్నారు

రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ బెల్లంపల్లికి చెందిన 5గురు విద్యార్థులు అండర్19 పాఠశాలల రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు.అక్టోబర్1న బెల్లంపల్లి జోనల్ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన వారిలో బి వినయ్ కుమార్,రాంటేకె ప్రణవ్,టి రాజేష్,వి విష్ణేష్,కె సిద్ధార్థ లు ఉన్నారు.ఈనెల 6 నుండి 8వరకు సికింద్రాబాద్ సైనిక పురిలోని భవానీ శ్రీ అరబిందో జూనియర్ కళాశాలలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనను ఉన్నారని ప్రిన్సిపల్,ఉమ్మడి ఆదిలాబాద్ అండర్19కార్యదర్శి తెలిపారు.సీఓఈ బెల్లంపల్లి నుండి 5గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి బి కిరణ్ కుమార్,ఆర్గనైజింగ్ కార్యదర్శి బి వెంకటేష్ కోచ్ లు జిశాన్ ఆంజనేయ ప్రసాద్ లు సంతోషం వ్యక్తం చేశారు.క్రీడలు విద్యార్థుల్లో మానసిక ధైర్యం,క్రమశిక్షణ,పట్టుదలను పెంపొందిస్తాయని,ఎంపికైన విద్యార్థుల రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక కావాలని సూచించారు.

వ్యక్తిగత దూషణలు శాంతి భద్రతలకు విఘాతం కుల మతాల మధ్య వైశమ్యాలు సమాజానికి హానికరం

డాక్టర్ వరై వెంకటేశ్వర్లు.రాష్ట్ర పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ సభ్యులు, ఉమ్మడి రాష్ట్ర మాజీ ప్రధాన సమాచార కమిషనర్...



నల్లగొండ ప్రతినిధి నకిరేకల్ లోకల్ గైడ్ సమాజంలో గుర్తింపు కలిగిన వ్యక్తులను లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేయడం సబబు కాదని అన్నారు. అట్టి వ్యక్తులను గౌరవించేవారు అభిమానించేవారు విభిన్న కులాల వారు ఉంటారని ఇట్టి విమర్శల వల్ల ప్రజల మధ్య వైశమ్యాలు పెరుగుతాయని, శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని కావున వ్యక్తిగత విమర్శలు చేయడం ఎవరికీ సబబు కాదని రాష్ట్ర పోలీస్ కంప్లెయింట్స్ అథారిటీ సభ్యులు ఉమ్మడి రాష్ట్ర మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వరై వెంకటేశ్వర్లు అన్నారు. సమాజంలోని ప్రజల మధ్య కులాలు, మతాల పేరుతో వైశమ్యాలు సమాజానికి హానికరం ఇవి దేశ ఐక్యతకు, ప్రగతికి, ప్రజాస్వామ్య పరిరక్షణకు, అడ్డంకులుగా మారతాయని అన్నారు. గ్రామాల్లోని, పట్టణాల్లోని ప్రజల మధ్య కులాలు మతాల పేరుతో వైశమ్యాలు సృష్టించే వారి పట్ల పోలీసులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి కులం వారు ప్రతి మతం వారు తమ గురించి గొప్పగా చెప్పుకోవడం వారి ప్రయోజనాల కోసం పోరాడడం, అభివృద్ధి చేసుకోవడం తప్పు కాదని అదే సమయంలో ఇతర కులాల వారిని లక్ష్యంగా చేసుకొని కించపరచడం, విమర్శించడం, తక్కువగా చేసి మాట్లాడడం సరైన దృక్పథం కాదన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను, స్వేచ్ఛ ను, సమానత్వం, సోదర భావాన్ని కాపాడు కోవాలని, కొందరి స్వార్థ ప్రయోజనాలకు బలికాకుండా కుల మతాలకు అతీతంగా అందరిని గౌరవిస్తూ, కుల వివక్షను వ్యతిరేకిస్తూ, ముందుకు వెళ్లాల్సిన అవసరం ప్రతి పౌరుడుపై ఉందని సున్నితమైన అంశాలలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజలు కుల మతాల విషయాలను కాకుండా తమ హక్కులు అభివృద్ధి, వైద్యం, ఉద్యోగాలు,అవినీతి నిర్మూలన వంటి విషయాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వం పారదర్శకత కోసం కమిషన్లను అథారిటీలను ఏర్పాటు చేసి సమాచార కమిషన్, లోకాయుక్త,మహిళా కమిషన్, హ్యూమన్ రైట్స్ కమిషన్, పోలీస్ కంప్లైంట్ అథారిటీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కమిషన్లను ఏర్పాటు చేయడం మంచి పరిణామమని అన్నారు అవినీతి నిర్మూలన జరగాలంటే ప్రభుత్వంతోపాటు ప్రజలు భాగస్వాములుగా ఉండి కృషి చేయాలని సూచించారు. ప్రతి పౌరుడు చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలని అన్నారు ౾ఆ ఆధ్వర్యంలో వినతి పత్రం: నకిరేకల్ కు విచ్చేసిన సందర్భంగా సమాచార హక్కు వికాస సమితి నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వారికి స్వాగతం పలికి శాలువతో సన్మానించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ చేస్తున్న సేవల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని వినతి పత్రం అందజేసిన సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ యర్రమాద కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గందమల్ల జయంత్, జిల్లా అధ్యక్షులు బైరు సైదులుగౌడ్, పంచిక మహేష్ లు ఉన్నారు.

గంగారం తండా సర్పంచ్ కిరణ్‌కుమార్ ఫిర్యాదుతో కదిలిన హరీశ్‌రావు!

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో నిబంధనల ఉల్లంఘనపై కలెక్టర్‌కు లేఖ.. విచారణ జరిపి అక్రమ కేటాయింపులను నిలిపివేయాలని విజ్ఞప్తి



కారేపల్లి, నవంబర్ 6 (లోకల్ గైడ్ న్యూస్): సింగరేణి మండలం గంగారం తండా గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల వ్యవహారం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘిస్తూ, సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి ఆమోదం లేకుండానే ఇళ్ల కేటాయింపులు చేపడుతున్నారంటూ గంగారం తండా సర్పంచ్ ఎన్. కిరణ్‌కుమార్ చేసిన ఫిర్యాదుపై సిద్దిపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత తన్నీరు హరీశ్‌రావు స్పందించారు. సర్పంచ్ సమర్పించిన వినతిపత్రాన్ని ఖమ్మం జిల్లా కలెక్టర్‌కు పంపిస్తూ నవంబర్ 5న అధికారికంగా లేఖ రాశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో జీవో ఎంఎస్ నెం.33 మార్గదర్శకాలను పాటించడం లేదని, సంబంధిత అధికారుల తీరుతో గ్రామస్థాయి ఇందిరమ్మ కమిటీల ప్రాధాన్యతను పక్కనపెడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్న అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇళ్ల కేటాయింపులు సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి కనీస సమాచారం లేకుండా, వారి ఆమోదం తీసుకోకుండానే జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయని హరీశ్‌రావు తన లేఖలో ప్రస్తావించారు. ఈ వ్యవహారంపై సమగ్రంగా పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న కేటాయింపులను తక్షణమే నిలిపివేసేలా సంబంధిత అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. భవిష్యత్తులో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన అన్ని ప్రక్రియలు జీవో నెం.33 ప్రకారం పారదర్శకంగా జరగాలని, ప్రతి దశలోనూ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి భాగస్వామ్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ కిరణ్‌కుమార్ ఫిర్యాదును ఎమ్మెల్యే హరీశ్‌రావు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో గంగారం తండాలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల వ్యవహారం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఆరోపణలపై జిల్లా యంత్రాంగం ఎలాంటి విచారణ చేపడుతుంది? ఎలాంటి చర్యలు తీసుకుంటుందనే దానిపై గ్రామస్థులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు జానకీపురం క్రీడాకారిణి గద్దల సిరి ఎంపిక

బోనకల్ నవంబర్ 06: లోకల్ గైడ్: పంజాబ్ రాష్ట్రం ఫగ్వారా పట్టణంలోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీలో ఈ నెల 14 వ తేదీ నుండి 21వ తేదీ వరకు జరగనున్న జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ చాంపియన్ షిప్ పోటీలకు బోనకల్ మండలం జానకీపురం గ్రామానికి చెందిన గద్దల సిరి ఎంపికయ్యారు.ఈ ప్రతిష్టాత్మక పోటీలలో గద్దల సిరి తన ప్రతిభను చాటనున్నట్లు జిల్లా టేబుల్ టెన్నిస్ సెక్రటరీఎకోచ్ శ్రీ ఓలేటి సాంబమూర్తి ఒక ప్రకటన లో తెలియజేశారు.ఈ సందర్భంగా సాంబమూర్తి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా నిలకడైన ఆట తీరును కనబరుస్తూ జాతీయ స్థాయి పోటీల్లో విశేష అనుభవం గడించిన గద్దల సిరి ఆకర్షణీయంగా నిలువనున్నదని, నిరంతర సాధనతో క్రీడాకారిణి జాతీయ స్థాయిలో జరిగే ఈ పోటీల్లో మన జిల్లా తరుపున అద్భుత ప్రదర్శన కనబరిచి మెడల్ సాధిస్తుందనే నమ్మకం నాకు ఉందని శ్రీ సాంబమూర్తి పేర్కొన్నారు. జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనటానికి కోచ్ శ్రీ సాంబమూర్తి మెరుగైన శిక్షణ, పోటీలకు అవసరమైన సహాయ సహకారాలు వల్లే టేబుల్ టెన్నిస్ క్రీడలో రాణిస్తున్నామని,ఈ జాతీయ స్థాయి పోటీల్లో ఫలితాలు సాధించడానికి కృషి చేస్తానని క్రీడాకారిణి గద్దల సిరి అన్నారు.ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం నందు క్రీడల అధికారి శ్రీ తుంబూరి సునీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో క్రీడా శిక్షణకు చక్కటి సదుపాయాలు అందిస్తున్నారని సిరి అన్నారు. జాతీయ స్థాయి క్రీడల్లో రాణించి ఖమ్మం జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో చాటాలని క్రీడల అధికారి శ్రీ సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు. టేబుల్ టెన్నిస్ జిలా అధ్యక్షులు బాలసాని విజయ్, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ శ్రీ కూరపాటి ప్రదీప్, డాక్టర్ శ్రీ జంగాల సునీల్ కుమార్,జిల్లా సెక్రటరీఎకోచ్ శ్రీ ఓలేటి సాంబమూర్తి క్రీడాకారిణి సిరి కి శుభాకాంక్షలు తెలియజేశారు.తమ కూతురు జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొనడానికి చక్కటి శిక్షణ ఇచ్చిన కోచ్ శ్రీ సాంబమూర్తి కి సిరి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఓటు ప్రజా స్వామ్యానికి ప్రాణం వంటిది, విధిగా ఓటు హక్కును నమోదు చేద్దాం.

అర్హత కలిగిన పట్టభద్రులు నేడే ఓటరుగా. నమోదు కాండీ..

గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుల శ్రీధర్ రెడ్డి..





లోకల్ గైడ్ న్యూస్ 06 కొండుర్గ్ : అర్హత కలిగిన పట్టభద్రులు ప్రతిఒక్కరు నేడే ఓటరుగా నమోదు చేసుకోవలాని కొండుర్గ్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహిస్తునారు కొండుర్గు మండల కేంద్రంలోనీ,,విశ్వ నాథ్ పూర్ గ్రామంలో ఎమ్మెల్సీ పట్ట బద్రుల ఎన్నికల కోసం అర్హత కలిగిన వారు నూతన ఓటర్ గా ప్రతి ఒక్కరూ విధిగా నమోదు చేసు కోవాలన్నారు ఈ సందర్భంగా కొండుర్గు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎలుగంటి శ్రీధర్ రెడ్డి అవగాహన ప్రచార కార్యక్రమంలో పాల్గొంటూ 2023 అక్టోబర్ 31 లోపల పట్ట బద్రులైన ప్రతి ఒక్కరు విధిగా ఓటరు నమోదు చేసుకోవాలి అని, పట్ట బద్రులైన అందరు తగిన పత్రాలు చదువు కున్న డిగ్రీ పట్టా జిరాక్స్, ఆధార్ జిరాక్స్, పాస్పోర్ట్ ఫోటో, ను మా పార్టీ పట్ట బద్రుల నమోదు ఇన్చార్జిలకు ఇచ్చినా కూడా మేమంతా దగ్గర ఉండి ఆన్లైన్లో నమోదు చేస్తామని, రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ప్రతిపక్ష బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటేనే శాసనమండలిలో ప్రశ్నించే గొంతుకగా అవుతారని, మార్పు కోసం అందరూ సహకరించి ఉత్సాహంగా నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలి అని ప్రచారం చేయడం చేస్తున్నారు..ఈ కార్యక్రమంలోపాల్గొన్న మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఎలుగంటి శ్రీధర్ రెడ్డి,కొండుర్గు గ్రామ కమిటి అధ్యక్షులు కోరుకొండ యాదగిరి, వార్డు సభ్యులు నవీన్,లింగం, గంట్ల రాజు,చెన్నయ్య,కృష్ణ,రాజు,గోపాల్, కృష్ణ, పుట్ట పాటి శ్రీనివాస్,స్వ. మురళీధర్ రెడ్డి రాజేందర్ రెడ్డి, సుండు నర్సింలు, వేముల హరీశ్వర్ రెడ్డి, నాయని రాఘవేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, కుమ్మరి వెంకటయ్య, ఎద్దు శేఖర్, సుండు రవి,రాజు,పి.సంతోష, ఈడిగిరాజు, భూపాల్ గౌడ్, పాల్గొన్నారు.....

ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దళితులకే కేటాయించాలి

వస్పుల జంగయ్యకు అవకాశం కల్పించాలి

దళితుల రాజకీయ ప్రాధాన్యత కోసం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు లండశీ చిన్న జంగయ్య





లోకల్ గైడ్ ఆమనగల్లు, నవంబర్ 6: ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఈసారి దళిత సామాజిక వర్గానికి కేటాయించి సామాజిక న్యాయం కల్పించాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు లండశీ చిన్న జంగయ్య డిమాండ్ చేశారు. మార్కెట్ కమిటీ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు దళితులకు చైర్మన్ పదవిలో అవకాశం దక్కకపోవడం విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లండన్ చిన్న జంగయ్య మాట్లాడుతూ.. రాజకీయ పార్టీలు అధికారంలోకి రావడానికి, ఎన్నికల్లో విజయం సాధించడానికి, ప్రజా ఉద్యమాల్లో దళితులు కీలక పాత్ర పోషిస్తున్నారని, దశాబ్దాలుగా పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్నప్పటికీ పదవుల పంపిణీ సమయంలో తగిన ప్రాధాన్యత కల్పించడం లేదని అన్నారు. గతంలో నాలుగు పర్యాయాలు రెడ్డి సామాజిక వర్గానికి, రెండు పర్యాయాలు బీసీ సామాజిక వర్గానికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కిందని, దళితులకు మాత్రం ఇప్పటివరకు అవకాశం రాలేదని పేర్కొన్నారు.ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వస్పుల జంగయ్యకు ఈసారి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కేటాయించాలని ఆయన ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. సాధారణ కార్యకర్త స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, పీసీసీ సభ్యుడిగా, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్‌గా పార్టీకి సేవలందించిన అనుభవం వస్పుల జంగయ్యకు ఉందని గుర్తుచేశారు. పార్టీ కష్టకాలంలోనూ పార్టీని వీడకుండా నిబద్ధతతో పనిచేసిన ఆయనకు తగిన రాజకీయ గుర్తింపు కల్పించాలని కోరారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాజకీయ పదవుల పంపిణీలో సామాజిక న్యాయం పాటించాలని లండన్ చిన్న జంగయ్య అన్నారు. దళితులకు పదవులు కేటాయించడంలో ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధి ప్రదర్శించాలని, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి ప్రత్యేక చొరవ తీసుకొని వస్పుల జంగయ్యకు అవకాశం కల్పించేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కూడా ఈ అంశాన్ని పరిశీలించాలని కోరారు. ఒకవేళ ఈసారి కూడా దళితులకు అవకాశం కల్పించకపోతే అంబేద్కర్ యువజన సంఘం, ఎమ్మార్పీఎస్, బుడగ జంగాలు సహా 69 దళిత ఉపకులాల సంఘాలన్నీ ఏకతాటిపైకి వచ్చి హక్కుల సాధన కోసం ప్రజాస్వామ్య వద్ధతిలో ఉద్యమిస్తాయని స్పష్టం చేశారు. దళితుల ఐక్యతను చాటుతూ భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. రాబోయే డిసెంబర్ 6న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆమనగల్లు ప్రాంతంలోని దళిత సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఆమనగల్లు అభివృద్ధి, దళితుల రాజకీయ హక్కులు, సామాజిక న్యాయంపై సమగ్రంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని లండశీ చిన్న జంగయ్య వెల్లడించారు. ఈసారైనా ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని దళితులకు కేటాయించి, వస్పుల జంగయ్యకు అవకాశం కల్పించాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు లండశీ చిన్న జంగయ్య ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

ఎండలు పెరుగుతున్న వేళ.. ఆయుష్ మంత్రిత్వ శాఖ సూచనలు..

దేశవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు ప్రమాదకర స్థాయికి చేరుతున్న నేపథ్యంలో కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖతోపాటు ఆరోగ్య సేవల విభాగం ప్రజలకు కీలక సూచనలు జారీ చేసింది. తీవ్రమైన ఎండల ప్రభావం వల్ల డీహైడ్రేషన్, హీట్ ఎగ్జాస్షన్, కండరాల పట్టేయడం, మూర్ఛ, తీవ్రమైన పరిస్థితుల్లో హీట్‌స్ట్రోక్ వంటి ప్రాణాపాయ సమస్యలు తలెత్తే అవకాశముందని హెచ్చరించింది. ముఖ్యంగా తలనిర్భంధం, వాంతులు, తలనొప్పి, గందరగోళం, వేగంగా గుండె కొట్టుకోవడం, గాఢ పసుపు రంగు మూత్రం, అపస్మారక స్థితి వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దని సూచించింది. వేసవిలో దాహం వేయకపోయినా తరచూ నీరు తాగడం చాలా ముఖ్యమని సూచించింది. దాహం లేకపోవడం అంటే శరీరానికి నీరు అవసరం లేదని కాదని స్పష్టం చేసింది. శరీరాన్ని చల్లగా ఉంచేందుకు ఇంట్లో తయారు చేసే సంప్రదాయ పానీయాలను తీసుకోవాలని సూచించింది.



లస్సీ, కొబ్బరి నీళ్లు..

చాస్, లస్సీ వంటి పానీయాలు వేసవిలో శరీరాన్ని చల్లబరచడంలో ఎంతో ఉపయోగపడతాయని తెలిపింది. ఇవి శరీరానికి తేమను అందించడమే కాకుండా జీర్ణక్రియకు కూడా సహాయపడతాయని పేర్కొంది. కొబ్బరి నీరు సహజ ఎలక్ట్రోలైట్స్‌తో నిండిన ఉత్తమ పానీయంగా పేర్కొంది. ఇది శరీరంలో కోల్పోయిన ఖనిజాలను తిరిగి భర్తీ చేయడంలో సహాయపడుతుందని తెలిపింది. నిమ్మరసం వేసవిలో అత్యంత సులభమైన, ప్రభావవంతమైన పానీయమని సూచించింది. కొద్దిగా ఉప్పు కలిపి తీసుకుంటే శరీరంలో ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుతుందని పేర్కొంది. సత్తు పానీయం కూడా వేసవిలో శక్తిని ఇచ్చే చల్లని పానీయంగా సూచించింది. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా ఉపయోగించే ఈ పానీయం శరీర వేడిని తగ్గించడంలో సహాయపడుతుందని తెలిపింది. అలాగే ఆమ్ పన్నా శరీర ఉష్ణోగ్రతను తగ్గించి చెమట ద్వారా కోల్పోయిన లవణాలను భర్తీ చేస్తుందని పేర్కొంది. హీట్ ఎగ్జాస్షన్ నివారణలో ఇది ఉపయోగకరమని తెలిపింది. బేల్ శర్బత్‌ను సహజ శీతల పానీయంగా వివరించింది. ఇది శరీరానికి చల్లదనాన్ని అందించడంలో సహాయపడుతుందని పేర్కొంది.

మజ్జిగ, పుచ్చకాయ..

ఇక దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధి చెందిన నన్నారి పానకం కూడా వేసవిలో ఉపయోగకరమైన పానీయమని తెలిపింది. నన్నారి సిరప్, నిమ్మరసం, సబ్జా గింజలు కలిపి తయారుచేసే ఈ పానీయం శరీరాన్ని తాజాగా ఉంచుతుందని పేర్కొంది. మజ్జిగలో ఉసిరికాయ, కరివేపాకు, అల్లం, సేంద్రీయ ఉప్పు కలిపి తయారు చేసే గూస్‌బెర్రీ బటర్‌మిల్క్ కూడా శరీరానికి చల్లదనాన్ని అందిస్తుందని సూచించింది. వేసవిలో ఎక్కువ నీటి శాతం ఉన్న పండ్లు, కూరగాయలు తీసుకోవాలని సూచించింది. పుచ్చకాయ శరీరాన్ని వెంటనే చల్లబరచడంలో సహాయపడుతుందని తెలిపింది. తర్బూజా కూడా శరీరానికి తేమను అందించే ఉత్తమ పండుగా పేర్కొంది. దోసకాయను సలాడ్, రైతా లేదా నేరుగా ఉప్పుతో తీసుకోవచ్చని, ఇది శరీర ఉష్ణోగ్రతను తగ్గించడంలో సహాయపడుతుందని తెలిపింది.

ద్రాక్ష, కూరగాయలు..

ద్రాక్షలో సహజ చక్కెరలు, నీటి శాతం అధికంగా ఉండటంతో శక్తిని నిలబెట్టడంలో ఉపయోగపడుతుందని పేర్కొంది. కొబ్బరి బొండంలోని మృదువైన తురుము కూడా శరీరానికి చల్లదనాన్ని అందించే పోషకాహారంగా సూచించింది. బూడిద గుమ్మడికాయను ఆయుర్వేదం, సిద్ధ వైద్యంలో చల్లదనాన్ని ఇచ్చే ఆహారంగా భావిస్తారని తెలిపింది. దీన్ని వంటల్లో లేదా పానీయాల రూపంలో తీసుకోవచ్చని సూచించింది. టమాటాలు, లెట్యూస్ వంటి నీటి శాతం అధికంగా ఉండే కూరగాయలను తేలికపాటి ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించింది. అలాగే తీవ్రమైన ఎండల సమయంలో మద్యం, అధిక టీ, కాఫీ, కార్బొనేటెడ్ శీతల పానీయాలు, అధిక చక్కెర కలిగిన డ్రింక్స్, ఎక్కువ నూనెతో చేసిన వంటకాలు, అధిక ప్రోటీన్ ఆహారాలను తగ్గించాలని హెచ్చరించింది. ఇవి శరీరంలో వేడిని పెంచి డీహైడ్రేషన్ సమస్యను మరింత తీవ్రతరం చేసే అవకాశం ఉందని తెలిపింది. సాంప్రదాయ భారతీయ వేసవి ఆహారాలు, పానీయాలు ప్రస్తుత కాలంలో మరింత అవసరమని ఈ మార్గదర్శకాలు స్పష్టం చేస్తున్నాయి.

ఉన్నత విద్యలోనూ ఏఐ

అనుమతిస్తున్న 60% విద్యాసంస్థలు బోధనాంశాల అభివృద్ధికి వినియోగం ఈవై-పార్థనాన్-ఫిక్కీ నివేదికలో వెల్లడి



స్పెషల్ డెస్క్: ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాల్లోనూ విస్తరిస్తున్న కృత్రిమ మేధ(ఏఐ) తాజాగా విద్యార్థుల చదువుల్లోనూ భాగమైంది. దేశంలోని 60 శాతంపైగా ఉన్నత విద్యాసంస్థలు ఏఐ సాధనాలను ఉపయోగించడానికి విద్యార్థులకు అనుమతిస్తున్నట్లు ఈవై-పార్థనాన్-ఫిక్కీ తాజా నివేదిక వెల్లడించింది. ఈ సర్వే ప్రకారం లెర్నింగ్ మెటీరి యల్స్‌ను (బోధనాంశాలు) అభివృద్ధి చేయడానికి జనరేటివ్ ఏఐని ఇప్పటికే 53 శాతం విద్యాసంస్థలు ఉపయోగించడం ప్రారంభించాయి. దేశవ్యాప్తంగా 30 ఉన్నత విద్యాసంస్థలపై చేపట్టిన సర్వే ఆధారంగా ఈ నివేదిక రూపొందింది. ఇందులో విశ్వవిద్యాలయాలు, కళాశాలలు బోధన, పరిపా లనలో ఏఐను ఎలా స్వీకరిస్తున్నాయో వివరించింది. 40 శాతం ఉన్నత విద్యాసంస్థలు ఏఐ-ఆధారిత ట్యూటరింగ్ సిస్టమ్స్, చాట్‌బాట్స్‌ను ఉపయోగిస్తుండగా 39 శాతం సంస్థలు అడాప్టివ్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్స్‌ను వినియోగిస్తున్నాయి. అలాగే 38 శాతం కాలేజీలు ఆటోమేటెడ్ గ్రేడింగ్ కోసం ఏఐని ఉపయోగిస్తున్నాయని అధ్యయనం తెలిపింది. అయితే ప్రభుత్వాల విధివిధానాల మార్గనిర్దేశంలో ఏఐ వినియోగం జరగాలని నివేదిక సూచించింది.

అన్ని విభాగాలలో ఏఐ..

ఉన్నత విద్యారంగంలోని అన్ని రకాల కోర్సుల్లో ఏఐ అక్షరాస్యతను పెంపొందించాలని నివేదిక ప్రతిపాదించింది. విద్యార్థులంతా ఏఐ భావనలు, నీతి, అప్లికేషన్స్‌పై ప్రాథ మిక అవగాహనను అలవర్చు కోవాలని సూచించింది. ఇందులో డిజిటల్ నైపుణ్యాలు, విమర్శనాత్మక ఆలోచన, డేటా వినియోగం తదితర అంశాలపై నైతిక అవగాహన కల్పించాలని నివేదిక వివరించింది. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్ (స్టెమ్) ప్రోగ్రామ్స్‌లో మెషీన్ లెర్నింగ్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, రోబోటిక్స్ వంటి అధునా తన కంటెంట్‌ను ప్రధాన పాఠ్యాంశాల్లో ప్రవేశపెట్టడం ముఖ్యమని నివేదిక అభిప్రాయపడింది. భారతీయ గ్రాడ్యుయేట్లను కేవలం ఏఐ వినియోగదారులుగానే కాకుండా ఏఐ సృష్టికర్తలు, ఆవిష్కర్తలుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని నివేదిక సూచించింది.

శిక్షణ, మౌలిక వసతులకు..

విద్యార్థుల్లో ఏఐపట్ల ఉత్సాహం అధికంగా ఉన్న ప్పటికీ ఏఐ బోధకులు ఆ స్థాయిలో లేకపోవడం సవా ల్‌గా మారిందని నివేదిక పేర్కొంది. అధ్యాపకులను సన్నద్ధం చేయడం, డిజిటల్ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం తక్షణ అవసరాలని పేర్కొంది. ఏఐ స్వీకరణను సమర్థంగా తదుపరి స్థాయికి తీసుకెళ్లడానికి విద్యాసంస్థలు అధ్యాపకులకు శిక్షణ, మౌలికవసతుల మెరుగుదల కోసం పెట్టుబడి పెట్టాలని సిఫార్సు చేసింది. ఈ అంశాలు కార్యరూపం దాలిస్తే ప్రపంచవ్యాప్తంగా ఏఐ ఆధారిత విజ్ఞానం, ఆవిష్కరణల్లో భారత్ ముందంజలో ఉంటుందని నివేదిక వివరించింది. ఉన్నత విద్యాసంస్థలు ఏఐ%-%ఆధారిత కార్యకలాపాల వైపు ముందుకు సాగుతున్నప్పటికీ ఆవిష్కరణలు, సమగ్రత మధ్య సమతూకం పాటించడం సవాలేనని అధ్యయన నివేదిక అభిప్రాయపడింది.

వేసవి కాలంలో శరీరాన్ని చల్లబరిచే అద్భుతమైన పదార్థం ఇది.. కానీ జాగ్రత్తగా తీసుకోవాల్సిందే..

వేసవి కాలం కావడంతో శరీరానికి చల్లదనం ఇచ్చే ఆహారాలు, పానీయాల వినియోగం పెరుగుతోంది. శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే సంప్రదాయ పదార్థాల్లో గోండ్ కతీరా కూడా ఒకటి. సహజసిద్ధమైన ఈ గమ్‌ను చాలామంది శర్బత్‌లు, మిఠాయిలు, కూలింగ్ డ్రింక్స్‌లో ఉపయోగిస్తుంటారు. శరీరాన్ని చల్లగా ఉంచడంలో, హైడ్రేషన్ మెరుగుపరచడంలో ఇది సహాయపడుతుంది. అయితే గోండ్ కతీరాను సరైన సమయంలో, సరైన మోతాదులో తీసుకోవడం చాలా ముఖ్యమని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. పోషకాహార నిపుణుల ప్రకారం, గోండ్ కతీరాను ఉదయం ఖాళీ కడుపుతో లేదా మధ్యాహ్నానికి ముందు సమయంలో తీసుకోవడం ఉత్తమం. ముఖ్యంగా వేసవిలో దీనిని రోజులో తొందరగా తీసుకోవడం వల్ల శరీరానికి చల్లదనం ఎక్కువగా అందుతుందని చెబుతున్నారు. రాత్రి సమయంలో లేదా అధిక మోతాదులో తీసుకుంటే జీర్ణక్రియ మందగించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా సున్నితమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారికి ఇది భారంగా అనిపిస్తుందని పేర్కొంటున్నారు.



సరైన విధంగా నానబెట్టాలి..

గోండ్ కతీరా నీటిలో నానిన తర్వాత జెల్‌లా మారుతుంది. ఇదే దాని చల్లదనానికి ప్రధాన కారణం. అయితే ఈ జెల్ ఆకృతి కొందరిలో జీర్ణక్రియను నెమ్మదింపజేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే దీన్ని సరైన విధంగా తీసుకోవడం అవసరమని సూచిస్తున్నారు. గోండ్ కతీరాను తీసుకునే ముందు ఒకటి నుంచి రెండు టీ స్పూన్ల మోతాదులో రాత్రంతా నీటిలో నానబెట్టాలని సూచిస్తున్నారు. తరువాత తయారైన జెల్‌లో ఒకటి నుంచి రెండు టేబుల్ స్పూన్ల వరకు తీసుకోవచ్చు. దీన్ని తగినంత ద్రవాలతో కలిపి తీసుకోవడం మంచిదని చెబుతున్నారు. అయితే పొడిగా నేరుగా తినకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాగే గోండ్ కతీరా అందరికీ ఒకేలా అనుకూలించదని కూడా నిపుణులు చెబుతున్నారు. కడుపు ఉబ్బరం, ఐబీఎస్, తరచుగా గ్యాస్ సమస్యలు ఉన్నవారు జాగ్రత్తగా తీసుకోవాలని సూచిస్తున్నారు. అలాగే తక్కువ బీపీ ఉన్నవారు, ఇప్పటికే అధిక ఫైబర్ ఆహారం తీసుకునేవారు, జీర్ణక్రియ నెమ్మదిగా ఉండేవారు కూడా మోతాదుపై శ్రద్ధ పెట్టాలని చెబుతున్నారు. రోజంతా తక్కువ నీరు తాగే అలవాటు ఉన్నవారికి కూడా ఇది అసౌకర్యం కలిగించే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు.

భారీ భోజనం తరువాత వద్దు..

అనారోగ్యం నుంచి కోలుకుంటున్నవారు లేదా ఆకలి తక్కువగా ఉన్నవారు కూడా దీన్ని జాగ్రత్తగా తీసుకోవాలని సూచిస్తున్నారు. కొంతమంది మహిళలకు పీరియడ్స్ సమయంలో గోండ్ కతీరా తీసుకుంటే అధిక చల్లదనం కారణంగా అసౌకర్యంగా అనిపించే అవకాశం ఉంటుందని నిపుణులు వివరిస్తున్నారు. వ్యాయామానికి ముందు, భారీ భోజనం చేసిన వెంటనే లేదా మందులతో పాటు గోండ్ కతీరా తీసుకోవద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా మందులు తీసుకునే సమయానికి గోండ్ కతీరా మధ్య కనీసం రెండు నుంచి మూడు గంటల గ్యాప్ ఉండాలని సూచిస్తున్నారు. సరైన మోతాదులో, సరైన సమయంలో తీసుకుంటే గోండ్ కతీరా వేసవిలో శరీరానికి చల్లదనం అందించే మంచి సహజ పదార్థంగా ఉపయోగపడుతుంది. అయితే వ్యక్తిగత జీర్ణక్రియ, నీటి వినియోగం, ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తీసుకోవడం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.


మీ చర్మం ఆరోగ్యంగా ఉండడంతోపాటు ముఖ సౌందర్యం పెరగాలంటే.. రోజూ ఈ పండ్లను తినాలి..!

చర్మం మృదువుగా, తేమగా ఉండడంతోపాటు సురక్షితంగా ఉండాలని, కాంతివంతంగా మారి మెరవాలని చాలా మంది కోరుకుంటుంటారు. అందులో భాగంగానే చర్మ సంరక్షణకు అనేక మార్గాలను అనుసరిస్తుంటారు. కొందరు బ్యూటీ పార్లర్ చికిత్సలను తీసుకుంటారు. ఇంకా కొందరు ఇంట్లోనే పలు చిట్కాలను పాటిస్తుంటారు. అయితే చర్మ సౌందర్యం, సంరక్షణ కోసం ఆయా చికిత్సలను, చిట్కాలను పాటించడం సరైందే అయినప్పటికీ ఆహారం విషయంలోనూ మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. మనం తినే ఆహారం సరిగ్గా ఉంటేనే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మ సంరక్షణకు ఆహారం కూడా చాలా ముఖ్యమైందే అన్న విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలి. ఈ క్రమంలోనే పలు రకాల పండ్లను రోజువారీ ఆహారంలో భాగం చేసుకుంటే దాంతో చర్మాన్ని సురక్షితంగా ఉంచుకోవచ్చు. ఇక ఆ పండ్లు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.



బెర్రీలు, సిట్రస్ ఫలాలు..

స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్ బెర్రీల వంటి బెర్రీ పండ్లను రోజూ తింటుంటే చర్మాన్ని సురక్షితంగా ఉంచుకోవచ్చు. ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. ఇవి చర్మాన్ని దృఢంగా మార్చి యవ్వనంగా ఉండేలా చేస్తాయి. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల వల్ల ఫ్రీ రాడికల్స్ తొలగిపోతాయి. దీని వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో వృద్ధాప్య ఛాయలు మనం నిత్యం అనేక రకాల వంటల్లో వేస్తూనే ఉంటాం. ముఖ్యంగా మసాల వంటకాల్లో అల్లాన్ని ఎక్కువగా ఉపయోగిస్తారు. అల్లంను వేయడం వల్ల వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఆయుర్వేద ప్రకారం అల్లంలో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. కనుక అల్లాన్ని నేరుగా తినమని లేదా అల్లం రసం సేవించాలని వైద్యులు సూచిస్తుంటారు. అయితే అల్లం ఘాటుగా ఉంటుంది కనుక దీన్ని కొందరు నేరుగా తినలేరు. కానీ అల్లాన్ని పాలలో వేసి మరిగించి కూడా తీసుకోవచ్చు. ఇలా తీసుకున్నా కూడా ఆరోగ్యకర ప్రయోజనాలు కలుగుతాయి. అల్లం, పాలు కాంబినేషన్ చాలా శక్తివంతంగా పనిచేస్తుంది. ఈ మిశ్రమం అనేక లాభాలను అందిస్తుంది. అల్లం పాలను రోజూ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. పలు వ్యాధులు సైతం అవుతాయి.



సీజనల్ వ్యాధులకు..

అల్లంలో శక్తివంతమైన కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. అందువల్ల అల్లం పాలను సేవిస్తుంటే జీర్ణాశయ ఎంజైమ్‌లు, జీర్ణ రసాలు ఉత్పత్తి అవుతాయి. దీని వల్ల మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి తగ్గుతుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి జీర్ణ సమస్యల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. పొట్టలో ఉండే పండ్లలో యాంటీ ఏజింగ్ గుణాలు అసౌకర్యం తొలగిపోతుంది. అల్లంలో జింజరాల్ అనే శక్తివంతమైన బయో యాక్టివ్ సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకంగా పనిచేస్తుంది. దీని వల్ల శరీరంలోని వాపులను తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా కీళ్ల నొప్పులు తగ్గుతాయి. ఒళ్లు నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఈ సీజన్‌లో చాలా మందికి దగ్గు, జలుబు, ఫ్లూ వంటి సమస్యలు వస్తుంటాయి. వాతావరణం చల్లగా ఉండడం వల్ల ఈ సమస్యలు వస్తాయి. కానీ అల్లం వల్ల ఈ సమస్యలకు చెక్ పెట్టవచ్చు. అల్లం పాలను తాగుతుంటే గొంతులో గరగర, గొంతు సమస్యలు, గొంతు నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ముక్కు దిబ్బడ తొలగిపోతుంది. శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది.

గుండె ఆరోగ్యానికి..


అల్లంలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉన్న కారణంగా అల్లం పాలను సేవిస్తుంటే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారి రోగాలు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. వికారంగా ఉండడం, వాంతికి వచ్చినట్లు అనిపించడం, ప్రయాణాల్లో వాంతులు అవడం వంటి సమస్యలు ఉన్నవారు అల్లం పాలను తాగుతుంటే వెంటనే ఉపశమనం లభిస్తుంది. ఈ పాలను తాగడం వల్ల నిద్రలేమి సైతం తగ్గిపోతుంది. పాలలో ఉండే ట్రిప్టోఫాన్ అనే అమైనో యాసిడ్ నిద్రను ప్రేరేపిస్తుంది. కనుక రాత్రి పూట ఈ పాలను తాగితే ఎంతో మేలు జరుగుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. అల్లం పాలను రోజూ సేవిస్తుంటే కొలెస్ట్రాల్ లెవల్స్, బీపీ తగ్గుతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఈ మిశ్రమంలో ఉండే పొటాషియం బీపీని తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది.

ఇలా తయారు చేయండి..

ఇక అల్లం పాలను చాలా సులభంగా తయారు చేయవచ్చు. అందుకు గాను ఒక పాత్రలో పాలను తీసుకుని అందులో తురిమిన అల్లం వేసి 4 నుంచి 5 నిమిషాల పాటు బాగా మరిగించాలి. అనంతరం అందులో నల్ల మిరియాల పొడి, దాల్చిన చెక్క పొడి వేయాలి. తరువాత స్టవ్ ఆర్పి పాత్రను దించుకోవాలి. అనంతరం అందులో బెల్లం పొడి వేసి బాగా కలపాలి. అవసరం అనుకుంటే అందులో డ్రై ఫ్రూట్స్ లేదా కుంకుమ పువ్వును కలుపుకోవచ్చు. దీంతో పాలు రుచిగా ఉంటాయి. ఇక అలా తయారైన అల్లం పాలను గోరు వెచ్చగా ఉండగానే తాగేయాలి. దీంతో అనేక లాభాలు కలుగుతాయి. అయితే అల్లంను తాజాగా ఉండేలా చూసుకోవాలి. ఈ మిశ్రమాన్ని మరీ అతిగా మరిగించకూడదు. అవసరం అనుకుంటే యాలకుల పొడి కూడా కలుపుకోవచ్చు. ఇక పొట్టలో ఎల్లప్పుడూ అసౌకర్యంగా ఉండేవారు, విరేచనాలు అవుతున్నవారు, రక్తాన్ని పలుచగా చేసే మందులను వాడుతున్న వారు, అలర్జీలు ఉన్నవారు, గర్భిణీలు, మొటిమలు, ఇతర చర్మ సమస్యలు ఉన్నవారు ఈ పాలను తాగకూడదు.

దేశంలో భానుడి ఉగ్రరూపం.. రానున్న వారం రోజులూ తీవ్ర వడగాలులు..!

దేశంలో భానుడు తన ఉగ్రరూపం చూపిస్తున్నాడు. చాలా ప్రాంతాల్లో ఉదయం ఎనిమిది గంటల నుంచే ఎండలు భగభగ మండుతున్నాయి. జనం ఇళ్ల నుంచి అడుగు బయటపెట్టాలంటే భయంతో వణికిపోతున్నారు. అత్యవసర పనులు ఉంటే తప్ప ఇళ్లకే పరిమితం అవుతున్నారు. రానున్న వారం రోజులపాటు కూడా తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. రెండు తెలుగు రాష్ట్రాలు సహా వాయవ్య, మధ్య, తూర్పు భారత్‌లోని పలు మైదాన ప్రాంతాల్లో వడగాలులు వీస్తాయని అంచనావేసింది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, రాజస్థాన్‌లలోని పలు ప్రాంతాల్లో వడగాలులు వీస్తాయని ఐఎండీ వెల్లడించింది. విదర్భ, ఆంధ్రాలోని తీరప్రాంతం, యానాం, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒడిశా, తెలంగాణ, జమ్మూకశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలోనూ వడగాలులు వీచే అవకాశముందని తెలిపింది. శుక్రవారం ఉదయం దాదాపు 11 గంటల సమయానికి నమోదైన ఉష్ణోగ్రతల ప్రకారం.. ప్రపంచంలోనే 50 అత్యంత వేడి నగరాల్లో భారత్‌లోనే ఉన్నాయి. ఎయిర్‌క్వాలిటీ ఇండెక్స్ ఈ గణాంకాలను వెల్లడించింది.తెలంగాణ సమాచారం జాబితాలోని సగం నగరాలు ఉత్తరప్రదేశ్‌లోనివే కావడం గమనార్హం. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, బీహార్, తెలంగాణ, హర్యానా, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలూ ఇందులో ఉన్నాయి.



అల్లాన్ని నేరుగా తినలేరా..? అయితే అల్లం పాలను తయారు చేసి తాగండి.. ఎన్నో లాభాలను పొందవచ్చు..!



RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

వారణాసి కోసం దేవర సెట్స్ ?





సూపర్‌స్టార్ మహేష్ బాబు మరియు దర్శక ధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో రాబోతున్న 'వారణాసి' సినిమాపై రోజురోజుకు అంచనాలు పెరుగుతున్నాయి. ఈ సినిమాకు సంబంధించి ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ ఫిలిం నగర్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. తాజా సమాచారం ప్రకారం వారణాసి టీమ్ ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ 'దేవర' సినిమా కోసం వాడిన టెక్నికల్ బ్యాక్‌డ్రాప్‌ను ప్రత్యేకంగా అండర్ వాటర్/వాటర్ సెట్స్ వినియోగించబోతున్నట్లు తెలుస్తుంది. 'దేవర' సినిమాలోని సముద్రపు సన్నివేశాల కోసం హైదరాబాద్‌లోని శంషాబాద్ వద్ద భారీ వాటర్ ట్యాంక్ సెట్‌ను, బ్లూ మ్యాట్ టెక్నాలజీతో రూపొందించారు. ఇప్పుడు అదే సెట్‌ను 'వారణాసి'లో గంగా నది నేపథ్యంలో వచ్చే కీలక సన్నివేశాల కోసం రీ-డిజైన్ చేసి వాడుతున్నట్లు తెలుస్తోంది. నిజానికి ఈ షెడ్యూల్ విదేశాల్లో జరగాల్సి ఉంది. కానీ ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయ ప్రయాణాలు రిస్క్ అని భావించిన రాజమౌళి, తెలివిగా ప్లాన్ మార్చి హైదరాబాద్‌లోనే షూటింగ్ కొనసాగిస్తున్నారు. ఈ సెట్‌లో మహేష్ బాబుపై భారీ రివర్ ఛేజ్ మరియు కొన్ని హై-టెక్ యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. 'దేవర'లో వాడిన అడ్వాన్స్‌డ్ సినిమాటోగ్రఫీ టెక్నిక్స్ మరియు వాటర్ షూట్ ఎక్స్‌పర్టీస్‌ను ఈ షెడ్యూల్ కోసం ఉపయోగిస్తున్నట్లు సమాచారం.





ఆ ఇమేజ్‌ను మోయడం ఒక భారం..
అలాంటి హీరోలను చూస్తే జాలేస్తుంది: నాని

'మాస్ హీరో' ట్యాగ్ కోసం తాను పాకులాడటం లేదని స్పష్టం చేసిన నాని

'దసరా' తర్వాత 'హాయ్ నాన్న' చేయడమే తన వైఖరికి నిదర్శనమన్న హీరో

భవిష్యత్తులో భారీ చిత్రాలు చేసినా, ఒకే రకమైన ఇమేజ్‌లో ఇరుక్కోనని వెల్లడి

'ది ప్యారడైజ్' వంటి భారీ యాక్షన్ చిత్రంతో విజయం అందుకున్నప్పటికీ, తనకు 'మాస్ హీరో' ట్యాగ్ పై ఆసక్తి లేదని నేచురల్ స్టార్ నాని స్పష్టం చేశారు. ఆ ఇమేజ్‌ను నిలబెట్టుకోవడానికి నిరంతరం శ్రమించే నటులను చూస్తే తనకు జాలేస్తుందని ఆయన అన్నారు. 'హాలీవుడ్ రిపోర్టర్' ఇండియాకు ఇచ్చిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో నాని ఈ వ్యాఖ్యలు చేశారు. "నా సినిమాల ఎంపికను చూస్తేనే ఆ విషయం స్పష్టంగా తెలుస్తుంది కదా? 'దసరా' తర్వాత నేను 'హాయ్ నాన్న' లాంటి ఫీల్ గుడ్ సినిమా చేశాను. ఇప్పుడు 'బ్లడీ రోమియో' తర్వాత కూడా ఒక సున్నితమైన ప్రేమకథను చేస్తున్నాను. నా ఎంపికలు ఎప్పుడూ మాస్ ఇమేజ్ కోసం ఉన్నట్లు సూచించలేదు" అని నాని వివరించారు. మాస్ హీరో ఇమేజ్ వల్ల విపరీతమైన ఒత్తిడి ఉంటుందని నాని అభిప్రాయపడ్డారు. "ఆ ఇమేజ్ కోరుకునే వారు నిరంతరం భారీ చిత్రాలు చేయాల్సి ఉంటుంది. మనసుకు నచ్చిన కథలను ఎంచుకునే స్వేచ్ఛ ఉండదు. ఎన్నో లెక్కలు వేసుకోవాలి. అలాంటి భారాన్ని నేను మోయాలనుకోవడం లేదు" అని ఆయన అన్నారు. అయితే, ఒక నటుడిగా 'ది ప్యారడైజ్' కంటే పెద్ద, భారీ చిత్రాలు చేసే అవకాశం ఉందని, కానీ ఒకే రకమైన పాత్రలకు పరిమితం కాకుండా విభిన్నమైన సినిమాలు చేస్తూనే ఉంటానని ఆయన తేల్చిచెప్పారు. తెలుగు చిత్ర పరిశ్రమలో 18 ఏళ్లుగా తాను ఉన్న స్థానం పట్ల పూర్తి సంతృప్తిగా ఉన్నానని, ఇంతకంటే పెద్ద స్టార్ అవ్వాలనే ఆశ తనకు లేదని నాని పేర్కొన్నారు. ఓపెనింగ్స్, ఇమేజ్ కంటే మంచి చిత్రాలకే తాను ఎక్కువ విలువిస్తానని ఆయన స్పష్టం చేశారు.

నిజంగా రాముడే దిగొచ్చాడా అనుకున్నా!



బాలీవుడ్ లో అత్యంత భారీ బడ్జెట్‌తో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోన్న చిత్రం -రామాయణ్-. నితేష్ తివారీ దర్శకత్వంలో రూపొందుతున్న పౌరాణిక గాథపై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ముఖ్యంగా సినిమాలో శ్రీరాముడిగా రణబీర్ కపూర్ నటిస్తుండటంతో ఆయన పాత్ర ఎలా ఉండబోతుందా అని ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో సెట్‌లో రణబీర్‌ను రాముడి గెటప్‌లో చూసిన నటి సురభి దాస్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. - అత్యంత క్రూరమైన మృణాల్‌ని చూపిస్తాడట! సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్న సురభి దాస్ షూటింగ్ సెట్‌లో రణబీర్ కపూర్‌ను చూసిన మొదటి క్షణాన్ని గుర్తు చేసుకున్నారు. రణబీర్ రాముడి గెటప్‌లో నడుచుకుంటూ వస్తుంటే ఒక్క క్షణం తాను తన కళ్ళను తానే నమ్మలేకపోయానని వెల్లడించారు. -నిజంగా ఆ శ్రీరాముడే సాక్షాత్తు భూమి మీదకు దిగి వచ్చాడా అన్నంత గొప్పగా రణబీర్ ఆహార్యం ఉందని మనసులో అనుకున్నాను. ఆయన కళ్ళలో ప్రశాంతత, గంభీరమైన రూపం చూసి తాను మంత్రముగ్ధురాలినయ్యానని పేర్కొన్నారు. - ఆలస్యమవుతున్న సర్దార్ 2 రిలీజ్ లేట్.. అసలు కారణం ఏమిటి? రణబీర్ కపూర్ ఈ పాత్ర కోసం ఎంతగానో శ్రమిస్తున్నారు. కేవలం బాహ్యరూపం మాత్రమే కాకుండా? శ్రీరాముడి వ్యక్తిత్వాన్ని ఆకళింపు చేసుకోవడానికి మాంసాహారాన్ని మానేసి, మద్యానికి దూరంగా ఉంటూ కఠినమైన నియమాలు పాటిస్తున్నారు. ఈ క్రమశిక్షణే ఆయన ముఖంలో ప్రత్యేకమైన తేజస్సును తీసుకువచ్చిందని, అది సెట్‌లోని అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోందని సురభి వ్యాఖ్యానించారు. నటుడిగా రణబీర్ తనను తాను మలుచుకున్న తీరు అద్భుతమని ఆమె కొనియాడారు. - టెక్ గురూ సంచలనం: టాలీవుడ్ నిర్మాతలు భయపడుతున్నారు! దర్శకుడు నితేష్ తివారీ ఈ చిత్రంలోని ప్రతి పాత్రను, ప్రతి సన్నివేశాన్ని అత్యంత సహజంగా, భక్తిభావం ఉట్టిపడేలా తీర్చిదిద్దుతున్నారు. విజువల్ ఎఫెక్ట్స్ , సెట్స్ పరంగా ఎక్కడా రాజీ పడకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో రామాయణ్ రూపొందుతోంది. ఇప్పటికే సోషల్ మీడియాలో లీక్ అయిన కొన్ని ఫోటోలు రణబీర్ లుక్‌పై పాజిటివ్ వైబ్స్‌ను క్రియేట్ చేయగా తాజాగా సురభి దాస్ చెప్పిన విషయాలు అభిమానుల్లో ఉత్కంఠను మరింత పెంచాయి. శ్రీరాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి నటిస్తోన్న ఈ సినిమా భారతీయ సినీ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. - ఇష్టమైన ప్లాట్ ను పైలెట్ కు అద్దెకు ఇచ్చిన హీరో! ఒక నటుడు తన పాత్రలో ఎంతగా లీనమైతే సెట్‌లోని తోటి నటీనటులు కూడా అంతటి ఆశ్చర్యానికి లోనవుతారో చెప్పడానికి సురభి దాస్ మాటలే నిదర్శనం. అలాగే సినిమాలో రణబీర్ కపూర్ - సాయి పల్లవిల మధ్య కెమిస్ట్రీ కూడా అద్భుతంగా పండనుందని సురభి దాస్ హింట్ ఇచ్చారు. వీరిద్దరూ ఆయా పాత్రల కోసం ప్రాణం పెట్టి నటిస్తున్నారని, సెట్‌లో వారి మధ్య జరిగే సంభాషణలు మరియు భావోద్వేగ సన్నివేశాలు ప్రేక్షకులను ఒక సరికొత్త లోకానికి తీసుకెళ్తాయని

అత్యంత క్రూరమైన మృణాల్‌ని చూపిస్తాడట!

ప్రస్తుతం అనురాగ్ కశ్యప్ కేవలం దర్శకత్వానికే పరిమితం కాకుండా..
నటుడిగా కూడా దక్షిణాదిన బిజీగా మారుతున్నారు.




టాలీవుడ్‌లో -సీతారామం-, -హాయ్ నాన్న- వంటి సినిమాలతో పద్ధతిగా.. సున్నితంగా కనిపించే పాత్రలకే పరిమితమైన మృణాల్ ఠాకూర్‌ను భవిష్యత్తులో అత్యంత క్రూరమైన- తీవ్రమైన పాత్రలో చూపించబోతున్నట్లు ప్రముఖ దర్శకుడు అనురాగ్ కశ్యప్ హింట్ ఇచ్చారు. మృణాల్ కోసం ఒక సరికొత్త.. అసాధారణమైన కథాంశం తన దగ్గర ఉందని ఈ నటిలోని నటనను మరో కోణంలో ఆవిష్కరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఆయన పేర్కొన్నారు. ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ కావడంతో కొందరు నెటిజన్లు సరదాగా --మృణాల్ కెరీర్‌ను అనురాగ్ మార్చేయబోతున్నారు-- అంటూ కామెంట్స్ చేస్తున్నారు.- రెండేళ్ల వరకూ కెప్టెన్ కుర్చీకి దూరంగా!ప్రస్తుతం అనురాగ్ కశ్యప్ కేవలం దర్శకత్వానికే పరిమితం కాకుండా.. నటుడిగా కూడా దక్షిణాదిన బిజీగా మారుతున్నారు. ఇటీవల విడుదలైన -డెకాయిట్- చిత్రంలో అతడి రియలిస్టిక్ నటనకు విమర్శకుల నుంచి ప్రశంసలు దక్కుతున్నాయి. దక్షిణాదిన ఆయన పోషించిన నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. తెలుగులో కూడా ఆయనకు క్రేజ్ పెరుగుతుండటంతో టాలీవుడ్‌లో మరిన్ని క్రేజీ ప్రాజెక్టుల్లో ఆయన భాగం కాబోతున్నారని సమాచారం. ముఖ్యంగా గ్యాంగ్‌స్టర్ డ్రామాల్లో అతడి విలక్షణమైన బాడీ లాంగ్వేజ్‌కు దర్శకులు ప్రాధాన్యతనిస్తున్నారు. - నిజంగా రాముడే దిగొచ్చాడా అనుకున్నా! దక్షిణాదిన తమిళ చిత్ర పరిశ్రమలో కూడా అనురాగ్ కశ్యప్ తనదైన ముద్ర వేస్తున్నారు. ఇప్పటికే విజయ్ సేతుపతి -మహారాజా- వంటి చిత్రాల్లో విలన్‌గా మెప్పించిన ఆయన మరికొన్ని భారీ తమిళ సినిమాల్లో కీలక పాత్రలకు సంతకం చేశారు. అలాగే మలయాళ చిత్రాల్లోనూ ఆయన ప్రవేశం ఉంటుందని టాక్ వినిపిస్తోంది. ఒకవైపు బాలీవుడ్‌లో కల్ట్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఉంటూనే మరోవైపు సౌత్ సినిమాల్లో నటుడిగా తన రెండో ఇన్నింగ్స్‌ను అద్భుతంగా కొనసాగిస్తున్నారు. - ఆలస్యమవుతున్న సర్దార్ 2 రిలీజ్ లేట్.. అసలు కారణం ఏమిటి? ఇక మృణాల్ ఠాకూర్ కెరీర్ విషయానికి వస్తే... ఈ ట్యాలెంటెడ్ బ్యూటీ ప్రస్తుతం పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులతో బిజీగా ఉంది. తెలుగులో నాని, విజయ్ దేవరకొండ వంటి హీరోలతో నటించిన తర్వాత ఇప్పుడు బాలీవుడ్ - సౌత్ మధ్య బ్యాలెన్స్ చేస్తోంది. ఇటీవల దేవగన్ సరసన నటించిన -సన్ ఆఫ్ సర్దార్ 2- కూడా విడుదలైంది. కొన్ని తమిళ ప్రాజెక్టులు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా.. నటనకు ప్రాధాన్యత ఉన్న వైవిధ్యమైన పాత్రలను మృణాల్ ఎంచుకుంటోంది. - టెక్ గురూ సంచలనం: టాలీవుడ్ నిర్మాతలు భయపడుతున్నారు! మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం తన కెరీర్‌లో అత్యంత బిజీ దశలో ఉంది, ఆమె చేతిలో వైవిధ్యమైన హిందీ ప్రాజెక్టులు ఉన్నాయి. వరుణ్ ధావన్ సరసన దేవిడ్ ధావన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న -హై జవానీ తో ఇష్క్ హోనా హై- ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉండగా.. ఇందులో సరికొత్త గ్లామరస్ రోల్‌లో కనిపించబోతోంది. అలాగే ఎంతో కాలంగా నిరీక్షిస్తున్న సస్పెన్స్ థ్రిల్లర్ -పూజా మేరీ జాన్- ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులను జరుపుకుంటోంది. ఇందులో మృణాల్ టైటిల్ పాత్రను పోషిస్తోంది. వీటితో పాటు 2027లో విడుదలకు సిద్ధమవుతున్న -రాకా- అనే భారీ ప్రాజెక్టులో బన్నీతో కలిసి నటిస్తోంది. ఈ భారీ చిత్రాలు మృణాల్ ను గ్లామ్ బిజ్ లో మరింత సుస్థిరమైన స్థానంలో నిలబెడతాయని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అంతేకాదు... అనురాగ్ కశ్యప్ వంటి దర్శకుడు మృణాల్‌ను -బ్రూటల్-గా చూపిస్తానంటే తన కెరీర్‌లో అదొక మేలిమలుపు కావడం ఖాయం. ఒక క్లాసిక్ బ్యూటీగా పేరు తెచ్చుకున్న మృణాల్..అనురాగ్ ప్రపంచంలో క్రూరమైన పాత్రలో ఎలా ఒదిగిపోతుందో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ కాంబినేషన్ సెట్స్ పైకి వెళ్తే వినోద రంగంలో అది మరో సంచలనమే అవుతుంది.



మైసూరులో కీలక షెడ్యూల్..
'దాదా' షూటింగ్‌లో తిరిగి అడుగుపెట్టిన బాలయ్య

గాయం నుంచి పూర్తిగా కోలుకున్న బాలకృష్ణ



నటసింహం నందమూరి బాలకృష్ణ గాయం నుంచి పూర్తిగా కోలుకుని మళ్లీ సినిమా సెట్స్‌లో అడుగుపెట్టారు. ప్రస్తుతం ఆయన, దర్శకుడు గోపీచంద్ మలినేనితో చేస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'దాదా' షూటింగ్‌లో పాల్గొన్నారు. కర్ణాటకలోని మైసూరులో ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే గాయం కారణంగా శస్త్రచికిత్స చేయించుకుని విరామం తీసుకున్న బాలకృష్ణ, ఇప్పుడు పూర్తి ఉత్సాహంతో తిరిగి చిత్రీకరణలో చేరారు. చిత్ర యూనిట్ వర్గాల సమాచారం ప్రకారం.. మైసూరులో జరుగుతున్న ఈ షెడ్యూల్ చాలా కీలకమైంది. ఇందులో ప్రధానంగా టాకీ పార్ట్‌తో పాటు బాలకృష్ణ, ఇతర ముఖ్య నటీనటులపై కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఈ షెడ్యూల్‌తో సినిమా నిర్మాణంలో ఒక ముఖ్యమైన దశ పూర్తవుతుందని మేకర్స్ భావిస్తున్నారు. బాలకృష్ణ పూర్తి ఆరోగ్యంతో తిరిగిరావడంతో చిత్ర యూనిట్‌లో కొత్త జోష్ నెలకొంది. గతంలో కాకినాడలో ఈ సినిమాకు సంబంధించిన ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తున్న సమయంలో బాలకృష్ణ కండరానికి స్వల్ప గాయమైన విషయం తెలిసిందే. వైద్యుల సలహా మేరకు ఆయన పూర్తిస్థాయిలో కోలుకోవడానికి ఒక చిన్న శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆ సమయంలో నిర్మాణ సంస్థ వృద్ధి సినిమాస్ ఓ ప్రకటన విడుదల చేస్తూ, బాలకృష్ణ ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలోనే సెట్స్‌కు తిరిగి వస్తారని అభిమానులకు భరోసా ఇచ్చింది. చెప్పినట్టుగానే, ఆయన ఇప్పుడు పూర్తి ఆరోగ్యంతో షూటింగ్‌లో చేరారు. 'వీరసింహారెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో 'దాదా'పై సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. బాలకృష్ణను పవర్‌ఫుల్ మాస్ అవతార్‌లో చూపిస్తూ, స్టైలిష్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ఈ చిత్రంలో మంచు మనోజ్, కాజల్ అగర్వాల్ కీలక పాత్రల్లో నటిస్తుండటం విశేషం. ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తుండగా, అరవింద్ ఎస్ కశ్యప్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. సాయి మాధవ్ బుర్రా పదునైన సంభాషణలు రాస్తున్నారు. ఈ సినిమాను డిసెంబర్ 24న క్రిస్మస్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

సంక్రాంతికి సీనియర్ హీరోల మధ్య వార్!

మరోవైపు నందమూరి బాలకృష్ణ - గోపీచంద్ మలినేని కాంబినేషన్ కూడా సంక్రాంతి రేసులోకి వచ్చేందుకు సిద్ధమవుతోంది.



2027 సంక్రాంతి సీజన్ రిలీజ్ డేట్లపై అప్పుడే కర్చీఫ్ వేయడం మొదలైంది. సినిమా ప్రారంభానికి ముందే సంక్రాంతి రిలీజ్ అంటూ పోస్టర్లు వేసి మరీ డేట్లు లాక్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సీనియర్ హీరోలు కూడా ఎక్కడా తగ్గడం లేదనిపిస్తోంది. ఒకరికొకరు పోటీగా బరిలోకి దిగడానికి రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. మరోసారి సీనియర్ స్టార్ హీరోలు చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున దశాబ్దాల తర్వాత ఒకేసారి బాక్సాఫీస్ బరిలో దిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నలుగురు దిగ్గజాలు తమ ప్రాజెక్టులతో పొంగల్ బెర్తులు ఖరారు చేసుకునే పనిలో ఉన్నారు. ఓసారి ఆ వివరాల్లోకి వెళ్తే.. - నిజంగా రాముడే దిగొచ్చాడా అనుకున్నా! వెంకటేష్ - అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఇద్దరి కలయికలో హ్యాట్రిక్ చిత్రంమిది. ఎఫ్ 2, ఎఫ్ 3 వంటి విజయాల తర్వాత వస్తోన్న చిత్రమిది. ఇందులో కల్యాణ్ రామ్ కూడా ఓ హీరోగా నటిస్తుండటంతో మల్టీస్టారర్ గా మారింది.

ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే జనవరి 15ని విడుదల తేదీగా ప్రకటించారు. ఆరకంగా సంక్రాంతి రేసులో తాము ముందే ఉన్నామని సంకేతాలు ఇచ్చారు. ఫ్యామిలీ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తూ అనిల్ రావిపూడి మార్కు వినోదంతో ఈ చిత్రం రాబోతుండటం వెంకటేష్‌కు పెద్ద ప్లస్ పాయింట్ కానుంది. - అత్యంత క్రూరమైన మృణాల్‌ని చూపిస్తాడట! మెగాస్టార్ చిరంజీవి కూడా వాల్తేరు వీరయ్య సెంటిమెంట్‌ను రిపీట్ చేసేందుకు సిద్ధమయ్యారు. బాబి దర్శకత్వంలో చిరంజీవి నటిస్తోన్న కొత్త సినిమాను సంక్రాంతి కానుకగానే ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్మాతలు పట్టుదలతో ఉన్నారు. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన సినిమా సంక్రాంతి విజేతగా నిలవడంతో, ఈసారి కూడా అదే మ్యాజిక్ రిపీట్ అవుతుందని మెగా ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

మాస్ ఎలిమెంట్లతో కూడిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టించడం ఖాయం చెప్పొచ్చు. - మరోవైపు నందమూరి బాలకృష్ణ - గోపీచంద్ మలినేని కాంబినేషన్ కూడా సంక్రాంతి రేసులోకి వచ్చేందుకు సిద్ధమవుతోంది. వీరిద్దరి గత చిత్రం వీరసింహారెడ్డి సంక్రాంతికి విడుదలై బాలయ్య కెరీర్‌లో మైలురాయిగా నిలిచింది. దీంతో మరోసారి అదే మాస్ కాంబో రిపీట్ అవుతుండటంతో థియేటర్ల వద్ద పోటీ రసవత్తరంగా మారనుంది. బాలయ్య మార్కు డైలాగులు, గోపీచంద్ టేకింగ్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణ కానున్నాయి.

అలాగే కింగ్ నాగార్జున కూడా సరైన కథతో రేసులో నిలుస్తున్నారు. 101వ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా రిలీజ్ చేసే ప్లాన్‌లో ఉన్నారు. ఇలా ఈ సంక్రాంతి బాక్సాఫీస్ వద్ద నలుగురు సీనియర్ల మధ్య క్లాష్ ఆఫ్ ది టైటాన్స్ తప్పదనిపిస్తుంది ఒకే సీజన్‌లో నలుగురు సీనియర్ హీరోలు రావడం వల్ల బాక్సాఫీస్ వద్ద వసూళ్లు బాగానే ఉంటాయి. కానీ థియేటర్ల సర్దుబాటు అనేది పెద్ద సవాలుగా మారుతుంది. అభిమానుల మధ్య సోషల్ మీడియా వేదికగా జరిగే పోటీ మరోస్థాయిలో ఉంటుంది. అభిమానుల మధ్య వైరాలకు ఇలాంటి పోటా పోటీ రిలీజ్ లు కల్పిస్తుంటాయి.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

తెలంగాణ హౌసింగ్ బోర్డుకు సుప్రీంకోర్టు అట్టిమేటం



హైదరాబాద్: తెలంగాణ హౌసింగ్ బోర్డు ఇళ్ల రిజిస్ట్రేషన్ల వివాదంపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారుల ఇళ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని అత్యున్నత న్యాయస్థానం హౌసింగ్ బోర్డును ఆదేశించింది. ఈనెల 23వ తేదీలోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టమైన డెడ్‌లైన్ విధించింది. లబ్ధిదారుల ఇళ్ల రిజిస్ట్రేషన్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రక్రియలను ఈ నెల 23వ తేదీలోపు పూర్తి చేయాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ లబ్ధిదారులు లేదా హౌసింగ్ బోర్డు ఈ ఆస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర వ్యక్తులకు విక్రయించడానికి, బదిలీ చేయడానికి వీల్లేదని కోర్టు స్పష్టమైన షరతు విధించింది. ఈ కేసులో తుది తీర్పు వెలువడే వరకు ఎలాంటి మూడో పక్షానికి ఎలాంటి హక్కులు కల్పించవద్దని న్యాయస్థానం ఆదేశించింది. తెలంగాణ హౌసింగ్ బోర్డు ద్వారా గతంలో ఇళ్లు పొందిన లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్లు పూర్తి కాకపోవడం,దీనికి సంబంధించి వివిధ కోర్టుల్లో కేసులు నడుస్తున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. ఒకవైపు లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని ఆదేశిస్తూనే, మరోవైపు కేసు అంతిమ తీర్పు వచ్చే వరకు ఆస్తుల క్రయవిక్రయాలపై నియంత్రణలు విధించడం ద్వారా వివాదాలకు తావు లేకుండా న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో ఏళ్ల తరబడి రిజిస్ట్రేషన్ల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు ఊరట లభించినట్టయింది.

ఇదీ వివాదం..

తెలంగాణ హౌసింగ్ బోర్డు చేపట్టిన వివిధ ప్రాజెక్టులలో సుమారు దశాబ్దానికి పైగా పలు రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. దాదాపు 10 నుంచి 15 ఏళ్ల క్రితమే లబ్ధిదారులు ఫ్లాట్లను బుక్ చేసుకున్నారు. కొనుగోలుదారుల ఒప్పందం ప్రకారం 2011 నాటికే చాలామంది తమ వంతు పూర్తి డబ్బులను బోర్డుకు చెల్లించారు. అయితే హౌసింగ్ బోర్డు, నిర్మాణ డెవలపర్ల మధ్య వివాదాలు, థర్డ్ పార్టీ లావాదేవీల వల్ల బోర్డు లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్లు పూర్తి చేయకుండా కాలయాపన చేస్తూ వచ్చింది. ఇప్పుడు ఇదే కేసులో సుప్రీం.. పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారుల ఇళ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని అత్యున్నత న్యాయస్థానం హౌసింగ్ బోర్డును ఆదేశించింది. ఈనెల 23వ తేదీని డెడ్‌లైన్‌గా విధించింది.

బాంబే హైకోర్టు, అమితాబ్ నివాసానికి బాంబు బెదిరింపు కలకలం



ముంబై : ముంబైలో బాంబు బెదిరింపు ఈ మెయిల్స్ కలకలం రేపాయి. నవంబర్ 6, శుక్రవారం నాడు బాంబే హైకోర్టుపై బాంబు దాడి చేస్తామంటూ ఒక ఈమెయిల్ రావడంతో ముంబైలో భద్రతా దళాలు అప్రమత్తమయ్యాయి. అలాగే అమితాబ్ బచ్చన్ నివాసం 'జల్సా',బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (దీూఱ), వర్లీ రేస్‌కోర్స్, లను కూడా పేల్చివేస్తామని బెదిరించడం సంచలనంగా మారింది. గత కొన్ని రోజులుగా మహారాష్ట్రలోని పలు కోర్టులు, మూవీ సెలబ్రిటీలక కూడా ఇలాంటి బెదిరింపు రావడంతో భద్రతా హెచ్చరికలు జారీ అయ్యాయి. ఈ బెదిరింపును తీవ్రంగా పరిగణించిన భద్రతా సంస్థలు, ఇమెయిల్ పంపిన వారిని గుర్తించేందుకు వెంటనే విచారణ ప్రారంభించాయి. ఆ ఇమెయిల్‌లోని పూర్తి వివరాలు, బెదిరింపులు వచ్చిన ప్రదేశాలలో నిర్వహిస్తున్న తనిఖీలు, కేసు దర్యాప్తు పురోగతికి సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.శుక్రవారం వచ్చిన తాజా ఇమెయిల్‌కు, పాత సంఘటనలకు ఏమైనా సంబంధం ఉందా అనే విషయాన్ని ముంబై పోలీసులు ఇంకా ధృవీకరించలేదు. మెయిల్ పంపిన వ్యక్తి వివరాలు, దాని వెనుక ఉన్న నిజా నిజాలపై ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోంది. గతంలో కూడా బొంబాయి హైకోర్టుకు ఇలాంటి బెదిరింపులు వచ్చాయి. జనవరి 16న హైకోర్టుతో పాటు ముంబైలోని మరో కోర్టుకు బెదిరింపు ఇమెయిల్స్ రావడంతో పోలీసులు ముందుస్తు జాగ్రత్తగా తనిఖీలు చేశారు. చివరికి ఎలాంటి అనుమానాస్పద పదార్థాలు దొరక్కపోవడంతో అది సైబర్ నేరగాళ్ల ఫేక్ బెదిరింపుగా అధికారులు తేల్చారు. ఆ మెయిల్ మూలాలను కనుగొనడానికి సైబర్ సెల్ విభాగాన్ని రంగంలోకి దించారు. అలాగే నవంబరు 2న ఠాణే, పుణే, హింగోలీ, బీడ్, నాందేడ్ జిల్లాల సెషన్స్ కోర్టులకు బాంబు బెదిరింపులు రావడంతో పోలీసులు ఆయా ప్రాంగణాలను ఖాళీ చేయించి విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అయితే, ఆ తనిఖీల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లేదా పేలుడు పదార్థాలు లభించలేదని అధికారులు వెల్లడించారు. అలాగే 'జల్సా', బీఎస్ఈలకు గతంలోనూ బెదిరింపులు వచ్చాయి.

రైతు భరోసా పేరుతో ఫేక్ మెసేజ్‌లు.. మాజీ మంత్రి జీవన్‌రెడ్డి ఫైర్!




జగిత్యాల: ప్రభుత్వం పరంగా అందాల్సిన 'రైతు భరోసా' డబ్బులు.. రైతు ఖాతాల్లో జమయ్యాయంటూ వచ్చిన ఫేక్ మెసేజ్‌లపై.. బీఆర్ఎస్ కార్యదర్శి, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. రైతులను ఈ సందేశాలు గందరగోళానికి గురిచేశాయని విమర్శించారు. జగిత్యాలలో పెట్టిన ప్రెస్‌మీట్‌లో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయినట్లు మెసేజ్‌లు రావడంతో పలువురు బ్యాంకులకు వెళ్లి ఆరా తీశారని, అవి నకిలీ సందేశాలని తేలిందన్నారు. రేవంత్‌రెడ్డి పేరుతో నడుస్తున్న ప్రభుత్వమే ఫేక్ గవర్నమెంట్ అని, రైతు భరోసా నిధుల పేరుతో వస్తున్న మెసేజ్‌లు కూడా ఫేక్ అని వారు ఆరోపించారు. మరోవైపు వరద నీటిని రివర్స్ పంపింగ్ ద్వారా ఎత్తిపోసేలా ఏర్పాటు చేసిన కేసీఆర్‌కు హ్యాట్సాఫ్ అని జీవన్‌రెడ్డి అన్నారు. అలాగే, కేసీఆర్ దూరదృష్టితో చేపట్టిన ప్రాజెక్టుల ప్రాధాన్యతను గుర్తించాలని ఈ సందర్భంగా వారు చెప్పారు.

రేవంత్‌కు షాక్.. బియ్యం ధరలపై విజయశాంతి సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్: తెలంగాణలో పెరిగిన బియ్యం ధరలపై ఎమ్మెల్సి విజయశాంతి సంచలన వ్యాఖ్యలు చేశారు. బియ్యం పండించే రాష్ట్రంలోనే బియ్యం కొనలేని దుస్థితి ఎందుకు వచ్చింది? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. అలాగే, పెరుగుతున్న ధరలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. కాంగగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి తాజాగా తెలంగాణలో బియ్యం ధరలపై స్పందించారు. ఈ సందర్భంగా ఆమె.. బియ్యం పండించే రాష్ట్రంలోనే బియ్యం కొనలేని దుస్థితి ఎందుకు వచ్చింది?. ఒకప్పుడు రూ.1,500 ఉన్న 25 కిలోల బియ్యం బస్తా ఇప్పుడు రూ.2,500కు ఎలా పెరిగింది?. కిలో సన్నబియ్యం ధర రూ.85 నుంచి రూ.100కు చేరడం ఆందోళనకరం. సామాన్య ప్రజలపై బియ్యం ధరల భారం ఎందుకు మోపుతున్నారు? అంటూ ప్రశ్నించారు. ఇదే సమయంలో బియ్యం ధరలను నియంత్రించడంలో ప్రభుత్వం ఎందుకు విఫలమవుతోంది అంటూ రేవంత్ సర్కార్‌ను ఆమె నిలదీశారు. పెరుగుతున్న ధరలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. బియ్యం పండించే రాష్ట్రంలోనే బియ్యం కొనలేని పరిస్థితి? 25 కిలోల బస్తాపై రూ.1,000 భారం! కిలో సన్నబియ్యం రూ.100.. ధరల నియంత్రణ ఏది? అంటూ సర్కార్‌పై ప్రశ్నల వర్షమే కురిపించారు.

కదలకుండా కూర్చుంటే కష్టాలే!



కాళ్లలో మందగించనున్న రక్త ప్రసరణ యువతకు 'డీవీటీ'ప్రమాదం

స్పెషల్ డెస్క్: గేమింగ్, ఓటీటీ వినోదం కాస్తా నేడు యువత ప్రాణాల మీదకు వస్తోంది. గంటల తరబడి ఒకేచోట కదలకుండా కూర్చోవడం వల్ల రక్తం గడ్డకట్టే ప్రమాదం తీవ్రంగా పెరుగుతోంది. కాళ్లలో రక్త ప్రసరణ మందగించి డీప్ వెయిన్ థ్రాంబోసిస్ (డీవీటీ) సమస్య తలెత్తే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్, కంప్యూటర్లు ప్రస్తుతం యువత జీవితంలో విడదీయలేని భాగమయ్యాయి. ఆరిన్‌లైన్ గేమ్స్ ఆడుతూ గంటల తరబడి సమయం గడపడం, ఓటీటీలో ఒకదాని తర్వాత మరొకటి వెబ్ సిరీస్ ఎపిసోడ్లు చూడటం నేడు సాధారణమైపోయింది. మధ్యలో చిన్న విరామం తీసుకోవడం కూడా చాలామంది మర్చిపోతుండటంతో ఒకే భంగిమలో ఎక్కువసేపు కూర్చుంటున్నారు. ముఖ్యంగా ఎక్కువసేపు కదలకుండా కూర్చున్నప్పుడు కాళ్ల కండరాల కదలిక తగ్గి, రక్త ప్రసరణ మందగించి సిరల్లో రక్తం గడ్డకట్టే ప్రమాదం ఏర్పడుతుంది. ముఖ్యంగా జెరీన్‌జీ, వర్క్ ఫ్రమ్ హోమ్ ఉద్యోగులు, గేమర్లు, ఎక్కువ దూరం ప్రయాణించేవారు ఈ విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

డీప్ వెయిన్‌థ్రాంబోసిస్ అంటే?

డీప్ వెయిన్ థ్రాంబోసిస్ (డీవీటీ) అనేది శరీరంలో లోతైన సిరల్లో, ముఖ్యంగా కాళ్లలో రక్తం గడ్డకట్టే పరిస్థితి. ఈ గడ్డ కారణంగా రక్త ప్రవాహానికి తీవ్ర ఆటంకం ఏర్పడి, కాలి వాపు, నొప్పి, ఎర్రబడటం, వేడిగా అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే ఈ రక్తపు గడ్డలో కొంత భాగం విడిపోయి ఊపిరితిత్తులకు చేరితే పల్మనరీ ఎంబాలిజం అనే అత్యంత ప్రమాదకర ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడుతుంది. అందుకే డీవీటీని సాధారణ కాళ్ల నొప్పిగా భావించి ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకూడదు. డీవీటీ అనేది కేవలం వృద్ధాప్యంలో మాత్రమే వచ్చే సమస్య అనే అపోహ చాలా మందిలో ఉంది. కానీ వాస్తవానికి యువతలోనూ ఇప్పుడు ఈ సమస్య కనిపిస్తోంది. ఎక్కువసేపు కదలకుండా ఉండటం, అధిక బరువు, ధూమపానం, కుటుంబంలో రక్తం గడ్డకట్టే సమస్యల చరిత్ర, గతంలో డీవీటీ రావడం, ఇటీవల శస్త్రచికిత్స చేయించుకోవడం వంటి అంశాలు ఈ ప్రమాదాన్ని మరింత పెంచుతాయి.

గుర్తించాల్సిన ప్రధాన లక్షణాలు

డీవీటీ వచ్చినప్పుడు శరీరం కొన్ని సంకేతాలను ఇస్తుంది. ఒక కాలులో అకస్మాత్తుగా వాపు రావడం, ముఖ్యంగా పిక్క భాగంలో నొప్పి లేదా పట్టేసినట్లు అనిపించడం, కాలి చర్మం ఎర్రగా లేదా రంగు మారడం, ప్రభావిత ప్రాంతం వేడిగా అనిపించడం, నడిచేటప్పుడు లేదా నిలబడినప్పుడు నొప్పి పెరగడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. ముఖ్యంగా కాలి వాపు, నొప్పితోపాటు అకస్మాత్తుగా ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతీనొప్పి, రక్తంతో కూడిన దగ్గు లేదా మూర్ఛ వంటి లక్షణాలు ఉంటే అది ఊపిరితిత్తుల్లో రక్తపు గడ్డ ఏర్పడినట్లు సూచిస్తుంది. కాబట్టి తక్షణ అత్యవసర వైద్య సహాయం తీసుకోవాలి.

జీవనశైలిలో మార్పులు అవసరం

ఈ సమస్యను నివారించడంలో జీవనశైలి మార్పులు కీలకపాత్ర పోషిస్తాయి. గేమింగ్, ఓటీటీ చూడటం పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు కానీ, వాటి మధ్యలో శరీరానికి కదలిక కల్పించాలి. ప్రతి గంటకోసారి కుర?చలో నుంచి లేచి కొద్దిసేపు నడవడం, కూర్చున్నప్పుడే పాదాలను పైకి కిందికి కదిలించడం, కాలి మడమలను పైకి లేపి దించడం చేయాలి. అలాగే ఎక్కువసేపు కాళ్లు ముడుచుకుని కూర్చోకుండా తగినంత నీరు తాగడం, రోజువారీ నడక లేదా వ్యాయామానికి సమయం కేటాయించడం చాలా ముఖ్యం. సుదీర్ఘ ప్రయాణాలు చేసేటప్పుడు కూడా ప్రతి గంట నుంచి రెండు గంటలకు ఒకసారి వాహనం ఆపి నడవాలి.

వైద్య చికిత్సలో నిర్లక్ష్యం తగదు

డీవీటీని నిర్ధారించడానికి వైద్యులు సాధారణంగా డాప్లర్ అల్ట్రాసౌండ్ పరీక్షను, అవసరాన్ని బట్టి ఇతర రక్త పరీక్షలను సూచిస్తారు. రక్తం గడ్డకట్టినట్లు నిర్ధారణ అయితే వైద్యుల పర్యవేక్షణలో మందులు ఇస్తారు. టెక్నాలజీ మన జీవితాన్ని సులభతరం చేసినప్పటికీ శారీరక శ్రమను తగ్గిస్తోంది. అందుకే యువత తమ డిజిటల్ అలవాట్లలో చిన్న మార్పు లు చేసుకుంటూ, వినోదంతోపాటు శారీరక కదలికకూ సమాన ప్రాధాన్యతనిచ్చి ఆరోగ్యకరమై న జీవనశైలిని సొంతం చేసుకోవాలి.

నడక లేదా వ్యాయామం చేయాలి


డీవీటీ అనేది వయసుతో సంబంధం లేకుండా వచ్చే సమస్య. కాళ్లలోని లోతైన సిరలోల్ రక్తం గడ్డకట్టే ప్రమాదకర పరిస్థితి. ముఖ్యంగా నేటి యువతలోనూ కనిపిస్తుండటం ఆందోళనకరం. అందుకే జీవనశైలిలో మార్పులు చేసుకోవాలి. గంటల తరబడి మొబైల్, కంప్యూటర్ ముందు కూర్చోవడం తగ్గించాలి. 30 నిమిషాలు నడక లేదా వ్యాయామం చేయాలి. శరీరం ఇచ్చే సంకేతాలను నిర్లక్ష్యం చేయొద్దు. సరైన వైద్య చికిత్స చేయించుకోవాలి.

'మధ్యంతర' భంగపాటు!



తానెంచుకున్న ప్రజాస్వామ్య పథంనుంచి పక్కకు జరిగేది లేదని, నియంత పోకడలకు ఇక్కడ తావు లేదని అమెరికా ముక్తకంఠంతో అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు సందేశంపంపింది. ఏ మధ్యంతరమైనా అధ్యక్షుడికి చేదు అనుభవాన్నే మిగులుస్తుంది. కానీ ఈసారి ఉత్తర, దక్షిణాలూ... తూర్పు, పడమరలనే తేడా లేదు. అన్నిచోట్లా రిపబ్లికన్లకు ఎదురు గాలే. చాన్నాళ్ల తర్వాత సెనేట్, ప్రతినిధుల సభలు రెండూ డెమాక్రాట్ల ఆధిపత్యంలోకి వచ్చేశాయి. ఈ భంగపాటు గురించి సర్వేలు నాలుగైదు నెలలుగా జోస్యం చెబుతూనే ఉన్నాయి. కానీ ఈ స్థాయిలో రిపబ్లికన్‌లు తుడిచిపెట్టుకుపోతారని ఎవరూ ఊహించలేకపోయారు. ఎప్పుడూ ఆ పార్టీకే ఆధిక్యత ఉండే కాన్సాస్, అయోవా, టెక్సాస్, ఒహాయో, మెయిన్, నార్త్ కరోలినా, సౌత్ కరోలినా సెనేట్ స్థానాలు డెమోక్రాట్ల ఒళ్లో వాలాయి. కాన్సాస్‌లో 1932 తర్వాత ఒక డెమాక్రాట్ సెనేట్ స్థానాన్ని గెల్చుకోవటం ఇదే తొలిసారి. సౌత్ కరోలినా వందేళ్ల చరిత్రలో తొలిసారి ఆ పార్టీ సెనేట్ స్థానాన్నిదక్కించుకుంది. టెక్సాస్ సెనెటర్‌గా డెమాక్రాట్ గెలవటం 38 ఏళ్లలో ఇది తొలిసారి. జార్జియా, మిషిగన్‌లలో సైతం ఈసారి డెమోక్రాట్లు నువ్వా నేనా అన్న రీతిలో పోటీపడి గెల్చుకున్నారు. నాలుగు స్థానాలున్న అయోవాలో మూడు ఆ పార్టీ ఖాతాలోనే పడ్డాయి. టెక్సాస్‌లో సెనేట్ స్థానంతోపాటు ప్రతినిధుల సభ స్థానం కూడా డెమాక్రాట్ల కైవస మయ్యాయి. రిపబ్లికన్లకు పట్టుండే మిషిగన్‌లో తొలిసారి అబ్దుల్ సయీద్ అనే ముస్లిం విజయం సాధించటమైనా... మిన్నెసోటాలో మొట్టమొదటిసారి మూలవాసీ పెగ్గీ ఫానగాన్ అనే అమెరికన్ మహిళ సెనెటర్ కావటమైనా అసాధారణం. మధ్యంతర పోరులో ట్రంప్‌కు భంగపాటు కలగటం ఇది రెండోసారి. తొలి ఏలుబడిలో 2018 ఎన్నికల్లోనూ ఇదే జరిగింది. కానీ అప్పట్లో ప్రతినిధుల సభలో ఎదురుదెబ్బ తగిలినా, సెనేట్‌లో రిపబ్లికన్లు అధికృత సాధించారు. ఇప్పుడు రెండుచోట్లా దీనావస్థలో పడ్డారు. ఇదంతా స్వయంకృతం. ఆయన సైనిక దుస్సాహసాలు అమెరికాను కుంగదీశాయి. ఇరాన్ యుద్ధంతో ఇంధనం రేట్లు ఆకాశాన్నంటాయి. నిత్యావసరాల ధరలూ అంతే. వెనిజులా అధ్యక్షుడు మదురో, ఆయన భార్యనూ కిడ్నాప్ చేయించారు. వారిపై బూటకపు కేసులు పెట్టి విచారణ తతంగాన్ని నడుపుతున్నారు. అక్కడి ముడిచమురును ఏకపక్షంగా స్వాధీనం చేసుకోవడానికి రంగం సిద్ధం చేశారు. రాష్ట్రాల హక్కుల్ని హరించటం, పౌరస్వేచ్ఛకు ప్రతిబంధకాలు కల్పించటం, జాతి విద్వేషాలు రెచ్చగొట్టడం మెజారిటీ అమెరికన్లు మెచ్చలేదు. ప్రపంచ దేశాల్ని సుంకాలతో బెదిరించి దారికి తెచ్చుకునే ప్రయత్నాలు చేయడం పౌరులకు మింగుడుపడలేదు. అధ్యక్షుడిగా తనకు పరిమితులుంటాయన్న స్పృహ ఆయనకు ఏనాడూ లేదు. అధ్యక్ష పీఠాన్ని అధిరోహించినవారు పాత యూరోపియన్ పాలకుల మాదిరినియంతలు కారాదన్న సంకల్పంతో అమెరికన్ ప్రజాస్వామ్య నిర్మాతలు తగిన నిరోధక వ్యవస్థల్ని ఏర్పాటుచేశారు. అయితే ట్రంప్ వచ్చాక అవన్నీ చతికిలబడినట్టు కనబడేసరికి అందరూ భయపడ్డారు. కానీ సరైన సమయంలో అవి శక్తిమంతంగా పనిచేశాయి. 'వాటర్‌గేట్' కుంభకోణం అప్పట్లో ఆగ్రహావేశాలు రగిల్చిన స్థాయిలోనే ట్రంప్ కుటుంబ అవినీతి పోకడలు కూడా పౌరుల్లో ఏవగింపు తీసుకొచ్చాయి. టెక్సాస్‌నుంచి ఒహాయో వరకూ... మెయిన్ నుంచి సౌత్ కరోలినా వరకూ ఓటర్లు తమ తీర్పు ద్వారా విస్పష్టంగా ట్రంప్‌ను శిక్షించారు. కానీ వెంటనే అమెరికాలో మారేదేమీ ఉండదు. అర్థరహిత యుద్ధాలను కొనసాగించ టానికి, ఎప్పటిలాగే అయోమయ విదేశాంగ విధానాన్ని పాటించటానికి ఆయనకుఅడ్డంకులుండవు. ఆంతరంగిక వ్యవహారాలవరకూ ఆయన ఈ రెండేళ్లూ లేమ్ డక్ (శక్తిరహిత) అధ్యక్షుడిగా మిగిలిపోతారు. వైట్‌హౌస్‌పై ఉభయ సభలూ గట్టి నిఘా వేస్తాయి. 'అభిశంసన' భూతం ఆయన్ను వెంటాడుతుంది. అయితే ఈ గెలుపు బలుపు అనుకుంటే డెమాక్రాట్లు దెబ్బతింటారు. ఎన్నికల సరళి చూస్తే ఇప్పటికీ గ్రామాల్లోనూ,ఓ మాదిరి పట్టణాల్లోనూ ట్రంప్ హవా తగ్గలేదు. చిన్నా చితకా పనులు చేసుకునేవారూ, కార్మికులూ ఇంకా ఆయన వెన్నంటే ఉన్నారు. డెమాక్రాట్లు ఈ వర్గాల ఆదరాభిమానాల్ని పొందటానికి వచ్చే రెండేళ్లూ కృషి చేయకపోతే ఈ గెలుపు కెరటం నిలబడదు.

ఎన్నారై వేషాలకు చెక్!



విదేశాల్లో కొలువనీ, లక్షల్లో జీతమనీ, అక్కడ కులాసా జీవితమనీ కబుర్లు చెప్పి పెళ్లాడి తీరా అక్కడికెళ్లాక నరకం చూపించేవారికి, అక్కడి కోర్టుల్లో సులభంగా విడాకులు తీసుకునేవారికి సర్వోన్నత న్యాయస్థానం ఝలక్ ఇచ్చింది. అలాంటి విడాకులు ఇక్కడ చెల్లుబాటుకావనీ, ఆ ప్రాతిపదికన చేసుకునే మారు వివాహం బహుభార్యత్వం కింద నేరమే అవుతుందనీ మంగళవారం జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ శ్రీచంద్రశేఖర్‌ల ధర్మాసనం స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని సత్తెనపల్లి వైద్యుడొకరు అక్కడి న్యాయస్థానం మంజూరు చేసిన విడాకుల ఆధారంగా రెండో పెళ్లి చేసుకున్న ఉదంతంలో ఈ తీర్పు వెలువడింది. పెళ్లి చేసుకుని ఎన్నో కలలతో విదేశాలకెళ్లే యువతులు సమస్యలు ఎదుర్కొనటం అంతకుముందూ ఉండొచ్చుగానీ... 90వ దశకంలో సాఫ్ట్‌వేర్ రంగం అభివృద్ధి చెందాక ఈ మాదిరి కేసుల సంఖ్య పెరుగుతోంది. ఎన్నోవిధాల వాకబుచేసి, కుటుంబ నేపథ్యం గురించి తెలుసుకుని చేసే పెళ్లిళ్లు సైతం ఏవేవో కారణాలతో పెటాకులవుతున్నాయి. ఊహించని ఈ పరిణామాలతో మధ్యతరగతి తల్లిదండ్రులుబెంగటిల్లి ఏం చేయాలో తోచక అవస్థలు పడుతున్నారు. మధ్యవర్తుల ద్వారానో, స్వయంగానో పరిష్కరిద్దామంటే దేశంకాని దేశంలో ఉండే అల్లుళ్లు ఫోన్‌కు కూడా దొరక్కుండా తప్పించుకు తిరుగుతున్నారు. వెళ్లటం దుర్లభమై, వెళ్లినా ఫలితం ఉంటుందన్న ఆశ కూడా లేక అలాంటివారు కుమిలిపోతున్నారు. ఈ బాపతు యువకుల్లో రకరకాలవారుంటారు. విమానం ఎక్కేవరకూ ఒకలా ఉండి, అటుతర్వాత అదనపు కట్నం ఆశించో, ఇతరే తరమైన ఆలోచనలతోనో ఆడపిల్లల్ని చిత్రహింసలపాలు చేస్తున్నారు. మరికొందరుపెళ్లి చేసుకుని, ముచ్చట్లన్నీ తీర్చుకుని మళ్లీ వచ్చి తీసుకెళ్తామంటూ కథలు చెప్పి మాయమవుతున్నారు. ఇలాంటి ఉదంతాల్లో వస్తున్న ఫిర్యాదుల సంఖ్య అంతకంతకు పెరగటంతో కేంద్ర ప్రభుత్వం 2018లోనే భారతీయ శిక్షాస్మృతిలో అవసరమైన నిబంధ నలు చేర్చాలని నిర్ణయించింది. రెండేళ్లక్రితం క్రిమినల్ చట్టాల స్థానంలో కొత్త చట్టాలొచ్చాయి. కానీ సివిల్ ప్రొసీజర్ కోడ్ (సీపీసీ) మాత్రం యథాతథంగా కొనసాగుతోంది. అందులోని సెక్షన్ 13 విదేశీ న్యాయస్థానాల ద్వారా పొందే విడాకులు ఇక్కడ చెల్లుబాటు కావని చాలా స్పష్టంగా చెప్పింది. ఆ తీర్పుల ఆధారంగా మరో పెళ్లి చేసుకుంటే భారతీయ చట్టాల దృష్టిలో అది చెల్లుబాటుకాదని ఆ నిబంధన చెబుతోంది. అలాంటివారిపై బహుభార్యత్వం కింద భారతీయ శిక్షాస్మృతిలోని 494 కింద కేసు నమోదు చేయొచ్చని ఆ నిబంధన అంటున్నది. ఇప్పుడు సుప్రీంకోర్టు దాన్నే మరోసారి చెప్పింది. ఈ దేశంలో పెళ్లాడి, ఇక్కడ కొంతకాలం గడిపి వెళ్లేవారెవరైనా ఇక్కడి చట్టాల ఆధారంగా ఫ్యామిలీ కోర్టుల్లో మాత్రమే పిటిషన్లు దాఖలుచేసి విడాకులు పొందాలని వివరించింది. సత్తెనపల్లివాసి అతి తెలివికి పోయాడు. భార్య కాన్పు కోసం భారత్ తిరిగిరావటాన్ని ఆసరా చేసుకుని శాశ్వతంగా ఆమెను వదిలించుకునే ఎత్తుగడ పన్నాడు. దాంపత్యజీవితంలో పొరపొచ్చాలు వచ్చాయి గనుక విడాకులిప్పించాలంటూ నర్సరావుపేట కోర్టులో వేసిన పిటిషన్ తోసిపుచ్చడంతో హైకోర్టును ఆశ్రయించాడు. అక్కడా తనకు అనుకూలంగా తీర్పు రాకపోవటంతో బ్రిటన్ పౌరసత్వం వచ్చేవరకూ ఆగి అక్కడికేంబ్రిడ్జి కౌంటీ కోర్టులో విడాకులు పొందాడు. చాలామంది ఎన్నారైలు చేసే పని ఇదే. కానీ హిందూ వివాహ చట్ట నిబంధనల ప్రకారం వివాహమాడినవారు వేరే దేశాల కోర్టుల్లో విడాకులు పొందినా చెల్లుబాటుకాదని గతంలోనూ కోర్టులు చెప్పాయి. విదేశీ యులకు వెసులుబాటిచ్చే ఐపీసీలోని సెక్షన్ 4 వర్తించబోదని కూడా స్పష్టంచేశాయి. ఇలాంటి కేసుల్లో అనుసరించదగిన నియమాలను 1991లోనే సుప్రీంకోర్టు నిర్ధారించింది. కానీ ఏదో వంకన దీర్ఘకాలం వ్యాజ్యం కొనసాగిస్తూ అత్తింటివారిని ఆర్థికంగా దెబ్బతీస్తే, విసుగుచెంది రాజీ మార్గానికొస్తారని, సులభంగా వదిలించుకోవచ్చని చాలామంది భావిస్తున్నారు. గత దశాబ్దకాలంలో ఈ మాదిరి ఎన్నారై విడాకుల కేసులు 35 శాతం మేర పెరిగాయని గణాంకాలు చెబుతున్నాయి. వాటిల్లో న్యాయస్థానాల పరిధి ప్రశ్నార్థకమైన కేసులే 60 శాతం పైగా ఉన్నాయి. ఇలాంటి వంచకుల ఆటకట్టించే క్రమంలో తాజా సుప్రీంకోర్టు తీర్పు ఒక ముందడుగు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చుంకపల్లి రాంరెడ్డి

లోకల్ గైడ్ కథనానికి భారీ స్పందన!

కదిలిన రెవెన్యూ యంత్రాంగం.. పీఓటీ భూముల్లో ప్రహరీల కూల్చివేత!

జేసీబీలతో అక్రమ ప్రీకాస్ట్ గోడలను నేలమట్టం చేసిన అధికారులు

క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన ఆర్ఐ మాధవి బృందం

'లోకల్ గైడ్' కథనంతో అక్రమార్కుల గుండెల్లో గుబులు.. స్థానికుల హర్షం






ఇబ్రహీంపట్నం నవంబర్ 6 (లోకల్ గైడ్) : రాందాస్‌పల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 86, పార్ట్‌లలోని కోట్ల రూపాయల విలువైన పీఓటీ (ప్రభుత్వ స్వాధీనం) భూములపై కబ్జాదారుల కన్ను పడిందంటూ "లోకల్ గైడ్" దినపత్రికలో ప్రచురితమైన పరిశోధనాత్మక కథనానికి రెవెన్యూ అధికార యంత్రాంగం వెంటనే కదిలింది. "కోట్ల పలికే 'పీఓటీ' భూములపై దేగ కన్ను!" శీర్షికన ప్రచురితమైన కథనం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో క్షేత్రస్థాయిలో వేగంగా చర్యలు చేపట్టారు. తహసీల్దార్ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) మాధవి తమ సిబ్బందితో కలిసి రాందాస్‌పల్లిలోని వివాదాస్పద స్థలాలను స్వయంగా పరిశీలించారు. సర్వారు పరం అయిన పీఓటీ స్థలాల చుట్టూ అక్రమంగా నిర్మించిన ప్రీకాస్ట్ ప్రహరీ గోడలను గుర్తించిన అధికారులు, జేసీబీ యంత్రాలను రప్పించి వాటన్నింటినీ కూల్చివేయించారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదని, నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు చేపడితే చట్టపరమైన క్రిమినల్ చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. పీఓటీ భూముల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను బయటపెట్టి, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు కారణమైన "లోకల్ గైడ్" పత్రికను స్థానిక ప్రజలు అభినందించారు. అధికారులు తక్షణమే స్పందించి అక్రమ గోడలను నేలమట్టం చేయడంతో కబ్జాదారుల్లో గుబులు మొదలైంది. ప్రభుత్వ భూములను కాపాడేందుకు ఇకనైనా అధికారిక హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఆదివాసి రైతు పంట ధ్వంసం చేసిన గిరిజనేతరుల పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి... జీఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్

ధ్వంసం చేసిన పంటకు నష్టపరిహారం చెల్లించాలి...



వాజేడు లోకల్ గైడ్ ప్రతినిధి :- ఆదివాసి మహిళా రైతు పంట ధ్వంసం చేసిన గిరిజనేతరుల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని,జి.ఎస్.పి ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ డిమాండ్ చేశారు. శుక్రవారం గొండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ ఆరుగుంట పల్లి ఆదివాసి రైతులతో సమావేశమై మాట్లాడుతూ.ఏజెన్సీ ప్రాంతంలో



ఆదివాసులపై రోజురోజుకీ దాడులు పెరుగుతున్నాయని, అధికారులు ఈ దాడులు గమనించాలని అన్నారు.వాజేడు మండలం మరుమూరు గ్రామానికి చెందిన ఆదివాసి మహిళ రైతు మడకం సుగుణ ఆరుగుంట పల్లి గ్రామంలో 2 ఎకరాల తన సొంత పొలంలో వరి పంట సాగు చేస్తూ జీవనం సాగిస్తుంటే,ఆ భూమి పై వెంకటాపురం గ్రామానికి చెందిన గిరిజనేతరులు నవంబర్2 న అక్రమంగా తన పొలంలో రాత్రి సమయంలో ట్రాక్టర్ సహాయంతో పంటని ధ్వంసం చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. మూడు నెలలు కష్టపడి పంట చేతికొచ్చే సమయంలో ఇలా వాహనాలతో పంట ధ్వంసం చేయడంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులపై ఇలాంటి దాడులు మరొకటి జరగకుండా అధికారులు అడ్డుకోవాలని,ఎవరైతే గిరిజనేతరులు పంట ధ్వంసం చేశారో,వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పూనెం ప్రతాప్ డిమాండ్ చేశారు.పంట ధ్వంసం జరిగి నష్టపోయిన,ఆదివాసి మహిళ రైతుకి వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.న్యాయం చేయని పక్షములో ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ సమావేశంలో రైతులు మోహన్ రావు,అర్జున్,సోయం నాగేందర్, పూనెం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సిద్ధులూరు శ్రీ పోచమ్మ తల్లి ఆలయ మూడవ వార్షికోత్సవం

ముఖ్య అతిథిగా హాజరుకానున్న శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

ఘనంగా ప్రత్యేక పూజలు , బృహత్ అన్నదానం, వైభవంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు

సిద్ధులూరు గ్రామ సర్పంచ్ ఎం శ్రీనివాస్





వికారాబాద్ మండల పరిధిలోని సిద్ధులూరు గ్రామంలో వెలసిన శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ మూడవ వార్షికోత్సవ మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ మరియు గ్రామ ప్రజలు సర్వసిద్ధం చేశారు. ఈ పవిత్ర మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, హోమాలు,బృహత్ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు గౌరవ తెలంగాణ శాసనసభ స్పీకర్, వికారాబాద్ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. వారు అమ్మవారికి నిర్వహించే ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో స్వయంగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకోనున్నారు అమ్మవారికి విశేష అభిషేకాలు, సర్వాంగ సుందరంగా అలంకరణ చేపట్టనున్నారు.మధ్యాహ్నం: ముఖ్య అతిథి స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం వివిధ గ్రామాల ప్రజల భక్తులకు బృహత్ అన్నదాన కార్యక్రమం ప్రారంభించబడుతుంది. సిద్ధులూరు వీధుల్లో అమ్మవారి వైభవ ఊరేగింపు మరియు భక్తిరస సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయ నిర్వహణ కమిటీ ప్రతినిధులు గ్రామ సర్పంచ్ ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ... సిద్ధులూరు గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల భక్తులు, బంధుమిత్రులు వేలాదిగా తరలివచ్చి అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని, ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న స్పీకర్ గారికి స్వాగతం సుస్వాగతం పలికేందుకు ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ సర్పంచ్ ఎం శ్రీనివాస్ , మాజీ సర్పంచ్ బి ఆంజనేయులు,ఉపసర్పంచ్ వీరేశం గౌడ్, గుడిపల్లి జగదీశ్వర్ శ్రీమతమ్మ కొత్తపల్లి కిష్టయ్య గౌడ్, సూరయ్య గౌడ్, అనంతయ్య గౌడ్, వడ్ల కిష్టయ్య వడ్ల జనార్ధన్ శీను చోటామియా ఇక్బాల్ గ్రామపంచాయతీ సభ్యులు రామచంద్రయ్య జైదుపల్లి కిష్టయ్య ,జాంగిర్ బి,శ్రీరాములు, డీలర్ కే కృష్ణయ్య గౌడ్,అన్నదానం చేసిన గుడిపల్లి జగదీశ్వర్ శ్రీ మతమ్మ,గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కుల సాధనే టిడబ్ల్యూజేఎఫ్ లక్ష్యం.

సర్కారు వివక్ష పై సమరానికి సిద్ధం కావాలి-

-రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య.

హైదరాబాద్,నవంబర్ 06, (లోకల్ గైడ్) : రాష్ట్రంలో జర్నలిస్టుల హక్కుల సాధనే లక్ష్యంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ పని చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. అన్ని జిల్లాల్లో టిడబ్ల్యూజేఎఫ్ సంఘాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కుత్బుల్లాపూర్ లోని సూరారంలో గల బాబు జగ్జీవన్ రామ్-అంబేద్కర్ భవన్ లో టీడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నాల్గవ మహాసభ విజయవంతంగా జరిగింది. ఈ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మామిడి సోమయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం సంఘం నిరంతరం ఉద్యమిస్తుందని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ ఏ రాజకీయ పార్టీకి అనుబంధం కాదని, ఏ ఒక్క పత్రికకు అనుకూలం కాదని ఆయన స్పష్టం చేశారు. జర్నలిస్టుల







కోసమే పుట్టిన టీడబ్ల్యూజేఎఫ్ సంఘం పాలకుల పక్షం ఉండదని జర్నలిస్టుల పక్షాన సమస్యలపై పోరాడుతుందని అన్నారు. జర్నలిస్టుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, జర్నలిస్టుల ఇళ్ళస్థలాలు, అక్రెడిటేషన్, హెల్త్ కార్డులు తదితర సంక్షేమ పథకాల సాధనకు పోరాటం చేస్తామని, ఈ పోరాటాలకు జర్నలిస్టులు ఐక్యంగా సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ,రాష్ట్రంలోని సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. గతంలో సంఘంలో కీలక పదవులు అనుభవించిన కొందరు వ్యక్తులు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం సంఘ ప్రతిష్ఠను దెబ్బతీశారని, ప్రస్తుతం టిడబ్ల్యూజేఎఫ్ ను మళ్లీ బలోపేతం చేసి జర్నలిస్టుల విశ్వాసాన్ని నిలబెట్టే దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం టీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అంగూరు గోవిందరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా శివ, ఉపాధ్యక్షులుగా డప్పు రామస్వామి, మంజులా రెడ్డి, దివాకర్, వెంకట నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా బ్రహ్మచారి, కోశాధికారిగా కొండా సంజీవ కుమార్, సంయుక్త కార్యదర్శిగా శ్రీశైలం, ప్రచార కార్యదర్శిగా మధు, కార్యవర్గ సభ్యులుగా లక్ష్మి, సుస్మిత, సాయిరాజ్, ఆనంద్, కుమార్ గౌడ్, శ్యాం ముదిరాజ్, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ ఇన్చార్జ్ గా ప్రవీణ్ రాజ్, రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా కోశాధికారిగా తేజోమూర్తి, జిల్లా కమిటీ ప్రచార కార్యదర్శిగా వీరేష్ ముదిరాజ్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ ప్రెసిడెంట్ గా దుర్గారావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కోశాధికారిగా శ్యామల వెంకటేష్ తదితరులు నియమితులయ్యారు.ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ నూతన కమిటీని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు కుంచం శ్రీనివాస్, జగదీష్ గుప్తా, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, మేడ్చల్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు కావాలి మోహన్, కూకట్పల్లి నియోజకవర్గం అధ్యక్షులు యాకయ్య, సీనియర్ జర్నలిస్టు శివ పార్వతి,స్వప్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలి,: పబ్బు రాజుగౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ నవంబర్ 6 (లోకల్ గైడ్) : చౌటుప్పల్: జాతీయ రహదారి నిర్మాణ పనుల నేపథ్యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటించి శుక్రవారం పరిశీలించారు. రహదారి పనుల వల్ల వాహనదారులు, పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులతో చర్చించారు. ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణకు తగిన ఏర్పాట్లు చేయాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ , ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మస్తాన్ బాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ మాజీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, బొబ్బిళ్ళ రాజేందర్, బత్తుల శ్రీహరి, సీతారామచంద్ర ఆలయ చైర్మన్ బొబ్బిలి మురళి, సర్పంచ్ జ్యువి నరసింహ, బొంగు జంగయ్య గౌడ్ ,మున్సిపల్ కోర్సులు సభ్యులు బాబా షరీఫ్ పస్తం గంగారాములు, జంగయ్య, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు

కాలనీల్లో పర్యటించి సమస్యలను పరిశీలించిన : ఏఈ రమేష్



గండిపేట, నవంబర్ 6 (లోకల్ గైడ్): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్షాకోట్ 123 డివిజన్ పరిధిలోని కాలనీల్లో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని హిమాయత్ సాగర్ సెక్షన్ నూతన అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) రమేష్ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక కాలనీల్లో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తిరుమల హిల్స్, విద్యానగర్ ఫేజ్-2, ఇందిరానగర్ కాలనీ, శ్రీనివాస్ నగర్ కాలనీల్లో విద్యుత్ సరఫరా పరిస్థితిని పరిశీలించారు.కాలనీల్లో పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా నూతన ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు అవసరమైన స్థలాలను గుర్తించి, తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందిరానగర్ కాలనీ, విద్యానగర్ ఫేజ్-2లో త్రీఫేస్ విద్యుత్ సరఫరా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అలాగే కొన్ని ప్రాంతాల్లో విరిగిపోయిన విద్యుత్ స్తంభాలను వెంటనే మార్చాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ప్రజా సమస్యలను స్వయంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన నూతన ఏఈ రమేష్‌కు స్థానిక నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు హరీష్ గౌడ్, ఇందిరానగర్ కాలనీ అధ్యక్షుడు దన్నాడ లక్ష్మణ్, శివకుమార్, నాగరాజు, యాదగిరి, రాజు, అంజన్ గౌడ్, వెంకటేష్‌తో పాటు విద్యుత్ శాఖ లైన్‌మెన్లు లక్ష్మణ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ఎం ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ఎంపీ డాక్టర్ మల్లు రవికి వినతిపత్రం అందజేత



లోకల్ గైడ్ ఆమనగల్లు, నవంబర్ 6: జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్ఎం) పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు, వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవిని పలువురు కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ మేరకు ఎంపీని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను, ఉద్యోగ భద్రత ఆవశ్యకతను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న ఎన్‌హెచ్ఎం ఉద్యోగులకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని వివరించారు. దీర్ఘకాలంగా సేవలందిస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారికి న్యాయం జరిగేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల వినతిపై ఎంపీ డాక్టర్ మల్లు రవి సానుకూలంగా స్పందించి, వారి సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, ఆమనగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గూదూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, పీసీసీ కార్యదర్శి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్ పిలుపు



లోకల్ గైడ్ ఆమనగల్లు, నవంబర్ 6: రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మరోసారి తన సత్తా చాటాలని టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు. శుక్రవారం కడ్తాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సహాయ కేంద్రాన్ని ఆమనగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గూదూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోతుగంటి శంకర్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి చేగూరి వెంకటేష్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్‌లతో కలిసి ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టభద్రులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలకు ఎంతో ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరు జాబితాలో తన పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు నమోదు ప్రక్రియపై గ్రామాలు, తండాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పట్టభద్రులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారి సౌకర్యార్థం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా నాయకులు, కార్యకర్తలు బాధ్యతతో పనిచేయాలని, ఓటు నమోదు ప్రక్రియ నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాలకుర్ల అద్దాల రాములు, మాలే మల్లేష్ గౌడ్, గురిగల లక్ష్మయ్య, షాబుద్దీన్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సీలకు కేటాయించాలి

వస్పుల జంగయ్యకు అవకాశం కల్పించాలి

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ మల్లు రవికి విజ్ఞప్తి చేసిన వస్పుల జంగయ్య మిత్రమండలి అధ్యక్షుడు కాసోజు రాము గోల్డ్





లోకల్ గైడ్ ఆమనగల్లు, నవంబర్ 6: ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఈసారి ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వస్పుల జంగయ్యకు కేటాయించాలని వస్పుల జంగయ్య మిత్రమండలి అధ్యక్షుడు కాసోజు రాము గోల్డ్ కోరారు. ఈ మేరకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాసోజు రాము గోల్డ్ మాట్లాడుతూ.. ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు వివిధ సామాజిక వర్గాలకు చైర్మన్ పదవి దక్కినప్పటికీ, దళిత సామాజిక వర్గానికి మాత్రం అవకాశం రాలేదని పేర్కొన్నారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడుతున్న దళిత నాయకులకు రాజకీయ పదవుల్లో తగిన ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వస్పుల జంగయ్య సాధారణ కార్యకర్త స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, పీసీసీ సభ్యుడిగా, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్‌గా వివిధ హోదాల్లో పార్టీకి సేవలందించారని గుర్తుచేశారు. పార్టీ కష్టకాలంలోనూ నిబద్ధతతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారని తెలిపారు. ఆయన రాజకీయ సేవలను, అనుభవాన్ని గుర్తించి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కేటాయించి సముచిత గౌరవం కల్పించాలని కోరారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అన్ని సామాజిక వర్గాలకు సమాన రాజకీయ అవకాశాలు కల్పించాలని, ముఖ్యంగా ఇప్పటివరకు పదవులకు దూరంగా ఉన్న దళితులకు ఈసారి ప్రాధాన్యత ఇవ్వాలని కాసోజు రాము గోల్డ్ విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ డాక్టర్ మల్లు రవి ప్రత్యేక చొరవ చూపి వస్పుల జంగయ్యకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కేలా కృషి చేయాలని కోరారు. పార్టీకి చేసిన సేవలను గుర్తించి, దళిత నాయకత్వానికి రాజకీయ ప్రాధాన్యత కల్పించే దిశగా వస్పుల జంగయ్యకు ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కేటాయించాలని వస్పుల జంగయ్య మిత్రమండలి అధ్యక్షుడు కాసోజు రాము గోల్డ్ విజ్ఞప్తి చేశారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.local-guidenews.com,contact:8977761499\\\